

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 149 పేజీలు: 12 వెల: 6.50



నీట్ లీకలపై బీహార్‌లో ఇద్దరు అరెస్టు
ఆస్ట్రేలియా చేరుకున్న వికీలీక్స్ అసాంజె
5లో


## ఆర్థిక వృద్ధిలో భారత్ పైపైకి





సెంగోల్ చేతపట్టిన దండధారి దారిచూపగా గురువారం లోక్‌సభలోకి ప్రవేశిస్తున్న రాష్ట్రపతి ముర్ము

మన దేశం వాటా 15 %

మెరుగుపడిన ఉపాధి అవకాశాలు

పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షిస్తాం

ఆయుష్మాన్ భారత్ ఓ గేమ్ ఛేంజర్

ఉభయ సభల ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,జూన్ 27:** ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ 15శాతం వాటాతో భాగస్వామి అవుతోందని, అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. హరిత ఇంధన సాధన దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని గ్రామీణప్రాంతాల్లో రోడ్ల విస్తరణ వేగవంతం కాగా పౌరవిమానయాన రంగంలో పలు మార్పులు వచ్చాయని అన్నారు. ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిచ్చిందని ముర్ముపేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికైన తర్వాత ఉభయసభలనుద్దేశించి గురువారం రాష్ట్రపతి ప్రసంగించారు. రాష్ట్రపతి తన ప్రసంగంలో >>2

## 5 రోజుల డ్యూటీ మరికొన్నాళ్లు

### సచివాలయం ఉద్యోగులకు సిఎం చంద్రబాబు వరం

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాష్ట్ర సచివాలయం, వివిధ హెచ్‌వోడీల కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం వారానికి అయిదురోజుల పనిదినాల సదుపాయాన్ని కొనసాగింపచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే సదుపాయం ఉద్యోగులకు అమలులో ఉంది.నేటితో ఈ సదుపాయం ముగుస్తున్న క్రమంలో నూతన ప్రభుత్వం మరో ఏడాది పాటు పొడిగించింది.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ జారీ చేసారు. రాష్ట్ర విభజన తరువాత హైదారాబాద్ నుంచి ఏపీకి వచ్చిన ఉద్యోగుల కోసం గతంలో చంద్రబాబు ప్రభుత్వం కొన్ని సదుపాయాలు కల్పించారు.వారికి క్వార్టర్‌తో పాటు ఐదురోజులు మాత్రమే పని చేసే విధంగా వెసులుబాటు ఇచ్చారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఏపీ సచివాలయంలో పనిచేసిన ఉద్యోగులు ఆ తరువాత హైదారాబాద్ వచ్చి వారి కుటుంబాలతో గడిపే అవకాశం దక్కింది.

## భూ పత్రాలు వెనక్కి!

ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు నేపథ్యంలో పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా వెనక్కి తీసుకోనున్న సర్కార్

పుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి రాజముద్రతో త్వరలో తిరిగి పంపిణీ

జగన్ బొమ్మలున్న సర్వేరాళ్లు కూడా తొలగించనున్న అధికారులు

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది.గత ప్రభుత్వం అప్పటి సిఎం జగన్ ఫోటోతో ఇప్పటి వరకు పంపిణీ చేసిన భూహక్కు పత్రాలను రైతుల నుంచి వెనక్కి తీసుకోనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఈనిర్ణయం తీసుకుంది.ఇందుకు అనుగుణంగా ఇప్పటికే కీలక ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం.భూముల రీ-సర్వే పూర్తయిన 4,618 గ్రామాల్లో 20.19లక్షల భూ హక్కు పత్రాలు ఇప్పటి వరకు పంపిణీ చేసారు.వీటిన్నంటిపై మాజీ సిఎం జగన్ ఫోటో ముద్రించారు.జగనన్న భూహక్కు పత్రం పేరుతో ఈ పట్టాదారు పుస్తకాన్ని రూపొందించి అందజేసారు.ఇది రైతాంగంలో గత ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు దారి తీసింది.గత ప్రభుత్వహయంలోనే పొలాల్లో సరిహద్దు రాళ్లపై అప్పటి సిఎం జగన్ ముద్రను వేసి పాతారు. ఇటువంటి రాళ్లు 74.65లక్షల వరకు పొలాల్లో పాతారు.ఈ ఎన్నికల ప్రచార సందర్భంగా ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్‌ను తమ ప్రభుత్వం వస్తే రద్దు చేస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించారు.ఆయనఎన్నికల్లో గెలిచి, సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేస్తూ సంతకం చేసారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయంలో ఇచ్చిన భూమి హక్కు పత్రాలు(టైటిల్‌డీడ్స్),పట్టాదారు పుస్తకాలను వెనక్కు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ పుస్తకాలపై భూమి హక్కుదారు కన్నా పెద్దవిగా ఉన్న జగన్ ఫోటోలను తొలిగించడంతో పాటు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.ఎన్నికల కోడ్ తరువాత పంపిణీ నిలిచిన భూమిహక్కు పత్రాలను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుంది. వెనక్కి తీసుకుంటున్న పత్రాలు, పుస్తకాలు స్థానే కొత్తవాటిని ఎప్పుడు ఇస్తారనే అంశంపై రెవెన్యూశాఖ కీలక ప్రకటన చేస్తుంది.పొలాల్లో పాతిన సర్వే రాళ్ల స్థానే గత సిఎం బొమ్మలు లేని రాళ్లు ఏర్పాటు చేసే దిశలోనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

## పిన్నెల్లికి 14 రోజుల రిమాండ్

**మాచర్ల (పల్నాడుజిల్లా), జూన్ 27 ప్రభాతవార్త:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు, పోలింగ్ మరుసటి రోజున జరిగిన ఘర్షణలకు సంబంధించి పిన్నెల్లిపై పలు కేసులు నమోదయ్యాయి. బుధవారం >>2

## 4 అంశాలతో ముందుకు



రాష్ట్రంలో దిశ చట్టమే లేదు..

కొందరు ఐపిఎస్‌ల తీరువల్లే పోలీసు శాఖకు చెడ్డపేరు

- రాష్ట్ర హోం మంత్రి అనిత

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి నిర్మూలన, మహిళలకు రక్షణ,పోలీసుల సంక్షేమం,పోలీసు శాఖలో నియామకాల భర్తీ అనే నాలుగు అంశాలను అజెండాగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.ఎవ్వరిపైన "రెడ్‌బుక్" కక్ష సాధింపు చర్యలకు కాదన్నారు.గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన అధికారులపై చట్టపరంగా చర్యలుంటాయని చెప్పారు.ఆమె డీజీపీ,ఇతర ఉన్నతాధికారులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ తమకు కక్ష సాధింపు ఆలోచనలు లేవన్నారు.అదే ఉంటే తమ నాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పినట్లు రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రమే పనిచేస్తామన్నారు. మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన ఈ 12 రోజుల్లో చాలా అంశాలను పరిశీలించాను. వైకాంగ్రెస్ ప్రభుత్వ >>2



గురువారం విజయవాడలో రామోజీరావు సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## మంచినీటి కొరత రానివ్వకండి

### నీటిసరఫరా వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

### శివారు గ్రామాలలో కూడా కచ్చితంగా మంచినీరు అందాలి

### అధికారులతో సమీక్షలో డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థను గతప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల ఆరోపించారు.మంచినీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రతి శివారు గ్రామానికి మంచినీరు అందాల్సిన అవసరం ఉందన్నారు.ఇంటింటికి మంచినీటి కుళాయి తప్పనిసరిగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఆ దిశలో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు.మంచి నీరు కలుషితం కాకుండా,ఎప్పటికిప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జల్‌జీవన్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులకు సంబంధించి,రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వివరాలను ఇవ్వాలని ఆదేశించారు.గత ప్రభుత్వం ఈపథకం నిధులను వినియోగించుకోలేక పోయిందన్నారు.గురువారం గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో తన >>2

## రామోజీ పేరిట విజ్ఞాన కేంద్రం

అమరావతిలో నిర్మిస్తామన్న సిఎం చంద్రబాబు

సత్యశోధక జర్నలిజాన్ని నమ్మిన రామోజీ: ఎన్. రామ్

సంస్మరణ కార్యక్రమంలో అమరావతి నిర్మాణానికి రూ. 10కోట్లు అందజేసిన రామోజీ కుటుంబ సభ్యులు


**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారు గర్వించదగిన మహోవ్యక్తుల్లో చేరుకూరి రామోజీరావు ఒక్కరని సిఎం చంద్రబాబునాయుడు శ్లాఘించారు.నవ్యాంధ్ర రాజధానికి అమరావతి అనే పేరును సూచించిన వారు రామోజీ అన్నారు.ఆయన పేరిట అమరావతిలో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఐదేళ్లపాటు ఇబ్బందులు ఎదుర్కొన్న అమరావతి దశ,దిశ ఇక మారుతుందన్నారు. అమరావతిని విధ్వంసంచేయాలకున్న శక్తులకు తగిన >>2

## తిరుమలేశుని నిధులు దుబారా!

### ఇంజినీరింగ్ పనులకు కేటాయింపుల్లో అవకతవకలు

### సోదాలు జరిపిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్

### టిటిడిలో కలకలం రేపుతున్న తనిఖీలు



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానమ్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో, వడ్డీకాసుల వేంకటేశ్వర స్వామి ఖజానా నుండి గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో నిధులు దుబారా చేశారని, లెక్కకు మించి ఇంజనీరింగ్ పనులకు నిధులు కేటాయించారనే ఆరోపణలపై రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోదాలు చేశారు. టిటిడిలో నిధుల దుబారాపై, ఇంజనీరింగ్ పనులకు కేటాయించిన పెద్దమొత్తంలో అక్రమాలు జరిగాయని, శ్రీవాణి దర్శనాలతోబాటు ఆర్జితసేవల టిక్కెట్లు వ్యాపారంపై అందిన ఫిర్యాదులతో విజయవాడ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు,ఇద్దరు సిఐలు రెండురోజులపాటు తిరుమల జెఇఒ కార్యాలయం, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాల్లో ఈ తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో గత ఐదేళ్ళలో టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా (2019-2023జులై వరకు)వ్యవహరించిన వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిధులు ఏమేరకు ఖర్చుచేశారు, ఇంకా జరగాల్సిన పనులు ఏవి?2023 ఆగస్టులో నూతనంగా ఏర్పాటైన టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకరర్‌రెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిదులు, ఏఏ పనులకు ఎంతమేరకు నిధులు తరలించారు అనే కోణంలో ఈ తనిఖీలు జరిగాయని తెలుస్తోంది. గత మూడునాలుగునెలల్లోనే ఇంజనీరింగ్ పనులకు సంబంధించి 1,500 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగినట్లు గణాంకాల ద్వారా గుర్తించారు. అయితే సాధారణంగా ప్రతిఏటా ఇంజనీరింగ్‌పనులకు కేటాయించేబడ్జెట్ నిదులు ఎంత?ఈ ఐదారునెలల్లో కేటాయింపులు ఎన్నివందల కోట్ల రూపాయలు అనేకోణంలో విజిలెన్స్ అధికారులు ఆరాతీసి కొన్ని >>2






అమరావతి నిర్మాణానికి సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్‌కు రూ.10కోట్లు విరాళం అందిస్తున్న రామోజీ కుటుంబసభ్యులు

# రామోజీ పేరిట విజ్ఞాన కేంద్రం

>> రీతిలో గుణపాఠం చెప్పేందుకు సాగిన పోరాటానికి రామోజీరావు వెన్ను దన్నుగా నిలిచారన్నారు.రామోజీ గ్రూపుల సంస్థ చైర్మన్,సీనియర్ సంపాదకులు పద్మవిభూషణ్ రామోజీరావు సంస్మరణ కార్యక్రమాన్ని విజయవాడ శివారు కానూరులో గురువారం ఏపీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది.ఈ సభకు పలువురు పాత్రికేయ, సిని రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రామోజీరావు కుటుంబసభ్యులు,ప్రముఖ పాత్రికేయులు, రాష్ట్ర మంత్రులు చలనచిత్ర ప్రముఖులు హాజరై పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రామోజీ రావు వ్యక్తికాదు ఓ వ్యవస్థ అన్నారు.నీతికి,నిజాయితీకి ప్రతిరూపం అన్నారు.మారు మూల గ్రామంలో పుట్టి పట్టుదలతో అత్యున్నత స్థాయికి ఎదగారన్నారు. ఎందరో నటులు, కళాకారులు, జర్నలిస్టులకు జీవితం ఇచ్చారు.మీడియా రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు వచ్చాయి. అచంచలమైన విశ్వాసంతో ఎదిగిన గొప్ప వ్యక్తికి ఉదాహరణ రామోజీరావు అన్నారు. చరిత్రలో ఒక ఎన్టీఆర్,ఒక రామోజీ రావు ఉంటారన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి రామోజీరావు రాజీలేని పోరాటం చేసారని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు.రామోజీరావు పేరుతో అమరావతిలో ఒక విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు.హిందు పత్రిక పూర్వపు సంపాదకులు ఎన్.రామ్ మాట్లాడుతూ రామోజీరావు సత్యశోదక జర్నలిజాన్ని నమ్మేవార న్నారు.రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన ఎడిటర్స్ గిల్డ్ చైర్మన్‌గా ఉన్నారన్నారు. అప్పట్లో ప్రభుత్వంపై అనేక కుంభకోణాలు వెలుగులోకి వస్తున్న సందర్భంలో ఆ ప్రభుత్వం పాత్రికేయ వ్యవస్థ స్వేఛ్చను దెబ్బతీసే రీతిలో పరువునష్టం చట్టాన్ని తేవాలనుకున్నప్పుడు ఆయన నేతృత్వంలో మంచిపోరాటం సాగింద న్నారు.దాంతో అప్పటి ప్రభుత్వం ఆ చట్టాన్ని ఉపసంహారించుకుందన్నారు.అయినప్పటికి ఆయన చాలా సాదాసీదాగా ఉండేవారన్నారు. ప్రముఖ పాత్రికేయులు శేఖర్‌గుప్తా, గులాబ్ కోఠారి, రాష్ట్ర మంత్రులు కొలను పార్ధసారధి, కొల్లురవీంద్ర, సిని ప్రముఖులు శ్యాంప్రసాద్‌రెడ్డి,మురళీమోహన్, కీరవాణి,రాజమౌళి, కె.రాఘువేంద్రరావు,జయసుధ తదితరలు ఈ సభలో ప్రసంగించారు.ఝాన్సీ, గాయత్రి తదితరులు వ్యాఖ్యాతలుగా వ్యవహ రించారు. ఈ సభలో రామోజీ కుటుంబసభ్యులు, ఆయన కుమారుడు కిరణ్‌లు అమరావతి రాజధాని నిర్మాణం నిమిత్తంరూ.10కోట్లును సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అందజేసారు.

# సీతారామప్రాజెక్టు ట్రయల్ రన్ సక్సెస్

**అశ్వాపురం,జూన్27,ప్రభాతవార్త :** భద్రాద్రికొత్త గూడెం జిల్లా అశ్వాపురం మండలపరిధిలోని బీజీ కొత్తూరు వద్ద వున్న సీతారామప్రాజెక్టు ఫేస్-1పంప్‌హౌజ్ ట్రయల్‌రన్ సక్సెస్ అయింది. ఈఏడాది లక్షన్నర ఎకరాలకు గోదా వరి జలాలను అందించేందుకు గురువారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. స్విచ్చాన్ చేయగానే గోదావరిజలాలు పంప్‌హౌజ్‌వద్ద ఎగిసిపడ్డాయి.

# భారత్ పైపైకి

>> పేపర్‌లీకులపైనా ప్రస్తావించారు. డిజిటల్ ఇండియా సాధనకు ప్రభుత్వం సంకల్పించిందని, బ్యాంకుల క్రెడిట్‌బేస్ పెంచి వాటిని బలోపేతం చేసామని, డిజిటల్ లావాదేవీలు భారీగా పెరిగాయన్నారు. సైనిక దళాల్లో స్థిరమైన సంస్క రణలు రావాలని మన దళాలు స్వయంసమృద్ధిని సాధించాయన్నారు. రక్షణరంగం ఎంతో బలోపేతం అయిందని, సైనికులకు ఒకే ర్యాంకు ఒకే పింఛన్ అమలుచేసామని, రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమ తులు కూడా పెరిగాయన్నారు. జులై ఒకటినుంచి కొత్త నేర చట్టాలు అమలుకు వస్తున్నాయని, సిఎఎ కింద శరణార్థులకు భారత పౌరసత్వం కల్పించామని రాష్ట్రపతి అన్నారు. ఎమర్జెన్సీ దేశ చరిత్రలో చీకటి అధ్యాయమని రాజ్యాంగంపై జరిగిన అతిపెద్ద దాడి అన్నారు. అత్యయిక స్థితినాటి రోజుల్లో దేశప్రజలు ఎన్నోబాధలు అనుభవించారని కానీ అటువంటి రాజ్యాంగ విరుద్ధశక్తులపై వ్యతిరేకంగా దేశం విజయం సాధించిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరి చేందుకు విభజన శక్తులు కుట్రలను అధిగమిం చాలని, ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే ఏచర్య అయినాసరే మనం తీవ్రంగా ఖండించాల న్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమంకోసం నిరంతరం పనిచేస్తోందని సన్నచిన్నకారు రైతులకు 3.20 లక్షలకోట్లు పిఎంకిసాన్ సమ్మానిధి ఇచ్చా మని, ఆర్థికభరోసాకోసం నేరుగా రైతుల ఖాతాల్లోనే జమచేస్తున్నామన్నారు. ఆరోగ్యరంగంలో ఆయుష్మాన్‌భారత్ అనేది గేమ్‌ఛేంజర్‌గా మారిందని, దీనితోప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తు న్నామని 70 ఏళ్లు దాటిన అందరికీ ఆయుష్మాన్ భారత్‌కింద సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గడచిన పదేళ్లలో సుస్థిర అభివృద్ధిని సాధించామని, జమ్ముకాశ్మీర్‌పై శత్రువులు అంతర్జాతీయ వేదికలపై దుష్ప్రచారంచేస్తున్నారని, సంస్కరించు, పనిచేయి, పరివర్తనం తీసుకురా అన్న నినాదాలతో ప్రజలు ఎన్నికల్లో తీర్పు చెప్పారని త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

దేశంలో ఇటీవల జరిగిన నీట్, నెట్ వంటిప్రవేశ పరీక్షల్లో వెలుగుచూసిన అక్రమాలను రాష్ట్రపతి తన ప్రసంగంలోప్రస్తావించారు. ప్రభుత్వం చేపట్టే నియామకాలు పరీక్షల్లో పవిత్రత ఉండాలి. పారదర్శకంగాజరగాలని అన్నారు.పేపర్ లీక్‌లు, పరీక్షల్లో అక్రమాలకు సంబంధించినకేసుల్లో ఉన్నత స్థాయిలో విచారణ జరుగుతోందని ఇలాంటి ఘటనల్లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించా ల్సి న అవసరం ఉందన్నారు.

నీట్ తదితర పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని, లీకేజి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్రపతిముర్ము ప్రకటించారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్‌నుంచి పార్ల మెంటుకు చేరుకున్న రాష్ట్రపతికి సింహద్వారంవద్ద ప్రధానిమోడీ, లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా,రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజులు సాదరస్వాగతం పలికారు. అనం తరం రాష్ట్రపతి ఉభయసభలనుద్దేశించి ప్రసంగిం చారు.

# తిరుమలేశుని నిధులు దుబారా!

>> రికార్డులు, ఆధారాలు కూడా సేకరించారు. సహజంగా టిటిడిలో 2కోట్ల రూపాయల వరకు ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఆమోదం తెలిపి నిధులు విడుదల చేసే అర్హత టిటిడి ఇఒకు ఉంది. ఆ పై నిధులు కేటాయింపు జరగాలన్నా టిటిడి బోర్డులో ప్రతిపాదించి ఆమోదించిన తరువాత నిధులు విడుదల చేస్తారు. అయితే ఇంత భారీ మొత్తంలో నిధులు గోల్‌మాల్ జరగడం, ఆపై విచ్చలవిడిగా ఖర్చుచేశారనే ఒక అంచనాకు విజిలెన్స్ అధికారులు నిర్ధారణకు వచ్చారనేది తెలుస్తోంది.

ఈ నివేది కలను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అదనపు డిజి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించిన తరువాత మరింత లోతుగా విచారణ చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఏర్పాటైన టిడిపి,జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమలలో ప్రక్షాళన చేస్తానని, టిటిడి నుండే రాష్ట్ర భవిష్య త్తును మార్పుచేసి, పారదర్శక పాలన తీసుకు వస్తానని ఈనెల 13వతేదీ తిరుమలలో ప్రకటించిన విషయంవిదితమే. ఇప్పుడు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్న విధంగానే తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో నిధులు దుబారా పై విజిలెన్స్ విచారణ మొదలుపెట్టడం టిటిడి వర్గాల్లో కలకలం రేపుతోంది.

తిరుపతి అలిపిరి వద్ద నూతన ంగా మార్కెటింగ్ గోడౌన్‌ల నిర్మాణానికి 11.05కోట్ల రూపాయలు టెండర్లు ఆమోదించడం, తిరుపతి రేణిగుంట రోడ్డులో 80అడుగుల రోడ్డు విస్తరణకు 15.12 కోట్లు రూపాయలు మంజూరు, నారాయణాద్రి ఆస్పత్రి కూడలినుండి తిరుచానూరు హైవేరోడ్డు వరకు నాలుగులేన్ల రోడ్డు విస్తరణకు 13.29కోట్లతో టెండర్లు ఆమోదం, పుదిపట్ల నుండి వకుళమాత ఆలయంవరకు జాతీయరహదారికి నాలుగులేన్ల రోడ్డుకు 21.10కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్ లో నూతన కార్డియో న్యూరో బ్లాక్ నిర్మాణానికి 74.24కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్ ఆస్పత్రి భవనాల ఆదునీకరణకు, పునర్నిర్మాణానికి మూడేలో దశలవారీగా 197కోట్ల రూపాయలు అనుమతికి ఆమోదం తెలపడం వంటివి ప్రధానంగా విజిలెన్స్ దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది.



గురువారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన మంత్రి డాక్టర్ పెమ్మసాని

# రైల్వే పనుల పూర్తికి సహకరించండి

## రైల్వేశాఖ మంత్రి అశ్విన్‌కు మంత్రి 'పెమ్మసాని' వినతి

**అమరావతి, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు ప్రజల ట్రాఫిక్ సమస్యల పరిష్కారా నికి మీ సహకారం కావాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను ఆయన కార్యాలయంలో డాక్టర్ పెమ్మసాని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పెమ్మసానిని కేంద్ర మంత్రి అశ్విన్ ఆత్మీయంగా ఆహ్వానించారు. స్థానిక నేపథ్యాలు, పరిస్థితులపై ఇరువురు చర్చించారు. అనంతరం పెమ్మసాని మాట్లా డుతూ, గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఏళ్ల తరబడి పలుసమస్యలపై ఇబ్బం దులు పడుతున్నారని కేంద్ర రైల్వే శాఖ మంత్రికి వివరించారు. ముఖ్యంగా రైల్వే పనులు పెండింగ్ పడటం వలన ప్రజానీకం , రైతులు తీవ్రంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలి పారు.

ఈక్రమంలో రైల్వే సంబంధిత పనులను పూర్తిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. పెండింగ్ పనులపై అశ్విన్ వైష్ణవ్ వివరణ కోరగా, పలు ప్రాజెక్టులను ఆయా ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇక్కట్ల గురించి పెమ్మసాని తెలి పారు. ప్రాజెక్టులు, పెండింగ్ నిధులను గురించి తెలుసుకున్న అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో ఆధ్వర్యంలో దేశానికి, దేశ ప్రజలకు సేవ చేసేందుకు కట్టుబడి ఉంటామని, సమస్య లను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషిచేస్తానని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలియజేశారు.

# జెఎన్‌టియు విసి, రిజిస్ట్రార్ రాజీనామా

**అనంతపురం సిటీ, జూన్ 27 ప్రభాతవార్త:** జెఎన్‌టియు విసి శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ శశిధర్‌లు గురువారం తమ పదవులకు రాజీ నామాచేశారు. జెఎన్‌టియు విసిగా శ్రీనివాస రావు జనవరి 20న బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల వ్యవధిలోనే తన దైన ముద్రను పాలన యంత్రంగంపై వేసి అనేక మార్పులను తీసుకొచ్చారు. అదే విధంగా రిజిస్ట్రార్ శశిధర్ సైతం మూడేళ్లకుపైగా రిజిస్ట్రార్‌గా విశేషమైన సేవలను అందించారు. జేఎన్‌టియు అభివృద్ధిలో రిజిస్ట్రార్ శశిధర్ తనదైన ముద్రవేసి అందరి మన్ననలను చూర గొన్నారు. జేఎన్‌టియు అభివృద్ధిలో విసి, రిజిస్ట్రార్ సమన్వయంతో పని చేస్తూ పరిపాలన వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను తీసు కొచ్చారు.

ప్రతిష్టాత్మక నాక్-ఏ గుర్తింపు సైతం విసి రిజిస్ట్రార్ల సారధ్యంలోనే సాధ్యమైంది. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేప థ్యంలో తమ పదవులకు వారు స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు తె లుస్తోంది. రిజిస్ట్రార్ శశిధర్ తమ రాజీనామాను విసికి సమర్పించారు. అదే విధంగా విసి శ్రీనివాసరావు తన రాజీనామాను గవర్నర్‌కు పంపించారు.

# రిమాండ్

>> అర్ధరాత్రి నరసరావుపేట నుంచి పోలీసు వాహనాలతో పిన్నెల్లిని మాచర్ల కోర్టుకు తీసుకొచ్చారు. టిడిపి ఏజెంట్ నంబూరి శేషగిరి రావుపై దాడి, కారంపూడి సీఐ నారాయణ స్వామిలపై జరిగిన దాడులకు సంబంధించి రిమాండ్ విధించారు. కాగా ఇవిఎం ధ్వంసం, మహిళపై దాడి కేసులో కోర్టు పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేసింది. పిన్నెల్లిని నెల్లూరు జైలుకు తరలించాలని జడ్జి ఆదేశించారు.

# కొరత రానివ్వకండి

>> క్యాంపు కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు.మంచి నీటి సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీటి వనరులన్నింటిని గుర్తించి జియో ట్యాకింగ్ చేసుకుని పరిరక్షించా ల్సి న అవసరాన్ని గుర్తించాలన్నారు.ఇందుకై అన్ని లైన్ డిపార్టుమెంట్స్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. మంచినీటిని శుద్దిగా ఉంచాలని, ఆ విషయంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు.ఇటీవల డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు.మంచినీటి సౌకర్యం లేని శివారు గ్రామాలపై దృష్టి పెట్టాలని, జల్‌జీవన్ మిషన్ పథకం నిధుల పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు.

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన మంత్రిత్వశాఖల పరిధిలోని వివిధ విభాగాలపై అధికారులతో కీలక సమీక్షలు కొనసా గిస్తున్నారు..అన్ని గ్రామ పంచాయతీలకు అంటే ప్రతి గ్రామానికి,గ్రామానికి మధ్య అనుసంధాన రోడ్లు ఉండాలన్నారు. గ్రామీణ రోడ్లు అభివృద్ధి సక్రమంగా ఉంటేనే కదా రవాణా సదుపాయం మెరుగుపడుతుంది.తగినట్లు దారులు లేనందునే ఇంకా పేద ప్రజలు తమ కుటుంబాల్లో వైద్య అవసరతలున్నవారిని మంచాలపైన,ఇతర రీతుల్లో మోసుకుని వస్తున్నారన్నారు. ఇంకా శివారు గ్రామా లకు తగిన రహదారి లేదు.గ్రామాల్లో విద్యుత్తు సరఫరా వ్యవస్థ బాగుండాలన్నారు. గ్రామాలలో నూతన టెక్నాలజీ.అంతర్జాల వ్యవస్థలు మెరుగైన స్థితిలో ఉండాలన్నారు.మనం చేసే ప్రతిపనిని నిర్దేశిత చట్టాలకు అనుగుణంగా,వాటిని దృష్టిలో ఉంచుకొని పాలన ముందుకు సాగాలని. చట్టాల స్పూర్తిని అందిపుచ్చుకొని పనిచేద్దామన్నారు.ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు చోటుండ కూడదన్నారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఉపాధి పనులు పరిధిలో చెల్లింపులు ఆగకూడదన్నారు.

అంతేకాకుండా వివిధ అభివృద్ది పనులకు నిధుల కొరత ఉండకూడదన్నారు. పంచా యతీరాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే ఈ రాష్ట్ర మైన సమగ్రంగా అభివృద్ది చెందుతుందన్నారు. గ్రామాలన్ని కనీస మౌలిక వసతులతో పట్టణాలకు దీటుగా ఉండాలన్నారు.అధికారులతో ఆయన తన ఆలోచనలు పంచుకుంటూ మంచి ప్రణాళికలతో గ్రామీణ వ్యవస్థ పూర్తి స్థాయిలో అభివృద్ధిచేయాల న్నారు. పంచాయతీరాజ్ చట్టాలు,అదే సంద ర్భంలో అటవీ చట్టాలపైన ఒక అవగాహన మన కుండాలన్నారు.తనకు వీటిపై జిజ్ఞాస ఎక్కువగానే ఉందన్నారు.గ్రామాల్లో మంచినీటి వ్యవస్థ ఇప్పటికి తగిన స్థితిలో లేదన్నారు.ఈ వ్యవస్థను బలోపేతం చేసే దిశలో మన అడుగులుండాలన్నారు,ఆయా సమీక్షల సందర్భంలో అధికారులంతా తమ శాఖలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని కలిగిఉండాలన్నారు.

# 4 అంశాలతో ముందుకు

>> హయంలో పోలీసు వ్యవస్థను నాశనం చేసారు. కేవలం బందోబస్తుకే వాడారు.ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కుడా భర్తీ చేయలేదు. పోలీసు అకాడమీ,గ్రేహౌండ్ అకాడమీ లేదు,కేంద్రం నుంచి నిధులొచ్చినా పోలీసు అకాదమీ నిర్మాణం పూర్తి చేయలేదు. నేటికి విశాఖపట్టణం జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్ రేకుల షెడ్డులోనే నడుస్తోంది.ఎస్కార్ట్ వాహనాలు కుడా పనిచేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి,.2014లో ఇచ్చినవే ఇప్పటికే వాడుతున్నారు. ఠాణాల్లో స్టేషనరీ ఖర్చులకు కుడా గత ప్రభుత్వం నిధులు ఇవ్వవలేదన్నారు., గంజాయి రవాణా రాష్ట్రంలో బాగా పెరిగిందన్నారు., నేషనల్ క్రైం రికార్డులో రాష్ట్రాన్ని మూడో స్దానంలోకి తెచ్చారు.గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఇప్పటికే ఉపసంఘం ఏర్పాటు చేసామన్నారు.100రోజుల ప్రణాళిక ఏ విధంగా అమలు చేయాలనే దానిపై చర్చిస్తామన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టేందుకు వీలుంటుందన్నారు. మంచి ఆలోచనతో పనిచేస్తే విప్లవాత్మక మార్కులు తీసుకుని రావచ్చున్నారు.ఎలాంటి శిక్షణ లేకుండా సచివాలయాల్లో మహిళా పోలీసులను పెట్టారు. ఏ విధంగా వారు పోలీసు విధులు చేయగలరు,వారిని ఏ విధంగా వినియోగించాలనే దానిపై ఆలోచన చేస్తున్నామన్నారు.ఏలసికట్టుగా పనిచేసి పోలీసుల పనితీరులో మార్పు తెస్తామన్నారు.ప్రజలు ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బాధలు చెప్పుకొనెలా భరోసా ఇవ్వాలన్నారు.సిబ్బంది ప్రజలతో మర్యాదగా మెలగాలన్నారు.రాష్ట్రంలో ఆడపిల్లల అదృశ్యఘటనలు చాలా ఉన్నాయన్నారు.ఫిర్యాదులతో ఎవరైనా వస్తే వారిని కించపరిచేలా మాట్లాడవద్దు.పోలీసులు అంటే ప్రతిపక్ష పార్టీల నేతల అరెస్ట్‌లకే గత ప్రభుత్వం వినియోగించిందన్నారు.ఇకపై ఫ్రెండ్లీ పోలీసింగ్ రావాలన్నారచు.సోషల్ మీడియాలో నేటికి నేను బాధితురాలినే.,కొంతమంది ఐపిఎస్ అధికారుల తీరు కారణంగా వ్యవస్థకు చెడ్డపేరు వస్తోంది. గత ప్రభుత్వంలో అక్రమ కేసులు పెట్టారు.నాపైనే 23 కేసులు నమోదు చేసారు.అసభ్యపోస్టులపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ కేసులపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.పోలీసులంటే ప్రజల్లో నమ్మకం గౌరవం తీసుకుని వస్తామన్నారు. ఏపీలో దిశ చట్టమే లేదన్నారు. ఇక ఆ స్టేషన్ల పేరుకుడా మారుస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-06-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి సా.4.28,
పూర్వాభాద్ర ఉ.10.10,
వర్జ్యం రా.7.13-8.44,
దు.ఉ.8.22-9.15, 2) మ.12.45-1.38
శుభసమయం : ఉ.9.30-10.15,
2) సా.5.30-6.10
రాహుకాలం : ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు, ఆశాజనకంగా ఉంటాయి. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**కర్కాటకం :** చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** దూరపుబంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** ఊహించని ప్రయాణాలు లాభిస్తాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**తుల :** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. విద్యార్థులకు నూతన విద్యావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలం.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మీనం :** కుటుంబ సమస్యల నుండి బయట పడతారు. పనులలో ఆటంకాలు, ఎదురైనా అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/06/24

| DAY - SINGAM SERIES Dr No:245 | DAY - KUIL SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.100000/- 720757 | 1st Prize Rs.100000/- 128794 |
| 2nd Prize Rs.7000/- 12289 | 2nd Prize Rs.7000/- 51139 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17090 36431 57884 60750 62369 | 02766 03024 11620 22058 55425 |
| 62770 63780 66288 91817 92867 | 73270 81767 93776 94632 96117 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0666 1034 2242 3496 4408 5329 6021 | 1166 1171 4463 4491 4620 4672 8561 |
| 8754 8841 9428 | 8573 8602 8616 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0099 3446 3798 4430 4868 5927 7247 | 0113 1268 2246 3086 3329 3392 4993 |
| 7918 9794 9926 | 6638 8618 9454 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1897 2896 4694 6336 7893 8919 | 0018 1063 2646 4301 5990 7351 8295 |
| 0133 1898 2935 4951 6446 8031 9218 | 0040 1251 2885 4314 6014 7392 8542 |
| 0288 2263 3054 4991 6804 8068 9244 | 0043 1364 2927 4434 6139 7449 8622 |
| 0289 2327 3144 5007 7147 8132 9291 | 0187 1429 3068 4967 6147 7652 8866 |
| 0351 2394 3175 5107 7186 8208 9456 | 0282 1831 3178 5025 6177 7710 8958 |
| 0504 2419 3308 5138 7357 8267 9473 | 0319 1910 3188 5081 6203 7739 8960 |
| 0780 2451 3354 5266 7499 8475 9494 | 0348 2138 3234 5135 6336 7747 9465 |
| 0783 2478 3359 5458 7557 8508 9719 | 0387 2144 3367 5299 6392 7956 9648 |
| 0876 2526 3484 5480 7577 8615 9731 | 0427 2161 3503 5309 6587 7957 9682 |
| 1070 2630 3593 5563 7623 8638 9791 | 0455 2317 3586 5436 6647 8080 9796 |
| 1150 2682 3731 5568 7633 8640 | 0502 2363 3715 5530 6935 8089 |
| 1321 2701 4070 5663 7752 8648 | 0532 2373 3757 5828 6946 8124 |
| 1453 2709 4142 5972 7815 8739 | 0816 2416 3804 5873 7025 8129 |
| 1680 2780 4155 6222 7853 8814 | 0852 2481 4020 5878 7147 8185 |
| 1770 2785 4387 6311 7858 8827 | 0948 2523 4284 5968 7167 8231 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:27/06/24

| DAY - ROSA SERIES Dr No:245 | DAY - DEAR SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.100000/- 556338 | 1st Prize Rs.100000/- 873944 |
| 2nd Prize Rs.7000/- 46460 | 2nd Prize Rs.7000/- 79236 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16575 31574 46531 51483 53345 | 00135 13697 34019 58068 86833 |
| 59403 64019 65129 92175 99699 | 91171 91807 94131 95974 98481 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0830 0944 3167 3530 3757 3818 6154 | 1892 3922 5232 5236 5674 7673 8389 |
| 7586 8772 9850 | 8532 9162 9745 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0157 0419 2452 2642 2946 5700 6719 | 1147 2779 5446 5715 7507 8018 8078 |
| 8092 8532 9661 | 9210 9372 9715 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0134 1904 3460 4695 6260 7114 8695 | 0159 1997 3526 5044 6294 7455 8835 |
| 0252 2039 3464 4696 6390 7309 8738 | 0215 1999 3535 5102 6311 7472 9077 |
| 0522 2085 3599 4707 6426 7352 8891 | 0233 2089 3562 5246 6386 7482 9186 |
| [illegible] | 0501 2296 3667 5421 6504 7522 9350 |
| 0934 2121 3676 4781 6630 7563 9299 | 0694 2315 3715 5516 6659 7776 9485 |
| 1027 2137 3727 4872 6632 7919 9469 | 1010 2474 4048 5584 6765 7833 9646 |
| 1242 2167 3747 5177 6698 7995 9636 | 1049 2612 4098 5742 6809 7835 9678 |
| 1272 2437 3957 5270 6717 8097 9816 | 1080 2670 4121 5780 6854 8201 9740 |
| 1465 2483 4123 5286 6733 8220 9873 | 1581 2752 4178 5827 6875 8213 9811 |
| 1475 2532 4233 5589 6805 8344 9913 | 1627 2762 4245 5873 6995 8271 9907 |
| 1744 2693 4286 5603 6884 8369 | 1670 3011 4465 5996 7222 8301 |
| 1753 2792 4435 5631 6979 8487 | 1802 3019 4573 6042 7224 8403 |
| 1776 2928 4508 5706 7030 8504 | 1973 3062 4607 6141 7227 8524 |
| 1811 3187 4583 5852 7033 8647 | 1976 3141 4634 6147 7244 8601 |
| 1856 3397 4693 6194 7072 8668 | 1985 3439 4711 6211 7437 8765 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/06/24

| DAY - THANGAM SERIES Dr No:245 | DAY - VAIRAM SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.100000/- 345240 | 1st Prize Rs.50000/- 929835 |
| 2nd Prize Rs.7000/- 09393 | 2nd Prize Rs.7000/- 95141 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04992 12148 21299 54527 56593 | 28525 28938 40747 48922 56435 |
| 59974 79087 91006 93867 99690 | 68170 79378 79854 92262 95806 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0033 0370 1705 2027 5461 5685 7157 | 2868 3433 4761 5575 6646 7204 7653 |
| 9000 9496 9539 | 9225 9525 9920 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0148 1623 3215 3925 5705 6813 7200 | 0872 1356 1671 5951 6607 7501 8045 |
| 7332 7541 9263 | 8942 9089 9224 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1898 2630 4374 6234 7258 8869 | 0199 2034 3581 5004 6624 7595 8545 |
| 0210 1901 2709 4394 6270 7350 8917 | 0264 2068 3758 5109 6730 7823 8962 |
| 0328 1922 3217 4413 6296 7668 9117 | 0331 2100 3869 5155 6764 7881 9221 |
| 0422 2100 3272 4567 6337 7687 9358 | 0341 2272 3924 5203 6813 7894 9235 |
| 0479 2106 3320 4593 6374 7794 9513 | 0776 2449 3931 5251 6866 7963 9314 |
| 0695 2218 3351 4702 6414 7813 9522 | 0920 2559 3978 5372 7158 7967 9335 |
| 0866 2256 3391 4892 6662 7952 9647 | 1163 2574 4005 5385 7195 8039 9504 |
| 0909 2350 3517 5582 6724 8005 9758 | 1212 2612 4034 5389 7215 8098 9515 |
| 0941 2394 3560 5651 6754 8264 9838 | 1499 2711 4069 5846 7224 8125 9590 |
| 1497 2413 3679 5665 6926 8347 9859 | 1532 2876 4228 5906 7237 8207 9636 |
| 1582 2443 3712 5701 6946 8357 | 1633 2880 4322 6078 7303 8238 |
| 1629 2464 3878 5806 7052 8536 | 1656 3021 4348 6088 7411 8326 |
| 1815 2510 4139 5844 7082 8539 | 1685 3237 4409 6129 7428 8346 |
| 1847 2547 4187 5970 7153 8732 | 1831 3270 4701 6132 7564 8385 |
| 1890 2587 4295 6168 7169 8811 | 1839 3328 4709 6188 7576 8542 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/06/24

| DAY - NALLANERAM SERIES Dr No:245 | DAY - MANI SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.50000/- 425431 | 1st Prize Rs.50000/- 218153 |
| 2nd Prize Rs.7000/- 56792 | 2nd Prize Rs.7000/- 01088 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16144 23224 23748 45015 49501 | 00739 07464 15919 24424 42494 |
| 62832 63920 77959 84999 98846 | 68377 83643 90748 92863 98946 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0108 1443 2828 3794 4316 6299 7932 | 0569 1350 4962 6758 7124 7201 8921 |
| 7992 9030 9358 | 8969 9171 9561 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0491 2561 3301 4604 5369 8602 9522 | 2063 2267 2648 6995 7375 7455 7785 |
| 9835 9975 9983 | 8009 9132 9920 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0005 1523 3260 5057 6107 7894 9073 | 0031 1594 3305 4668 6322 8005 9397 |
| 0012 1780 3261 5083 6137 7972 9082 | 0052 1656 3410 4809 6428 8038 9404 |
| 0287 1796 3292 5136 6167 8006 9111 | 0055 1679 3457 4982 6591 8073 9498 |
| 0338 1838 3528 5361 6356 8158 9126 | 0272 1706 3538 5140 6794 8092 9643 |
| 0410 2044 3550 5429 6381 8343 9204 | 0436 1776 3594 5244 6954 8212 9686 |
| 0591 2078 3568 5595 6469 8353 9663 | 0473 2096 3652 5458 7036 8300 9831 |
| 0682 2457 3572 5715 6521 8431 9826 | 0584 2149 4008 5555 7056 8559 9908 |
| 0733 2853 3686 5741 6859 8519 9858 | 0691 2460 4229 5707 7270 8614 9913 |
| 0839 2910 3769 5761 6946 8588 9872 | 0707 2660 4286 5763 7386 8687 9929 |
| 0861 2927 3964 5849 7066 8595 9940 | 0724 2722 4391 5772 7416 8695 9940 |
| 0977 3000 4066 5922 7418 8696 | 1112 3017 4408 5883 7518 8799 |
| 1116 3037 4205 5932 7596 8746 | 1332 3060 4449 5917 7638 8861 |
| 1313 3047 4564 5943 7696 8760 | 1428 3111 4553 6038 7781 8970 |
| 1445 3153 4612 5984 7791 8794 | 1473 3227 4555 6058 7866 9194 |
| 1453 3212 4847 5992 7794 8886 | 1593 3236 4615 6273 7986 9310 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/06/24

| DAY - KUMARAN SERIES Dr No:245 | DAY - VISHNU SERIES Dr No:245 |
|---|---|
| 1st Prize Rs.50000/- 742816 | 1st Prize Rs.50000/- 837313 |
| 2nd Prize Rs.7000/- 27915 | 2nd Prize Rs.7000/- 63633 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14238 19459 24806 29404 32023 | 08760 12762 21561 27944 40930 |
| 46391 61568 62807 67794 68131 | 55253 65823 67149 67755 84403 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0053 0883 3307 3440 4445 6336 6511 | 0402 1439 4824 4953 5144 6775 7339 |
| 7711 8031 8375 | 8405 9350 9889 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1016 1244 1365 2977 4220 4278 7733 | 0353 0749 3457 3637 4302 5441 6407 |
| 7975 8022 8711 | 7615 7837 8311 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0208 1547 3057 4708 6451 7423 8848 | 0067 2279 3289 4693 5883 7628 9327 |
| 0216 1569 3102 4764 6533 7608 8906 | 0229 2322 3327 4697 5904 7709 9446 |
| 0281 1580 3139 4901 6676 7696 8987 | 0286 2335 3489 4743 6298 7820 9449 |
| 0370 1681 3388 4953 6695 7853 8997 | 0373 2372 3639 4914 6324 7833 9513 |
| 0413 1819 3726 5029 6736 7987 9142 | 0498 2547 3705 4989 6560 8018 9521 |
| 0447 1943 4095 5108 6888 7989 9225 | 0660 2719 3740 5066 6883 8106 9592 |
| 0636 1970 4119 5146 7237 8046 9403 | 0691 2880 3777 5070 6929 8129 9694 |
| 0655 2103 4135 5300 7240 8174 9675 | 0919 3008 3905 5079 6937 8272 9758 |
| 0974 2130 4316 5409 7241 8213 9780 | 1046 3087 3927 5130 6961 8399 9787 |
| 1079 2134 4331 5481 7242 8516 9843 | 1205 3099 4105 5265 7077 8415 9891 |
| 1234 2291 4352 5488 7288 8565 | 1361 3101 4481 5266 7234 8498 |
| 1274 2423 4497 5804 7343 8600 | 1673 3154 4515 5555 7398 8517 |
| 1305 2784 4581 5914 7380 8610 | 1945 3188 4523 5750 7487 8747 |
| 1490 2908 4582 6181 7399 8727 | 2250 3225 4535 5762 7521 8889 |
| 1544 2968 4641 6417 7415 8784 | 2254 3265 4575 5853 7609 9080 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/06/24

| SWARNALAXMI SERIES Dr No:245 | DAY - LION SERIES Dr No:104 |
|---|---|
| 1st Prize Rs.50000/- 454638 | 1st Prize Rs.50000/- 564822 |
| 2nd Prize Rs.7000/- 98654 | 2nd Prize Rs.7000/- 42808 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19687 21383 21818 32585 43479 | 18752 29829 31236 42306 53926 |
| 43917 54335 65546 76846 87805 | 64514 75668 75773 86997 97939 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0147 0219 2292 2508 4187 4347 4393 | 2828 3338 3625 3719 4617 4904 5335 |
| 5343 7185 9351 | 6242 6691 9777 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0288 0566 1696 4060 5540 7036 7134 | 1155 2083 2326 2456 2900 3800 4398 |
| 9089 9383 9783 | 5976 8929 8949 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0187 1980 3048 4703 5838 7077 9118 | 0066 1250 3219 5001 6288 8222 9218 |
| 0363 2054 3103 4794 5848 7196 9132 | 0074 1284 3349 5048 6424 8304 9253 |
| 0447 2066 3119 4868 5851 7342 9224 | 0083 1389 3383 5105 6640 8362 9319 |
| 0723 2076 3190 4960 5934 7391 9380 | 0089 1508 3420 5213 6649 8486 9324 |
| 0834 2120 3230 4980 6108 7536 9420 | 0109 1622 3692 5237 6716 8613 9378 |
| 1176 2135 3435 5110 6170 7821 9487 | 0138 1683 3731 5410 7012 8619 9453 |
| 1223 2174 3656 5141 6199 7934 9734 | 0207 1724 3786 5502 7447 8670 9526 |
| 1450 2190 3848 5207 6226 7943 9828 | 0422 1760 3943 5518 7501 8707 9564 |
| 1483 2252 3858 5215 6234 8182 9919 | 0631 1789 3948 5551 7514 8744 9763 |
| 1527 2426 3911 5270 6336 8360 9992 | 0881 2151 4192 5824 7883 8768 9966 |
| 1602 2487 3919 5403 6429 8580 | 0908 2192 4332 5863 8031 8816 |
| 1775 2541 4002 5428 6455 8803 | 1016 2248 4338 5909 8046 8849 |
| 1832 2814 4294 5510 6662 8817 | 1140 2324 4577 6003 8101 8954 |
| 1912 2821 4539 5654 6733 8889 | 1143 2910 4842 6074 8119 9031 |
| 1971 2854 4612 5655 6903 8896 | 1163 3104 4984 6228 8204 9190 |

## విశాఖ ప్రత్యేక రైళ్లు ఆగస్టు వరకు కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 27 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని సికింద్రాబాద్, తిరుపతిల నుంచి విశాఖపట్నంల మధ్య రైల్వే శాఖ నడుపుతున్న వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆగస్టు వరకు కొనసాగిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి ఆగస్టు 28 వరకు కొనసాగుతుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జూలై 04 నుంచి ఆగస్టు 30 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08583 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూలై 01నుంచి ఆగస్టు 26 వరకు, తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూలై 02 నుంచి ఆగస్టు 28 వరకు కొనసాగుతాయన్నారు.

## డాక్టర్ పిసి ఆదిత్యకు ఉత్తమ దర్శకుడు పురస్కారం



**చిత్తూరురూరల్, జూన్ 27 ప్రభాతవార్త:** గత రెండు శతాబ్దాలుగా సినీరంగంలో వినూత్న ప్రయోగాలతో సమాజానికి సందేశాన్ని ఇస్తూ పూర్తిస్థాయి, లఘు చిత్రాలను రూపొందిస్తున్న దర్శకుడు పిసి ఆదిత్యకు కలకత్తాకు చెందిన సాంస్కృతిక సంస్థ కళాసంఘం ఉత్తమ దర్శకుడిగా పురస్కారం ప్రదానం చేసారు. సినీ ప్రతిభాశాలి డాక్టర్ పిసి ఆదిత్యకు ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందజేయడం తమ సంస్థకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకురాలు దేవాంజలి అధికారి ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పిసి ఆదిత్య స్పందిస్తూ తన సుదీర్ఘ ప్రయాణంలో ఇప్పటికే ఎన్నో పురస్కారాలు, సత్కారాలు, అవార్డులు పొందడం జరిగిందనీ, అయితే ప్రపంచస్థాయిలో సాహితీ కేంద్రంగా పేరు ప్రఖ్యాతులు కలిగిన కలకత్తా నుంచి ఉత్తమ దర్శక పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా వుందన్నారు. ఈ స్ఫూర్తితో మరిన్ని మంచి చిత్రాలను రూపొందిస్తూ నూతన కళాకారులకు, సాంకేతిక నిపుణులకు అవకాశం కల్పిస్తానని తెలిపారు. కాగా ఉత్తమ దర్శక పురస్కారం అందుకొన్న ఆదిత్యను పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తరెడ్డిపల్లిలో దారుణం.. ఆస్తి కోసం తల్లిదండ్రులను చంపిన కొడుకు, కోడలు

**రాయచోటి, జూన్ 27, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని గుర్రప్పగారిపల్లి గ్రామం కొత్తవడ్డీపల్లెలో తల్లిదండ్రులను ముష్టి చెక్క రసం ఇచ్చి చంపిన దారుణం గురువారం చోటు చేసుకుంది. ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను కడతేర్చిన కొడుకు, కోడలు ముష్టి చెక్క నూరి పసరును తల్లిదండ్రులకు తాపించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొడుకు రమణయ్య, కోడలు కళావతిలు కలిసి పసరు తాపడంతో ఉప్పు తోళ్ల నాగసుబ్బన్న(75), నాగమ్మ (70) మృతి చెందినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న వీరబల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# పెద్దిరెడ్డికి భారీషాక్..



టిడిపిలో చేరిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

### చైర్మన్ సహా 17మంది కౌన్సిలర్లు జంప్

### నేడో.. రేపో సర్పంచ్‌లు,ఎంపిటిసిలు

**పుంగనూరు,జూన్ 27 ప్రభాతవార్త** మున్సిపల్ చైర్మన్‌తో సహా 17 మంది వైకాపా కౌన్సిలర్లు గురువారం ఆపార్టీ వీడి తెలుగుదేశంలో చేరడంతో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి భారీషాక్ ఇచ్చినట్లయింది. రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ, చివరకు ప్రతిగ్రామ రాజకీయంలోనూ అన్నీతానే అయి చక్రం తిప్పిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఏకగ్రీవంగా గెలిపించుకున్న పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్లు తాము ఎమ్మెల్యే విధానాలు నచ్చక, సిఎం చంద్రబాబు పరిపాలన మీద, దేశం నాయకుడు చల్లాబాబు నాయకత్వం మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ అలీంబాషాతో పాటూ 17 మంది కౌన్సిలర్లు ప్రకటించారు. దేశం నాయకుడు చల్లాబాబు స్వగ్రామం రొంపిచర్లలో ఆయన నివాసగృహానికి గురువారం ఉదయం కల్లా పట్టణం నుంచి చైర్మన్‌తో పాటూ కౌన్సిలర్లు చేరుకున్నారు. తాము వైకాపా వీడుతున్నామని, పెద్దిరెడ్డి నాయకత్వానికి గుడ్‌బై చెప్పామని ప్రకటించారు. వీరితో చాలాసేపు సమావేశమైన చల్లాబాబు, దేశంనాయకులు సివిరెడ్డి, సీనియర్ న్యాయవాది వెంకటముని తదితరులు కౌన్సిలర్లు స్వయంగా తమ అభిమతాన్ని ప్రకటించడం విన్నారు. ఆ తరువాత ఈవిషయాన్ని పార్టీ అధిష్టానానికి తెలియచేసిన చల్లాబాబు చైర్మన్‌తో సహా 17 మంది కౌన్సిలర్లను తెలుగుదేశం పార్టీలోనికి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఈవిషయాన్ని మీడియా ముందర చైర్మన్ అలీంబాషాతో పాటూ 17 మంది కౌన్సిలర్లు ప్రకటిస్తూ, సిఎంకు, చల్లాబాబుకు మద్దతుగా నిలుస్తామన్నారు.

చల్లాబాబు నివాసగృహంలో ఈ ఆకస్మిక, ఆసక్తికర పరిణామం క్షణాల్లో నియోజవర్గమంతా వ్యాపించడంతో పలుమండలాలలో కూడా చర్చలు మొదలైనట్లు వెంటనే వార్తలు వచ్చాయి. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మిధున్‌రెడ్డిలు ప్రజలను నిలువునా మోసగించారని దేశం నాయకుడు చల్లాబాబు ఆరోపించారు. మోసపూరిత విధానాలు ఎంతో కాలం సాగవని హెచ్చరించారు. పుంగనూరు మున్సిపాలిటీతో పాటూ నియోజకవర్గమంతా దారుణ అకృత్యాలకు పాల్పడ్డ వారికి ఇంతకంటే దారుణమైన పరిస్థితి ఎదురు కాబోతుందని హెచ్చరించారు. పుంగనూరు మున్సిపాలిటీ తెలుగుదేశం కైవశం కావడంతో ఇక మండలాలకు చెంది పలు కాంట్రాక్టుపనులు నిర్వహించి దారుణంగా నష్టపోయిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఇప్పటికే లక్షల్లో డబ్బులు ఖర్చుపెట్టేసి లబోదిబో మంటున్నారు. వీరందరూ కూడా రోజుల వ్యవధిలో తెలుగుదేశంలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. మొత్తానికి పుంగనూరులో వైకాపా పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే పరిస్థితులకు కౌన్సిలర్లు బీజం వేశారు. గత ప్రభుత్వంలో అన్నీతానే అయి, వ్యవహరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డికి వరుస దెబ్బలు ప్రారంభమయ్యాయి. ఇటీవల ఆయనను పుంగనూరులోనికి రానీయకుండా నిరసన సెగ తగలడంతో ఆయన పర్యటన విరమించుకున్నారు. ఇంతలోనే ఆయన తాను ఎన్నికలే జరగకుండా కౌన్సిలర్లుగా చేసుకున్న చైర్మన్‌తో సహా 17మంది గురువారం తెలుగుదేశం నాయకుడు చల్లాబాబు సమక్షంలో రొంపిచర్లలో ఆయన నివాసగృహంలో తెలుగుదేశం పార్టీలోనికి చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సంఘటన పెద్దిరెడ్డికి తీవ్ర విఘాతమే. అయితే, ఈవ్యవహారం వెనుక తెలుగుదేశం కుట్ర ఏమాత్రమూ లేకపోవడం విశేషం. చైర్మన్ అలీంబాషాతో పాటూ, కౌన్సిలర్లు 17 మంది కౌన్సిలర్లు తాము ఇంతకాలం మోసపోయామని, తమకు వివిధ పదవులు కేటాయించినట్లు గతంలో ప్రకటించినా, అధికారమంతా పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిధున్‌రెడ్డిల కనుసన్నల్లోనే నడిచిందని ఆవేదన చెందారు. వారి నాయకత్వంలో తాము ఎంతగానో క్షోభ అనుభవించామని, చాలా అవమానాలు, దారుణ దూషణలు చవిచూసామని పేర్కొన్నారు. ఇపుడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్వర్యంలో పట్టణాభివృద్ధి సాధించాలనే నిశ్చయంతో వైకాపా వీడామన్నారు. దీనిపై దేశం ఇన్‌చార్జి చల్లాబాబు మాటాడుతూ చైర్మన్‌తో పాటూ 17 మంది కౌన్సిలర్లకు తెలుగుదేశం పార్టీ స్వాగతం చెబుతోందన్నారు. పట్టణాభి వృద్ధిని దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్లను స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సివిరెడ్డి, ఆర్వేటిబాబు, పోలీస్‌గిరితో పాటూ దేశం నాయకులు కౌన్సిలర్లను స్వాగతించారు.




## శాస్త్రీయ పద్ధతుల ద్వారా చిరుధాన్య పంటలలో అధిక దిగుబడి

- పోషక ఆహార భద్రతలో చిరుధాన్య పంటల పాత్ర కీలకం
- ఎన్జీ రంగా వ్యవసాయ వర్శిటీ ఉపకులపతి డాక్టర్ శారద జయలక్ష్మీ

**తిరుపతిరూరల్, జూన్ 27 ప్రభాతవార్త:** శాస్త్రీయమైన పద్ధతులను అవలంభించి చిరుధాన్య పంటలలో అధికదిగుబడి సాధించాలని ఐసిఎఆర్ న్యూఢిల్లీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్‌రాజ్ శర్మ సూచించారు. అఖిల భారత చిరుధాన్యాల పరిశోధనపై రెండు రోజుల సదస్సు గురువారం తిరుపతిలోని పశువైద్య విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ప్రారంభమైంది. ఈ సదస్సులో డాక్టర్ టి.ఆర్.శర్మ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చిరుధాన్య పంటల సాగు తక్కువుగా ఉన్నప్పటికీ...ఉత్పాదకత అధికంగానే ఉందని, ఇంకా పెంచటానికి వ్యవసాయ పరిశోధనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సజ్జ పంట దాదాపు 5000 సంవత్సరాలుగా సాగులో ఉన్న సాంప్రదాయ పంటగా తెలియజేసారు. ప్రపంచ వ్యాప్తంగా సాగులో ఉన్న చిరుధాన్యాలలో ఉత్పత్తి సగం సజ్జ పంట ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడించారు. చిరుధాన్య పంటలలో వంగడాలు అభివృద్ధి చేయటానికి వీలైన అన్ని శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశం కలుగుతుందన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ వర్శిటి ఉప కులపతి డాక్టర్ శారద జయలక్ష్మీ దేవి మాట్లాడుతూ పోషక ఆహార భద్రతలో చిరుధాన్యాల పంట పాత్ర కీలకమని, కోవిడ్-19 తర్వాత చిరుధాన్య ఆహారంపైన అవగాహన పెరిగినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాలో ఒక్కొక్క రకం చిరుధాన్య పంట సాంప్రదాయ పంటగా సాగులో ఉన్నట్లు తెలిపారు. ఐసిఎఆర్ సహకారంతో వ్యవసాయ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నాలుగు పరిశోధన స్థానాలలో చిరుధాన్యాలపై పరిశోధనలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అనువైన చిరుధాన్య రకాలను సాగుకు అవసరమైన శాస్త్ర సాంకేతికతను అందజేస్తున్నాయని తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయం విడుదల చేసిన చిరుధాన్యాల రకాలు విస్తృతంగా ప్రాచుర్యం పొందినట్లు తెలిపారు. రైతు..పంట ఉత్పత్తి సంఘాల ద్వారా చిరుధాన్యల పంటలను విలువజోడించే ప్రక్రియలు చేయడంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ పురోగతిలో ఉందని తెలిపారు. రాగి పంట అధిక ఉత్పత్తి వచ్చిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి, ప్రజా పంపిణి వ్యవస్త ద్వారా సరఫరా చేసిన విషయాన్ని గుర్తు చేసారు.

ఐసిఎఆర్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె. ప్రధాన్ మాట్లాడుతూ చిరుధాన్యల ఉత్పత్తి సాధించినప్పటికీ పోషక ఆహార భద్రత సాధించాల్సి అవశ్యకత ఉందని తెలిపారు.

## సామాజిక పింఛన్లు ప్రభుత్వ ఉద్యోగులే పంచాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్



సచివాలయం నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**సచివాలయం,జూన్ 27,ప్రభాతవార్త :** వచ్చే నెల ఒకటో తేదీన సామాజిక భద్రత ఫించన్లు పంపిణీలో భాగంగా ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్.జూలై ఒకటో తేదీన ఉదయం 6గంటల నుండి పెన్షనర్ల ఇంటి వద్దే గ్రామవార్డు సచివాలయం ఉద్యోగులు పంపిణీ చేయాలని ఆదేశించారు.అదేరోజు ఫించన్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు.ఒక్కొక్క ఉద్యోగి 50గృహాల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. అదనంగా ఉద్యోగులు అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు.మొత్తం నాలుగు రకాల క్యాటగిరీల ఫించనుదారుల్లో 11సబ్ క్యాటగిరీలకు చెందిన పెన్షన్‌దారులకు మొత్తం రూ. 7000లు,అంటే జూలై మాసానికి సంబంధించి రూ.4000లు మరియు ఏప్రిల్,మే,జూన్ మూడు నెలలకు సంబంధించి నెలకు రూ.1000లు చొప్పున ఏరియర్స్ మొత్తం రూ.3000లు పంపిణీ చేయాలని మరియు మిగిలిన క్యాటగిరీలకు ప్రస్తుత ప్రభుత్వం పెంచిన విధంగానే నగదును పంపిణీ చేయాలని ఆదేశించారు.రాష్ట్ర గృహనిర్మాణ, గ్రామ వార్డు సచివాలయాల స్పెషల్ సిఎస్ అజయ్ జైన్,పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శశిభూషణ్,ఆర్థిక శాఖ కార్యదర్శులు సౌరబ్ గౌర్,సత్యనారాయణ, గ్రామవార్డు సచివాలయాల శాఖ సంచాలకులు శివప్రసాద్ తదితరులతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వీడియో కానఫరెన్స్‌లో

## స్వచ్ఛందంగానే లొంగిపోయిన 'పిన్నెల్లి'

- మాచర్ల మాజీ ఎమ్మెల్యే అరెస్టుపై 'అంబటి' వ్యాఖ్య



**అమరావతి, జూన్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకరవర్గంలో పోలింగ్ కేంద్రంలో ఈవిఎంలను ధ్వంసం చేయటంతో పాటు పలు కేసుల్లో తాజాగా అరెస్టు అయిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టుపై, మాజీ మంత్రి అంబటి రాంబాబు కొత్త రాగం పాడటం ఇపుడు చర్చనీయాంశమైంది. పోలీసులు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని అదుపులోకి తీసుకోలేదని, ఆయనేస్వచ్ఛందంగా లొంగిపోయారని వ్యాఖ్యానించారు. గడచిన సార్వత్రిక ఎన్నికలకు ముందే పిన్నెల్లిని ఓడించాలని ప్లాన్ చేశారని, ఈ పథకం ప్రకారమే పనులు కానిచ్చారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. పిన్నెల్లి కుటుంబ సభ్యులను వేధించాలని చూస్తున్నారని , కుట్రపూరితంగా ఆయనపై కేసులు పెట్టారని అంబటి పేర్కొన్నారు. పిన్నెల్లిని వేధించటమే కాదు, తమ పార్టీ నాయకులపై కేసులు పెడతారని తాము ఊహించామని, అపుడు తాము న్యాయపరంగా పోరాటం చేస్తామని అన్నారు. వైకాపా చాలా బలమైన రాజకీయ పార్టీ అని, తమపై ఎన్నికేసులు పెట్టినా మరింతగా రాటుదేలుతామే తప్ప భయపడే ప్రసక్తే లేదని అన్నారు.

## ఏపి లాసెట్ 2024 ఫలితాలు విడుదల

- టాప్ టెన్‌లో యువకులదే హవా



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 27,ప్రభాతవార్త :** వర్సిటీలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి పర్యవేక్షణలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జూన్ 9న జరిగిన ఏపి లాసెట్ అండ్ ఏపి పిజీ సెట్ 2024ఫలితాలను గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విడుదల చేశారు.అందులో భాగంగా ఏపి లాసెట్ కన్వీనర్ ఆచార్య బి.సత్యనారాయణ వివరాలు తెలియజేశారు.పరీక్షరాసిన 19,224అభ్యర్థులకు గాను 17,117మంది అభ్యర్థులు 89.04శాతం ఉత్తీర్ణత సాధించారు.ఇందులో 2ఏళ్ళ పిజీ కోర్సులో 99.51శాతం,3ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సుల 80.06శాతం ఉత్తీర్ణత సాధించారు.

**కోర్సుల వారీగా వివరాలు :** 2ఏళ్ళ పీజీ కోర్సులో పురుషులు 99.51శాతం, స్త్రీలు 99.51శాతం ఉత్తీర్ణత సాధించారు.3ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సులో పురుషులు 91.28శాతం, స్త్రీలు 86.26శాతం,5ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సులో పురుషులు 81.91శాతం,స్త్రీలు 78.17శాతం ఉత్తీర్ణత సాధించారు.

**ర్యాంకుల వివరాలు :** లా సెట్ 3ఏళ్ళ కోర్సులో యామల కృష్ణచైతన్య,తిరుపతి నుంచి 104మార్కులతో ఫస్ట్ ర్యాంక్,కె.హర్షవర్ధన్‌రాజు కోనసీమ జిల్లా నుంచి 103మార్కులతో రెండో ర్యాంకు,చెల్లుబోయిన రేవంత్‌రాయ్ ఈస్ట్ గోదావరి జిల్లా నుంచి 98మార్కులతో మూడో ర్యాంక్ సాధించారు.

**5ఏళ్ల ఎల్ఎల్‌బి కోర్సు :** కుసుమ అగర్వాల్ విజయనగరం జిల్లా 92మార్కులతో ఒకటో ర్యాంక్,ఆర్.పి.విజయనందిని తెలంగాణా 91మార్కులతో రెండో ర్యాంక్,గోపిసెట్టి విజయ ఆదిత్య శ్రీవాస్తవ విజయవాడ నుంచి 88మార్కులతో మూడో ర్యాంక్ సాధించారు. 2ఏళ్ళ పిజీ సెట్‌లో పొట్లూరి అభినీత్ జసన్ 96మార్కులతో ఫస్ట్ ర్యాంక్,దీప్తి నూకాల గుంటూరు జిల్లా నుంచి 95మార్కులతో రెండో ర్యాంకు,నువ్వుల జాహ్నవి విజయవాడ నుంచి 94మార్కులతో మూడో ర్యాంక్ సాధించిన వారిలో ఉన్నారని తెలిపారు.ఉత్తీర్ణత సాధించిన వారికి ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.



## ఎన్టీఆర్ బీచ్ సమీపంలో రూ.1.66 లక్షల రూపాయల మద్యం ధ్వంసం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 27, ప్రభాతవార్త :** రూరల్ మండలం సూర్యారావుపేట బీచ్ సమీపంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ ఎదురుగా సుమారు కోటి 66 లక్షల విలువ చేసే మద్యం సీసాలను కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, సెబ్ ఏఎస్పి శ్రీ లక్ష్మి పర్యవేక్షణలో ధ్వంసం చేశారు.కాకినాడ జిల్లాలో 2024 ఎన్నికల సమయంలో స్వాధీన పరచుకున్న అక్రమ మద్యాన్ని , గత రెండు సంవత్సరాల కాలంలో సెబ్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో 1406 కేసులకు సంబంధించిన ఐడిపిఎల్, డిపిఎల్, ఎన్డిపిఎల్ స్వాధీనం చేసుకున్న 94737 మద్యం సీసాలు, 12532.45 లీటర్ల నాటు సారాను రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సెబ్ సూపరింటెండెంట్ జె.రవికుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఏ.శ్రీరంగం, కాకినాడ జిల్లాకు చెందిన సెబ్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన డయేరియా నివారణ చర్యలు చేపట్టండి : వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న వైద్యఆరోగ్యశాఖ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా డయేరియా ప్రభలకుండా యుద్ధప్రాతిపదికన నివారణా చర్యలు చేపట్టాలని ఎక్కడైనా అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని వైద్యఆరోగ్యశాఖ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ డియంహెచ్‌ఓలను ఆదేశించారు. మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్‌లోని వైద్యఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయం నుండి అన్ని జిల్లాల వైద్యఆరోగ్యశాఖ అధికారులతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్ మాట్లాడుతూ డయేరియాను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో కమిటీని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా డయేరియా కేసులు వస్తే రాష్ట్రకమిటీ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సురక్షితంగా లేని నీటి వనరుల్ని తనిఖీ చేసి ధృవీకరించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రయివేటు వైద్యశాలలో చేరిన డయేరియా కేసుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేయాలని కోరారు. ఎక్కడైనా డయేరియా కేసులు నమోదయితే వెంటనే రాష్ట్ర కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. డయేరియా పై ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు సమీక్షించారని గుర్తుచేసారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు నీటిపరీక్షలు చేస్తున్నదీ లేనిది తరచు తనిఖీలు చేయాలని, వీటిపై పిహెచ్‌సి వైద్యాధికారులదే బాధ్యత అన్నారు. సక్రమంగా నీటిపరీక్షలు చేయని హెల్త్ ఆఫీసర్‌లపైనా, పర్యవేక్షణా లోపం ఉంటే పిహెచ్‌సి వైద్యధికారిపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సికిల్‌సెల్ ఎనిమియా రోగులకు నెలాఖరులోగా గుర్తింపుకార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సున్నా ప్రసవాలు ఉన్న తిరుపతి, శ్రీకాకుళం జిల్లాల డియంహెచ్‌ఓలు, సంబందిత పిహెచ్‌సిల మెడికల్ ఆఫీసర్‌లతో సమావేశమై తక్షణ చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్ సూచించారు. పిహెచ్‌సిలో ప్రసవాలు జరిగేలా చూడాలని, ఈదిశగా గర్భిణిలకు అవగాహన కల్పించటంతోపాటు, వారిలో నమ్మకాన్ని కలిగించేలా వైద్యాధికారులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజారోగ్యకుటుంబసంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనీల్‌కుమార్, నేషనల్ హెల్త్‌మిషన్ స్టేట్‌ప్రోగ్రాం మేనేజర్ యం.శ్రీనివాసరావు, సిఎఓ ఆర్.గణపతిరావు, డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి డిడిలు, పిలోలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## కోర్టుల్లో అనుకూల తీర్పు వచ్చినా పట్టించుకోని ట్రిబ్యునల్

### -శ్రీకాళహస్తీశ్వరుని ఆస్తుల దుస్థితి

**శ్రీకాళహస్తి, జూన్ 27 ప్రభాతవార్త:** ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరునికి పూర్వం పరిపాలించిన రాజులు ఎన్నో ఆస్తులు అందించారు.భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరగణాలు అందించారు. ఇక ఈ ప్రాంతాలకు వచ్చేభక్తుల సదుపాయం కోసం ధర్మసత్రాలు, జనాన్ని విద్యావంతుల్ని చేయుటకు సంస్కృతపాఠశాలలు నిర్మించారు. అయితే దేవాదాయశాఖ పర్యవేక్షణ లేకపోవటంతో అవి పరాధీనమయ్యాయి. ఈ నేపథ్యంలో నేడు కోట్లు విలువ చేసే శివయ్య ఆస్తులు పట్టణ నడిబొడ్డులో ఉన్నా ఉపయోగించుకోలేని దుస్థితి చోటు చేసుకుంది. కొన్ని ఆస్తుల వివాదాలు దేవాదాయశాఖకు సంబంధించి ట్రిబ్యునల్‌లో ఫైళ్ళు కునుకు తీస్తుండగా మరి కొన్ని ఆస్తులకు సంబంధించిన వివాదాలు సుప్రీం కోర్టు స్టేటస్‌కోలో శిధిలావస్థకు చేరుకుంది. అయితే ఇక్కడ పని చేసే అధికారులు మాత్రం రాహుకేతుదోష నివారణ పూజలు ఆదాయాలు, బ్యాంకు డిపాజిట్లు తమ పబ్బం గడుపుకుంటున్నారు.ఆర్‌జెసిలు వివాదాలు పరిష్కరించాల్సి ఉండగా ఇప్పటికి నలుగురు ఆర్‌జెసిలు శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓలుగా వచ్చారు.కానీ ఏ ఒక్కరు కూడా తమ పరిధిలోని సమస్య జోలికి వెళ్ళక పోవటంలో అంతర్యమేమిటన్నది డాలర్లప్రశ్నగా మారింది.ఈ కోట్ల విలువ చేసే ఆస్తులకు సంబంధించి పట్టించుకుంటున్న పాపాన పోలేదు. దాంతో ఈ ఆస్తుల కథ కోర్టు గడపల్లో నలుగుతుంది. మరి శివయ్య అధికారులకు మంచి మనసు ఎప్పుడిస్తాడో ఏమో?

**ట్రిబ్యునల్ పరిధిలో సంస్కృతపాఠశాల,నాళ్వార్ మఠం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సదుపాయాలకు కొందరు దాతలు రాజులు ఏర్పాట్లు చేశారు.అయితే ఈ భూములకు సంబంధించి 1995లో అప్పటి దేవాదాయశాఖ శ్రీకాళహస్తిలోని దేవాదాయశాఖ ఆస్తులకు సంబంధించి విచారణ జరిపారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలో సుమారు 12 సత్రాల్ని దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నట్లు ధృవీకరించారు. అయితే కొన్ని ట్రస్టులు తమ లెక్కల్ని చూపి ట్రస్టుల్ని నిర్వహిస్తున్నట్లు తమ పరిధిలోనే ఉంచుకున్నారు.అయితే దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం సత్రాలు అనేది భక్తుల సదుపాయాలకు కల్పించబడినవి కాబట్టి అవి దేవాదాయశాఖకు చెందినవిగా చట్టం చెబుతుందన్నారు. అయితే ఇక్కడి రూ.కోట్లు విలువ చేసే సత్రాల్ని కొందరు ఆక్రమించుకున్నారు. మరి కొందరు నిర్వాహకులు విచ్చల విడిగా అమ్ముకున్నారు.ఈ నేపథ్యంలో పట్టణ నడిబొడ్డులోని సంస్కృతపాఠశాలను చొక్కలింగం అనే కుటుంబీకులు విక్రయించుకున్నారు. వీటిని ఇద్దరు ప్రముఖులు కొన్నారు. అయితే సత్రాలు అమ్మటం చెల్లదంటూ దేవాదాయశాఖ వదించింది.ఈ నేపథ్యంలో వివాదాలు మొదట కోర్టు మెట్లు ఎక్కింది. తరువాత రాష్ట్ర సమోన్నత న్యాయస్థానంకు వెళ్ళింది అక్కడ కూడా దేవాదాయశాఖకు అనుకూలమవటంతో సమస్య సుప్రీం కోర్టుకు వెళ్ళింది అక్కడ వాదోపవాదాలు జరిగిన తరువాత సుప్రీం కోర్టు తీర్పు ఇస్తూ ఈ సమస్యలు ట్రిబ్యునల్‌కు సంబంధించినది కాబట్టి అక్కడ పరిష్కరించుకోవాలని తీర్పు చెప్పారు. దాంతో 'సంస్కృత పాఠశాలకు సంబంధించి'న ఫైలు దేవాదాయశాఖ ట్రిబ్యునల్ పరిధిలో వచ్చింది.

**ప్రభుత్వం నిర్లక్ష్యం:** శ్రీకాళహస్తీశ్వరునికి సంబంధించి సంస్కృత పాఠశాల, నాళ్వార్ మఠం ఆస్తుల వివాదాలు దేవాదాయశాఖ ట్రిబ్యూనల్‌లో నలుగుతుంది. ఇక్కడ సమస్య పరిష్కారమైతే భక్తుల సదుపాయాలకు కనీసం పట్టణ నడిబొడ్డులో వందల గదుల సత్రాలు వస్తాయి. కానీ ప్రభుత్వం ఎందుకో ట్రిబ్యునల్‌కు జడ్జిని నియమించాల్సి ఉంది. గతంలో ఒక సారి ట్రిబ్యూనల్ దేవాదాయశాఖకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీనిపై కొనుగోలు చేసిన వారు కోర్టును ఆశ్రయించారు. సుమారు పాతికేళ్ళుగా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోవటం లేదు. ప్రభుత్వం స్పందించి ట్రిబ్యునల్‌కు జడ్జిని నియమిస్తే కోట్ల ఆస్తుల పరిరక్షణ సాధ్యమౌతుంది.

వార్త

అందరికీ ఆశయాలుంటాయి. కాని కొందరు మాత్రమే ఆలోచిస్తారు. చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.

-బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ప్రకృతి పగబట్టిందా?


ఈసారి కూడా నైరుతి రుతుపవనాలు దోబూచులాడుతున్నాయి. వచ్చినట్టే వచ్చి రైతన్నకుతీవ్ర నిరాశను మిగులుస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభం కావలిసిన రోహిణికార్తె మృగశిర కార్తెలు దాటిపోయాయి. ఆరుద్ర గడిచిపోతున్నది. అయినా ఇంకా వర్షాల జాడ కన్పించడంలేదు. వాతావరణశాఖ యధాప్రకారం అదిగో ఇదిగో వస్తున్నాయి అంటూ కాలం గడుపుతున్నారు. రోజుకొక మాట మారుస్తూ అన్నదాతలను గందరగోళంలో పడేస్తున్నాయి. ఎందుకోఏమోకానీ ఇటీవల కాలంలో వాతావరణశాఖ అంచనాలు వాస్తవరూపం దాల్చడం లేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలతో అమెరికా లాంటి పాశ్చాత్యదేశాలు ఎన్నో వాతావరణానికి సంబంధించి అంతోఇంతో కచ్చితమైన సమాచారం అందిస్తూ పురోగాభివృద్ధివైపు పరుగులీడుతుంటే భారత్‌లో కాలం చెల్లిన పరికరాలతో చాలీచాలని సిబ్బందితో వాతావరణశాఖ కుదేలవుతున్నదనే ఆరోపణలను కొట్టివేయలేం. బంగాళాఖాతంలో అల్పపీడనమో, మరొకటో ఏర్పడితే తప్పవర్షాలు కురిసే అవకాశం లేకుండాపోతున్నది. ఈసారి కూడా వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ఏంచేయాలో రైతులకు దిక్కుతోచడం లేదు. వాస్తవంగా చూస్తే ఈ ఖరీఫ్‌లో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, మే నెలలోనే వాతావరణ శాస్త్రజ్ఞులు చేసిన ప్రకటనలతో రైతుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి ఎరువులు, విత్తనాలు అన్నీ సమకూర్చుకున్నారు. అదే వాతావరణశాఖ కొద్దిగా ఆలస్యం కావొచ్చన్నారు. ఆ తర్వాత కేరళను తాకాయి, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు ద్వారా తెలుగురాష్ట్రాల్లోకి ప్రవేశిస్తాయని చెప్పారు. ఇప్పుడు కూడా మరో రెండు రోజులు వర్షాలున్నాయంటూ ఎప్పటికప్పుడు చెప్తూనే ఉన్నారు. అయితే అక్కడక్కడ అల్పపీడనమో, రుతుపవనాల పరిస్థితోఏమోకానీ వర్షపు జల్లులు పడుతున్నాయి. వాస్తవంగా చూస్తే హిందూ మహాసముద్రం నుంచి వచ్చే రుతుపవనాలు రెండుపాయాలుగా విడిపోతాయి. అందులో ఒకటి అరేబియా మీదుగా కేరళ, మహారాష్ట్ర ద్వారా భారత్‌లోకి ప్రవేశిస్తాయి. మరో పాయ అండమాన్ దీవుల మీదుగా బంగాళాఖాతం ద్వారా ఈశాన్య భారతంలోకి ప్రవేశిస్తాయి. ఇది ప్రతి యేడాది జరిగే నైరుతి రుతుపవనాల గమనం. అలాగే వాతావరణ శాస్త్రజ్ఞులు కూడా అంచనాలువేశారు. తెలుగు రాష్ట్రాల్లోకి వచ్చిన తర్వాత బలహీనపడినట్లు చెప్తున్నారు. కేరళ, కర్ణాటక ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. రాయలసీమలో కూడా జల్లులు కురిశాయి. తెలంగాణకు సంబంధించినంతవరకు అక్కడక్కడ కురిసిన వర్షాలతో రైతులు లక్షలాది ఎకరాల్లో మెట్టపంటలు విత్తారు. పర్యావరణంలో కాలుష్యం పెరగడం వల్ల రుతుపవనాలు అంచనాల మేరకు కదలడం లేదని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. అయితే బంగాళాఖాతంలో ఏర్పడనున్న ద్రోణుల కారణంగా కదలికలు ఏర్పడవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈ అంచనాలతో రైతుల్లో ఆశలు పుట్టుకువస్తున్నాయి. కారణాలు ఏమైనా వర్షాలు ఆలస్యమయ్యే కొద్దీ రైతుల్లో ఆందోళన అంతకంతకు పెరిగిపోతున్నది. భూగర్భజలాల మట్టం ఏదో కొన్నిప్రాంతాల్లో తప్ప చాలా ప్రాంతాల్లో తగ్గిపోతుండడంతో బోరుబావులు నోరెళ్లబెడుతున్నాయి. వరినార్లు పోసిన రైతులు బోరుబావుల కింద కొద్దోగొప్పో సాగు చేసేందుకు చేస్తున్నప్రయత్నాలు ఫలించడం లేదు. నీటి లభ్యత ఆశించినమేరకు లేకపోవడంతో ఆకాశం వైపు చూస్తున్నారు. అన్నింటికంటే మెట్టపంటల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. రోహిణికార్తె చివరల్లో కురిసిన జల్లులతో దుక్కులు చేసుకొని విత్తిన మెట్టపంటలు కళ్లముందే మాడిపోతున్నాయి. ముఖ్యంగా పత్తి ఈసారి దాదాపు యాభైలక్షల ఎకరాలవరకు విత్తినట్టు అధికార లెక్కలే చెబుతున్నాయి. ఇందులో సగానికిపైగా విత్తనాలు భూమిలోనే మాడిపోయాయి. మరో నాలుగైదు రోజుల్లో వర్షం రాకపోతే మిగిలినవి కూడా మట్టిలో కలిసిపోతాయని రైతులు వాపోతున్నారు. ఇక ప్రాజెక్టుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. దాదాపు అన్ని ప్రాజెక్టుల లోనూ కేవలం డెడ్‌స్టోరేజీ నీరు మాత్రమే ఉంది. కనీసం నార్లు పోసేందుకు కూడా నీరుఇవ్వలేని పరిస్థితి. పాలకులు వ్యవసాయరంగాన్ని పురోగాభివృద్ధివైపు నడిపేందుకు ఎన్నివేల కోట్లు ఖర్చుపెడుతున్నా మరెన్ని పథకాలు ప్రవేశపెడుతున్నా రైతుల బతుకులు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. విత్తే దగ్గర నుంచి విక్రయించే వరకు అన్నీ సమస్యలే. అడుగడుగునా తోటి మానవుడు చేస్తున్న దగాతో రైతులు విలవిల్లాడిపోతున్నారు. ఈ దళారీ వ్యవస్థను రూపుమాపేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దళారీ వ్యవస్థ అంతకంతకు పెరుగుతున్నదే తప్పతగ్గడం లేదనేది జగమెరిగిన సత్యం. దళారీ వ్యాపారంతో కొందరు రాజకీయ నాయకులు పరోక్షంగా సంబంధాలు ఉండడం వల్ల దీనిని పూర్తిగా నియంత్రించలేకపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ప్రకృతి కూడా రైతుల పట్ల పగబట్టి వ్యవహరిస్తున్నదా అనిపిస్తున్నది. ఏదిఏమైనా వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ప్రభుత్వమే యుద్ధప్రాతిపదికపై చర్యలుచేపట్టి అన్నదాతలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. విత్తిన విత్తనాలు వర్షాభావంతో మొలకెత్తకుండా భూమిలోనే కలిసిపోవడంతో రెండోసారి విత్తే రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించాలి. వర్షాలు ఆలస్యమయ్యే కొద్దీ అందుకు అనుగుణంగా ఖరీఫ్ ప్రణాళికల్లో మార్పులు చేసి రైతులకు ఆచరణయోగ్యమైన సలహాలు అందించడమేకాక సకాలంలో సరసమైన ధరలకు ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలి.

రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు. అదృష్టం, మానవ ప్రయత్నం రెండూ కార్యసాధన అనే రథానికి రెండు చక్రాలు.



ఎమర్సన్

హింసకు హేతువు అహంకారం. అహంకారమే స్వపరభేదాలను సృష్టిస్తుంది. ఈ విభేదాలు హింసకు దారితీస్తాయి.



శ్రీ రమణ మహర్షి

# ప్రజావాక్కు



### తెలుగు వెలుగు

పద్దెనిమిదోవ లోక్‌సభలో తెలుగురాష్ట్రమంత్రులు తెలుగులోనే ప్రమాణస్వీకారం చేయడం ఒక శుభ పరిణామం. తెలుగువెలుగు దేశంలో ప్రసరించుటలో ఇది ఒక మొదటి మెట్టు. చాలా మంది సభ్యులు హిందీలో మాతృభాషలో ప్రమాణస్వీకారంచేస్తున్నారు. అలాంటప్పుడుమన తెలుగు రాష్ట్ర మంత్రులు కూడా ఉత్సాహంతో తమ మాతృభాషలో ప్రమాణస్వీకారం చేయడం ఆహ్వానించదగినది. తెలుగు భాషకు ఆదరణ కరువైన ఈ రోజుల్లో కేంద్ర మంత్రులు, సభ్యులు తెలుగులో ప్రమాణ స్వీకారం చేయడం ఒక గొప్పమార్పు. ఇంకా అందరిని ఆశ్చర్య గొలిపే తెలుగు వెలుగు ఏమిటంటే తమిళనాడు సభ్యుడు క్రిష్ణగిరి ఎంపి గోపినాథ్ తెలుగులో ప్రమాణస్వీకారం చేయడం.

-డాక్టర్ జయప్రకాష్‌రెడ్డి, నల్గొండ

### ధరలను తగ్గించండి సారు

**సామాన్యుడి** నడ్డి విరిచే విధంగా ధరలు పెరుగుతున్నాయి. గత కొన్ని వారాలుగా నిత్యావసరాలకు రెక్కలొచ్చాయ్. కందిపప్పు, పెసరపప్పు, నూనె, చింతపండుఎండుమిర్చి అన్ని ధరలు ఆకాశాన్ని అంటాయి. వాటికితోడు కూరగాయల ధరలు కూడా పెరగడం వలన జనం విలవిల లాడుతున్నారు. మరోపక్క ఉల్లి ధర కూడా భారీగా పెరిగింది. టమాటలు కిలో నూరురూపాయలు. కావడంతో ఏంకొనాలో ఏమి తినాలో తెలియకప్రజలు నానాపాట్లు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణం పెరిగిన ధరలను నియంత్రించాలి. సబ్సిడీలో ఉల్లిపాయాలను టమాటలు అందివ్వాలి. రైతులనుండి, పొరుగు రాష్ట్రాల నుండి, కూరగాయలు సరుకును ప్రభుత్వమే కొని ప్రజలకు అందివ్వాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఐకమత్యం

**జీవులలోకెల్లా** అతిచిన్న జీవి చీమ. క్రమశిక్షణకు మారు పేరుగా వరుసగా నడుచుకుంటాయి చీమలు. ఆహారాన్ని పొదుపుచేసి, భద్రపరచి అవసరమైనప్పుడు అన్ని చీమలు కలిసి పంచుకుంటాయి. ఇది వాటిల్లో ఉన్న త్యాగగుణం. వాటికి నేను సంపాదించాననే అహంకారం ఉండదు. ఈ పుట్టనాదనే స్వార్థం ఉండదు. నిత్యం కులమతాలతో, అక్రమ సంపాదనతో, ఈర్ష్య, ద్వేషాలతో రగిలిపోయేవారు. వీటి నుండి నేర్చుకోవాల్సింది ఎంతైనా ఉంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఏకపక్ష నిర్ణయాలు సమంజసం కాదు

**భారతీయ** న్యాయసంహిత, భారతీయ సురక్ష సంహిత లాంటి బిల్లులు తీసుకురావడంలో ఎవరికి ఎటువంటి అనుమానాలు ఇబ్బందులు ఉండనవసరంలేదు. ఏదోనాలుగు మంచి మాటలు వ్యవస్థీకృతంనేరాలు మహిళల హత్యానేరాలు పిల్లలపైన అఘాయిత్యాలు లాంటివి జరిగినప్పుడు తీసుకునే కఠిన శిక్షల విషయంలో ఏమి సందేహంలేదు. అనుమానం లేదు. కానీ సమగ్రమైన చర్చవేయకుండా పబ్లిక్ డొమైన్‌లో సలహాలు స్వీకరించకుండా ఇంత ముఖ్యమైన శాసనాలు ఎలా రూపొందిస్తారు అని ప్రశ్న. అంతేకాదు ఉపా లాంటి కఠిన చట్టాల విషయంలో స్పష్టమైన హామీ బాకీ పడకపోవడం విడ్డూరం. ఎందుకంటే ఈ కఠినమైన చట్టాలవల్ల కేవలం అనుమానంతో మాత్రమే మనుషులను ఏళ్లకుఏళ్ల జైలులో వేస్తే వచ్చేలాభం ఏమిటి. స్వేచ్ఛపైనసంకెళ్లుతప్ప. అసలువిచారణ లేకుండాఎలాజైళ్లలో వేస్తారు.

-భారత అవినాష్, జనగామ

### తెలుగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**దేశ భాషలందు** తెలుగు లెస్స అన్నారు శ్రీకృష్ణదేవరాయులు. గత దశాబ్దకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ఆంగ్ల భాషలో మాట్లాడడం గొప్పగా భావిస్తున్న ఈతరుణంలో తమిళనాడు ఎంపి గోపీనాథ్ లోక్‌సభలో ప్రమాణస్వీకారం తన మాతృభాష తెలుగులో చేయడం హర్షణీయం. ఈ పరిణామం తెలుగు భాషాభిమానులను పులకింపచేసింది. ఇదే స్ఫూర్తిని చట్టసభల్లో జరిగే చర్చల్లోనూ, ప్రశ్నలను లేవనెత్తడంలోనూ చేయాలి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల శాసనసభ సమావేశాలు జరిగేసందర్భంలో సభాపతులు తెలుగుకు ప్రాధాన్యత కల్పించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు కూడా తెలుగు భాషలో ఉండేటట్లు చూడాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

**మన తెలుగుజాతి** గర్వించదగ్గ వ్యక్తి మహానటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజాచైతన్యం కలిగించిన వ్యక్తిశక్తిఎన్టీఆర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా కేంద్రంలో చక్రం తిప్పిన మహామనిషి ఎన్టీఆర్. ఎన్టీఆర్. కేంద్రంలో మోడీ, ఏపిలో చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని గమనించి ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అనర్హుల ఏరివేతే సరైన పరిష్కారం

**గతంలో రేషన్ కార్డు మంజూరు చేసినప్పుడు రూల్స్ సరిగా వర్తింపచేయలేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అనర్హులకు రేషన్ కార్డులు దక్కాయనే ఆరోపణలు వచ్చాయి. దీంతో రేషన్ కార్డుల ఏరివేతకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించిన, రాజకీయ కారణాల వల్ల ముందుకు సాగలేదు. అయితే విమర్శల భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులకు రేషన్ కార్డులను రద్దు చేసే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందా? అనేది అనుమానంగా ఉన్నది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అర్హులకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి రిస్క్ తీసుకోక తప్పని పరిస్థితి ఉంది.**



ఫిరోజ్ ఖాన్

అర్హులందరికీ రేషన్‌కార్డులు, ప్రభుత్వ పథకాలు అందచేస్తామని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అనర్హులకు రేషన్ కార్డులు తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే ఆ ధైర్యం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేయగలదా? అనే అనుమానం వ్యక్తమవుతున్నది. రాష్ట్రంలో ఇప్పటికే 90 లక్షలకుపైగా రేషన్‌కార్డులున్నాయి. మరో 10 నుంచి 15 లక్షల రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. మరో వైపు రేషన్‌కార్డులతో ఆధార్‌కార్డు లింక్ ప్రక్రియ కొనసాగుతున్నది. దీని గడువును కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరు 30 వరకు పొడిగించింది. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటి అమలుకు కసరత్తు ప్రారంభించింది. 2023 డిసెంబరు 28 నుంచి 2024 జనవరి 6వ తేదీవరకు ప్రజాపాలన పేరిట గ్రామ, పట్టణ, వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించి అభయహస్తం పేరిట దరఖాస్తులను స్వీకరించింది. దీంతోపాటు కొత్త రేషన్ కార్డుల కోసం రైతు దరఖాస్తులను తీసుకున్నది. ఇందులో సుమారు పది లక్షల మంది వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మరో ఐదులక్షల దరఖాస్తులను పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో సుమారు 15 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. కొత్త వాటిని జారీ చేస్తే రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటి దాటే అవకాశముంది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలైనా లేదా ఆరోగ్యశ్రీ లాంటి ఏ ఇతర సంక్షేమ పథకాలైనా వాటి ద్వారా లబ్ధిపొందాలంటే రేషన్‌కార్డు తప్పనిసరి. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ ఆహార భద్రతకార్డులు కేవలం రేషన్ కోసమేనని చాలాసార్లు ప్రకటించినా ప్రతి పథకానికి రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకున్నది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబమని నిరూపించేందుకు రేషన్‌కార్డే ప్రధాన కార్డుగా మారింది. ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్న గృహజ్యోతి, మహాలక్ష్మిలోని గ్యాస్‌సిలిండర్ స్కీమ్స్‌కు రేషన్‌కార్డు తప్పనిసరిగా మారింది. ఇందిరమ్మ ఇండ్లు, చేయూత వంటి స్కీమ్స్ ప్రయోజనాలు సైతం రేషన్‌కార్డు ఉంటేనే అందుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరోగ్యశ్రీ వైద్యసేవలు కూడా రేషన్‌కార్డు ఉన్న వారికే అందుతున్నాయి. దీంతోపాటు స్థానికధ్రువీకరణ, ఆదాయ ధ్రువపత్రం మంజూరుకు కూడా అధికారులు రేషన్ కార్డు అడుగుతున్నారు. దీంతో రేషన్‌కార్డు ఎంత ముఖ్యమైందో ప్రజలకు అర్థమైంది. రేషన్‌కార్డుల కోసం అర్హులను గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో కొన్ని మార్గదర్శకాలు విడుదల చేశాయి. అనర్హులు సైతం రేషన్ కార్డు ద్వారా వివిధ ప్రయోజనాలను పొందుతున్నట్లు గురించి, వారి రేషన్ కార్డులను తొలగించేందుకు కసరత్తు సైతం చేశాయి. కరోనా అనంతరం అనర్హులు తమ రేషన్ కార్డులను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వంద చదరపు మీటర్ల కంటే ఎక్కువ నిడివి గల ఇల్లులేదా ఫ్లాట్, కారు లేదా ట్రాక్టర్, గ్రామంలో రూ.2 లక్షలఎక్కువ వార్షికాదాయం, నగరాల్లో రూ. 3లక్షల కంటే ఎక్కువ వార్షికాదాయం గలవారు సంబంధిత తహసీల్దార్‌కు లేదా డిఎస్‌వో ఆఫీసులోగానీ రేషన్ కార్డు సరెండర్ చేయాలని కేంద్రం పేర్కొన్నది. అంతేకాకుండా ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువకాలం పాటు రేషన్ కార్డు ద్వారా ఆహార ధాన్యాలు సేకరించని వారి రేషన్ కార్డులను సైతం రద్దు చేయవచ్చనే ఆలోచన చేసింది. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కోసం గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం 360 డిగ్రీస్





అనే సాఫ్ట్‌వేర్‌ను తయారు చేయించింది. ఎన్ఐసి, ఐటి తదితర శాఖలు సంయుక్తంగా రూపొందించిన ఈ సాఫ్ట్‌వేర్‌లో ఆదాయపు పన్ను చెల్లించేవారు, ఉద్యోగులు, ఇలా పౌరులకు సంబంధించి వివిధ శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని పొందుపరిచింది. దీనిద్వారా కొత్త రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను ఆధార్ నంబర్ల ద్వారా జల్లెడ పట్టింది. ఒక వేళ ఈ సాఫ్ట్‌వేర్‌లో దరఖాస్తుదారుడికి సమాచారం దొరికితే సదరు అప్లికేషన్‌ను తిరస్కరించాలని భావించింది. లేకపోతే సదరు దరఖాస్తును సంబంధిత జిల్లా అధికారులకు పంపేందుకు సిద్ధమైంది. అనర్హులకు చెక్‌పట్టేందుకు ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నట్లు అప్పట్లో పౌరసరఫరాల శాఖ చెప్పింది. అంతేకాకుండా కొత్త నిబంధనలు సైతం అప్పటి ప్రభుత్వం తయారు చేసినట్లు ప్రచారం జరిగింది. దరఖాస్తుదారుడు తెలంగాణకు చెందిన వాడై ఉండాలనీ, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించేవారు, కార్లు, బంగ్లాలు ఉన్నవారు, మూడున్నర ఎకరాల కంటే ఎక్కువ భూమి రైతుబంధు తీసుకుంటున్నవారు రేషన్‌కార్డులకు అనర్హులుగా ప్రకటించాలని గత ప్రభుత్వం భావించినట్లు ప్రచారంజరిగింది. అయితే ఈ 360 డిగ్రీస్ సాఫ్ట్‌వేర్ ఫెయిల్ అయినట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఎంతో మంది అర్హుల దరఖాస్తులు సైతం ఈ సాఫ్ట్‌వేర్ వల్ల రిజెక్ట్ అయ్యాయని విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత బిఆర్‌ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ముందుకు సాగించలేదు. రేషన్ షాపుల్లో సరుకుల కోటా చాలా వరకు మిగిలిపోతుండడంతో గత ప్రభుత్వం పరిస్థితి గురించి ఆరా తీసింది. చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరుకులను చాలా మంది తీసుకోవడం లేదని గుర్తించింది. చాలామంది ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందడానికి మాత్రమే రేషన్ కార్డులను తీసుకున్నారని తేల్చింది. ఈ క్రమంలో ఆదాయపు పన్ను చెల్లించేవారు. కారు కలిగి ఉన్నవారు, ఇలా పలు రకాలుగా వివరాలను ఆయాశాఖల నుంచి సేకరించింది. ఆ సమాచారం ఆధారంగా కొందరి కార్డులను తొలగించింది. ఆ లెక్కన ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే లక్షకుపైగా కార్డులను రద్దు చేశారు. రాష్ట్రవ్యాప్తంగానూ చాలాకార్డులు రద్దయ్యాయి. దీంతో అప్పుడు పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. తాము అర్హులమని అయినా తమ కార్డులను తొలగించామని చాలామంది వాపోయారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 90 లక్షల కార్డుల్లో ఇరవై శాతానికిపైగా అనర్హుల చేతుల్లోనే ఉన్నాయనే చర్చ ఉంది. కార్లు, పెద్దపెద్ద బంగ్లాలు కలిగిఉండి నెలకు లక్షల రూపాయలు అద్దెల రూపంలో తీసుకుంటున్న వారు సైతం రేషన్ కార్డు కలిగి ఉన్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారాలతో కోట్లాది రూపాయలు కూడబెట్టుకున్నవారు సైతం రేషన్‌కార్డు ద్వారా వివిధ సంక్షేమ పథకాలు పొందుతున్నారు. కోట్లాది రూపాయల ఇండ్లలో ఉంటూ గృహజ్యోతి, మహాలక్ష్మి వంటిస్కీమ్స్‌ను యూజ్ చేసుకుంటున్నారు. అదే సమయంలో కాంట్రాక్టు, ప్రైవేట్ ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనల వల్ల రేషన్ కార్డు పొందలేక అనేక రకాల స్కీమ్స్‌కు దూరమవుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు రూపొందించి రేషన్‌కార్డులు మంజూరు చేస్తేనే అర్హులకు లాభం జరిగే అవకాశముంది. ఇందుకోసం ముందుగా బిపిఎల్ ప్రమాణాలను మార్చాల్సిన అవసరముంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో యేడాదికి రూ.లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో యేడాదికి రెండు లక్షల లోపు ఆదాయం ఉన్నవారిని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిగా ప్రభుత్వం గుర్తిస్తున్నది. ఈ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో రూ.నాలుగు లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. ఐదు లక్షలుగా పెంచితే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. యెల్లో ప్లేట్ కార్లను మినహాయించి వైట్ ప్లేట్ కార్లు కలిగిన వారు, నివాస యోగ్యానికి అదనంగా ఉన్న స్థలాల్లో షట్టర్లు, మడిగెలువేసి అద్దెలు పొందుతున్నవారు, రూ.ఏడు లక్షలకుపైగా సంపాదిస్తూ ఐటి కడుతున్నవారు, ప్రభుత్వ ఉద్యోగుల్లోనూ ఏడు లక్షలకుపైగా సంపాదిస్తున్నవారి వద్దరేషన్ కార్డులుంటే వాటిని రద్దుచేసి, అర్హులకు అందిస్తే బాగుంటుంది. గతంలో రేషన్ కార్డు మంజూరు చేసినప్పుడు రూల్స్ సరిగా వర్తింపచేయలేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అనర్హులకు రేషన్ కార్డులు దక్కాయనే ఆరోపణలు వచ్చాయి. దీంతో రేషన్ కార్డుల ఏరివేతకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించిన, రాజకీయ కారణాల వల్ల ముందుకు సాగలేదు. అయితే విమర్శల భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులకు రేషన్ కార్డులను రద్దు చేసే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందా? అనేది అనుమానంగా ఉన్నది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అర్హులకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి రిస్క్ తీసుకోక తప్పని పరిస్థితి ఉంది. ●

# విద్యావ్యవస్థలో సమూల మార్పు అవసరం

చిలగాని జనార్ధన్

విద్యావిధానంలో సమూల మార్పుతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం. పాఠశాల, ఇంటర్, ఉన్నత, సాంకేతిక, ఇలా ఆయా విభాగాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నేటి చదువు సర్టిఫికెట్లకే పరిమితమవుతున్నట్లు స్పష్టమవుతుంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనతోపాటు సత్‌ప్రవర్తన, సామాజిక సేవ, విజ్ఞానం, మానవీయ విలువలు పెరిగేలా విద్యావిధానాన్ని రూపొందించాల్సిన అత్యవసరం ఉంది. పాఠ్యాంశాల్లో చేర్పులు మార్పులు చేయాల్సి ఉంది. ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే తప్ప అభివృద్ధి సాధ్యంకాని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొంత ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తున్నా శరవేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో మొత్తం 41 వేల369 పాఠశాల్లో 10వేల 967 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. మొత్తం విద్యార్థుల్లో సగానికిపైగా ప్రైవేట్ విద్యను బలోపేతం చేయడంతోపాటు సమాంతరంగా ప్రైవేటు దోపిడీని నియంత్రించాలి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మార్పుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టినా కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ లోపించినట్లు కనిపిస్తోంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. ఇవిఎంల ఖాళీలు భర్తీకాకపోవడం, డిఇవోల నామమాత్ర పర్యవేక్షణవల్ల ప్రభుత్వ లక్ష్యంనెరవేరడం లేదు. ఈనెల 1 నుండి 19 వరకు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో నామమాత్ర ప్రవేశాలే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచకపోవడం వల్ల పౌష్టికాహారం అందక విద్యార్థులు చురుకుగా ఉండలేకపోతున్నారు. ఎక్కువ శాతం మంది బాలికలు ఎనిమీయాతో బాధపడుతున్నట్లు వైద్యశాఖ లెక్కలే చెబుతున్నా, నష్ట నివారణ చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో గురుకులాల్లో చదువుతున్న తొమ్మిది లక్షలమంది విద్యార్థులకూ పౌష్టికాహారం అందని పరిస్థితి నెలకొంది. ఆరో తరగతి పిల్లోడికి రోజులో రెండుపూటల భోజనం, ఉదయం అల్పాహారానికి ప్రభుత్వం రూ.31.66 ఖర్చు చేస్తుందంటే ప్రస్తుతం పెరిగిన సరుకుల ధరలవల్ల ఏ మేరకు పౌష్టికాహారం అందుతుందో అర్థమవుతుంది. గురుకులాల్లో ప్రవేశాలకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నా మౌలికసదుపాయాల కల్పనపై దృష్టి సారించడం లేదు సర్కారు. అయితే వేలాదిసంఖ్యలో గురుకులాలు అద్దెభవనంలో సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. మండలానికో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు హామీ ఎలాఉన్నా ప్రస్తుత దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలపై నిర్లక్ష్యం, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు వరంగా మారింది. ప్రచార ఆర్భాటాల్లో ముందంజలో ఉన్నాయి. కలర్‌ఫుల్ బ్రోచర్లతో సిబ్బంది ఇంటింటా ప్రచారం కొనసాగిస్తున్నారు. తల్లిదండ్రులను ప్రలోభాలకు గురి చేస్తూ ప్రవేశాలు చేయిస్తున్నారు. ఇక ఫీజులు రూ.25 వేలనుండి లక్షా 20 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షలకు పైగా విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతుండగా ఇందులో 20లక్షల వరకు మధ్యతరగతి వర్గాల పిల్లలే ఉన్నారు. సగటున యేటాఒక్కో విద్యార్థిపై రూ.45వేలవరకు అప్పులు చేసి మరీ చదివిస్తున్నారంటే పరిస్థితి ఎలా దారుణంగా ఉందో తెలుస్తుంది. పుస్తకాలు, యూనిఫాం, షూస్ పేరుతో ఒక్కో విద్యార్థి నుండి రూ.15వేల వరకు అదనంగా దోపిడీ చేస్తున్నాయి సంస్థలు. కేవలం వీటివల్ల రాష్ట్రవ్యాప్తంగా మధ్య తరగతి తల్లిదండ్రులు రూ.మూడువేలకోట్ల వరకు దోపిడీకి గురవుతున్నట్లు అంచనావేయవచ్చు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో విద్యాదోపిడీ పెరిగిందని చెప్పుకునే ప్రస్తుత కాంగ్రెస్‌ప్రభుత్వం. ఈ విద్యాసంవత్సరానికి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపార కట్టడికి తీసుకున్న చర్యలేవీ లేవనేది దీనిద్వారా స్పష్టమవుతుంది. 6-14 సంవత్సరాల వయసు గల వారి కొరకు 2009లో ఉచిత, నిర్బంధ విద్య చట్టంచేసింది కేంద్రసర్కారు. ఆర్టికల్ 21-ఏ ప్రకారం ప్రతి పిల్లవాడికి ప్రాథమికోన్నతస్థాయి వరకు సంతృప్తికరమైన, సమాన నాణ్యమైనవిద్యను పొందడం వారిహక్కు. ●

# ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి

ఉజ్జిని రత్నాకర్ రావు

దేశవ్యాప్తంగా 60 గనులను కేంద్రం వేలం వేయుచున్న నేపథ్యంలో తెలంగాణలోని 'శ్రావణ పల్లి' గనితోపాటు గతంలో రెండున్నర సంవత్సరాల క్రితంవేలం వేసి ప్రైవేటు వారికి కేటాయించినప్పటికీ వారు ఉత్పత్తి ప్రారంభించనందున వాటిని కూడా సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నది. తెలంగాణ నుంచి రెండవసారి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన జి.కిషన్ రెడ్డి కేంద్ర గనుల శాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, వారి సారధ్యంలోనే హైదరాబాద్‌లో ఈనెల జూన్ 21నుండి గనుల వేలం పాట హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నందు వారు సింగరేణిని కాపాడుకుంటామని గత ఎన్నికల్లో వాగ్దానం చేసిన మేరకు ఈ వేలంలో తెలంగాణలోని 'శ్రావణపల్లి' గని సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఎల్‌జిపి (లిబరలైజేషన్, గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్) విధానాలతో ముందుకు వెళుతున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వారికి అప్పచెప్పడానికే మొగ్గుచూపుతుంది. తమ ప్రభుత్వం వ్యాపారం చేయదని, అందుకే ప్రభుత్వరంగ పరిశ్రమలు ప్రైవేటీకరిస్తామనిప్రధాన మంత్రి నరేంద్రమోడీ 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే స్పష్టమైన ప్రకటన చేశారు. దానికి అనుగుణంగానే ప్రైవేటీకరణ స్పీడును పెంచారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడానికి డిజిన్వెస్ట్‌మెంట్ కొరకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగానే 2015 మార్చి 4, 20 తేదీలలో పార్లమెంటు ఉభయ సభల్లో బొగ్గుగనుల నిబంధనల ప్రత్యేకచట్టం 2015 ఆమోదించారు. ప్రభుత్వ బొగ్గు పరిశ్రమకు రక్షణగా ఉన్న బొగ్గు గనుల జాతీయికరణ చట్టం 1973ను 2018 జనవరి 18న రద్దు చేశారు. కమర్షియల్ మైనింగ్ ప్రాతిపదికన బొగ్గు గనులను కేటాయించడానికి వేలంపాటను ప్రారంభించినారు. దీనితో ప్రభుత్వ బొగ్గు పరిశ్రమ భవిష్యత్తుపై ఆందోళనలు ఎక్కువైనవి. ఈ నేపథ్యంలో సంస్కరణలను మరింత స్పీడ్‌గా అమలు చేపడుతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మల సీతారామన్ బాధ్యతలు చేపడుతూ ప్రకటించారు. అందుకు వారు ఎంచుకున్నది, గత సంవత్సరం పాటుగా వాయిదా పడుతూ వస్తున్న బొగ్గు గనులను వేలం ద్వారా ప్రైవేట్ వారికి అప్పచెప్పాలని నిర్ణయించినారు. 1889లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన



సంస్థ. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రధాన భాగస్వామ్యమైన సంస్థ. పాలకులు అనుసరిస్తున్న విధానాలకు గతంలో నష్టాలకు గురవుతూ బిఐఎఫ్‌ఆర్ (బోర్డు ఆఫ్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ రీ కన్‌స్ట్రక్షన్) పరిధి నుండి కాపాడుకున్నారు. 1998-1999 నుండి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించుతూ లాభాలను సాధించుతున్నారు. సింగరేణిలో కేంద్రం వాటా 49శాతం ఉండగా, 51 శాతం వాటాలు రాష్ట్ర ప్రభుత్వం కలిగిఉన్నది. సింగరేణి పరిధిలో 17ఓపెన్‌కాస్ట్, 27అండర్ గ్రౌండ్ గనులలో బొగ్గు వెలికి తీయడం జరుగుతున్నది. మొదట్లో సింగరేణి వ్యాప్తంగా ఒక లక్ష 16వేలకుపైగా కార్మికులు విధులు నిర్వర్తించేవారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్థిక సంస్కరణలు రావడం, మిషన్ మైనింగ్ యాంత్రీకరణ లాంటి సంస్కరణలు రావడంతో ప్రస్తుతం 42 వేల మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. గనులలో బొగ్గు నిల్వలు తగ్గిపోతూ 10-15 సంవత్సరాలలో మూతపడే పరిస్థితి దాపురించబోతున్నది. ఈ పది సంవత్సరాల కాలంలో ఒక కొత్త బొగ్గు బావిని తొవ్వలేదు. హైదరాబాద్ కేంద్రంగా దేశవ్యాప్తంగా ఉన్న 60బ్లాక్‌ల వేలం జరుగుతుంది. అందులో సింగరేణి గనుల మధ్యలో ఉన్న 'శ్రావణపల్లి' బ్లాక్ (శ్రీరాంపూర్, మందమర్రి) కూడా ఉంది. ఈబ్లాక్‌లో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు గతంలోనే సింగరేణి నిర్వహించిన అన్వేషణలో తేలింది. అయితే సింగరేణి తాజా వేలంపాటలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుంది. సింగరేణి ప్రాంతంలో కొత్తగా మూడు బ్లాకులలో బొగ్గు నిల్వలు ఉన్నాయని స్వయంగా సింగరేణి అన్వేషించి గుర్తించింది. అయితే రెండున్నర ఏళ్లక్రితం తెలంగాణలోని రెండు బ్లాకులను కేంద్రప్రభుత్వం వేలం వేసిన సందర్భంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం వేలానికి దూరంగా ఉండిపోవాలనే నిర్ణయం మేరకు వేలంలో పాల్గొనలేదు. దాంతో సత్తుపల్లి బ్లాక్-3, కోయగూడెం బ్లాక్-3 (ఇల్లందు) గనులను సింగిల్ బిడర్లుగా ప్రైవేట్ సంస్థలు దక్కించుకున్నాయి. అయితే అవి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించలేకపోయాయి. బొగ్గును వెలికితీసే సాధన సంపత్తి ఆసంస్థలకు లేకపోవడమే ఈపరిస్థితికి కారణమని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ రెండు బ్లాకులను తమకు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్నికోరింది. వేలంలో దక్కించుకున్న సంస్థలకు విధించిన షరతులన్నీ తాము నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నామని కూడా చెప్పింది. కేంద్రం నుంచి స్పందన రాలేదు. సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు గని వేలం వేస్తే ఊరుకోమని రాష్ట్రం తరపున పోరాడి తీరుతామని, రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులన్నింటిని సింగరేణికి కేటాయించాలని కేంద్ర మంత్రిని రాష్ట్రం ప్రభుత్వం కోరింది. ●

# నీట్ లీకులపై తొలి అరెస్టులు




## బీహార్‌లో ఇద్దరిని అరెస్టుచేసిన సిబిఐ

**న్యూఢిల్లీ,జూన్ 27:** నీట్ యుజి పేపర్ లీక్‌కేసుకు సంబంధించి కేసునమోదుచేసిన సిబిఐ మొట్టమొదటి అరెస్టుచేసింది. బీహార్ రాజధాని పాట్నానుంచి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుంది. మనీష్‌కుమార్, అశుతోష్ లుగా వీరిని గుర్తించారు. మనీష్‌కుమార్ తన కారులో విద్యార్థులను తీసుకెళ్లి ఒకఖాళీ స్కూలులో దించేవాడని, కనీసం రెండు డజన్లమంది విద్యార్థులకు లీక్ అయిన పేపర్ ఇచ్చి వాటి జవాబులు పత్రాలు కూడా ఇచ్చి రాయించారని, అలాగే రెండో వ్యక్తి అశుతోష్ తన నివాసంలో విద్యార్థులకు వసతిని కల్పించారని అన్నారు. వీరిద్దరిని ముందు ప్రశ్నించేందుకు పిలిపించిన సిబిఐ విచారణ తర్వాత వారినిఅరెస్టుచేసింది.

లీకేజి కేసులో సిబిఐ ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసింది. మొదటి ఎఫ్ఐఆర్ ఆదివారం నమోదుచేసిన సిబిఐ తర్వాత విద్యాశాఖ దర్యాప్తును సిబిఐకి అప్పగిస్తున్నట్లు ప్రకటించడంతోమరికొన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసింది. సిబిఐ అరెస్టులకు ముందు బీహార్‌పోలీసులు కొంతమందిని అనుమానితులుగా అదుపులోకి తీసుకున్నారు. బీహార్, మహారాష్ట్ర, ఢిల్లీల్లో ఈ అరెస్టులుచేసారు. పరీక్షలకు ఒకరోజు ముందే తమకు ప్రశ్నాపత్రం జవాబులు అందాయని ఒక అభ్యర్థి చెప్పడంతో మొత్తం అందరినీ అదుపులోకి తీసుకున్నారు.

సుమారు 24 లక్షలమంది విద్యార్థులు నీట్ యుజి 2024 పరీక్షకు హాజరయ్యారు. అండర్ గ్రాడ్యుయేట్ వైద్యవిద్యకోర్సులకు గతమేనెల ఐదవ తేదీ పరీక్షనిర్వహించింది. ఫలితాలు ఈనెల 4వ తేదీనే విడుదలచేసింది. షెడ్యూలుకు పదిరోజులముందే విడుదలయింది. అయితే ప్రశ్నాపత్రం లీకులపైనా, 1500 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడంపైనా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. వివిధకోర్టుల్లో కేసులు కూడా దాఖలయ్యాయి. సుప్రీంకోర్టులో దాఖలుచేసిన కేసులో ఎన్టీయేకు చురకలు కూడా పడ్డాయి.

రానురాను ఈ నీట్ లీకేజి రాజకీయ నినాదంగా మారిపోయింది. నీట్ లీకేజికి సంబంధించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం నిష్పాక్షిక విచారణకు కట్టుబడి ఉందని, నిందితులపై కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నదని వెల్లడించారు. పేపర్ లీకుల్లో ఇటీవలికాలంలో అనేక అవక తవకలు బయటకు వచ్చాయి. పరీక్షలప్రక్రియను మరింత కట్టుదిట్టంచేసేందుకు ప్రభుత్వం మళ్లీ తాజా ప్రణాళికలు చేపట్టింది. నీట్ వివాదంపైనే విపక్ష ఇండియా కూటమి ఇపుడిపుడే పార్లమెంటు సమావేశాల్లో అధికారపక్షాన్ని ఇరుకున పెట్టేందుకు అస్త్రశస్త్రాలు సిద్ధంచేసింది.




సిబిఐ, ఇడి దుర్వినియోగం పట్ల నిరసనగా పార్లమెంటు భవనం వద్ద ప్రదర్శన జరిపిన విపక్షాలు

# దేశవ్యాప్తంగా బుల్లెట్ రైళ్లు..



**న్యూఢిల్లీ, జూన్ 27:** దేశవ్యాప్తంగా బుల్లెట్ రైళ్లను విస్తరించేలా మోడీ సర్కారు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.దేశంలో అత్యున్నత స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు పార్లమెంట్ ఉభయ సభ లను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రస్తావించారు. 'నా ప్రభుత్వం అధ్యయనం చేపట్టనుంది. తూర్పు, దక్షిణ ఉత్తర ప్రాంతాల్లో ఇవి జరగనున్నాయి' అని పేర్కొన్నారు. సరికొత్త భారత్ ముఖ చిత్రాన్ని అత్యాధునిక మౌలిక సదుపాయాలు మార్చేస్తాయిని తెలిపారు. ఇప్పటికే మొదలైన అహ్మదాబాద్ – ముంబయి హై స్పీడ్ రైలు వ్యవస్థ పనులు చాలా వేగంగా జరుగుతున్నా యని పేర్కొన్నారు. దాదాపు 508 కిలోమీటర్ల పొడవుతో నిర్మిస్తున్న ఈ కారిడార్ దేశంలోనే మొదటిది.

సాధారణంగా బెల్లెట్ రైళ్లు గంటకు 320 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఈ లెక్కన రెండు నగరాల మధ్య ప్రయాణం కేవలం 2గం. 7 నిమిషాల్లో ఇది పూర్తి చేస్తుంది. ఈ క్రమంలో సూరత్, వడో దరలో దీనికి స్టాప్‌లు ఉన్నాయి.ది నేషనల్ హై స్పీడ్‌రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈప్రాజెక్టును నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టులో తొలి ఫేజ్‌లో సూరత్ – బిల్మోర మధ్య నిర్మాణాన్ని ఆగస్టు 2026నాటికి పూర్తి చేయనున్నారు. తొలిదశలో ఆరు రైళ్లను జపాన్ నుంచి కొనుగోలు చేస్తారు.

ఈ మొత్తం ప్రాజెక్టు ఉన్న మార్గంలో విక్రోలీ వద్ద 21 కిలోమీటర్ల మేర హై స్పీడ్ రైలు మార్గం భూగర్భ సొరంగంలోనే ఉంటుంది. ఇందులో ఏడు కిలోమీటర్ల మార్గం సముద్ర గర్భంలో సాగుతుంది. పర్వతాలను తొలుచుకుంటూ అయిదు కిలోమీటర్ల సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. గుజరాత్‌లో ఎనిమిది, మహారాష్ట్రలో నాలుగుచొప్పున మొత్తం 12 రైల్వే స్టేషన్లు రానున్నాయి. బాంద్రాకుర్లా కాంప్లెక్సు వద్ద దాదాపు 10 అంతస్తుల లోతైన నిర్మాణం ఒకటి రానుంది. థాణే – వాపీ మధ్య ఎత్తయిన కారిడార్ పనులూ వేగంగా సాగుతున్నాయి.

## ప్రశ్నపత్రాల లీకేజి నిందితులపై కఠిన చర్యలు

### ఆరు నెలల్లోగా చట్టం: బీహార్ డిప్యూటి సిఎం

**పాట్నా, జూన్ 27:** నీట్ ప్రశ్నాపత్రం లీక్‌పై బీహార్ డిప్యూటీ సిఎం సామ్రాట్ చౌధరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై కఠిన చర్యలు చేపడతామని, దీనిపై తాము కఠిన చట్టం తీసుకొస్తామని, భారత ప్రభుత్వం కూడా చట్టంలో ఓ నిబంధన తీసుకొచ్చిందని చెప్పారు. ప్రశ్నాపత్రాల లీకేజ్ బాధ్యులకు పదేళ్ల శిక్ష, జరిమానా విధిస్తారని తెలిపారు. దీనిపై తాము కూడా తదుపరి శాసనసభా సమావేశాల్లో చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడించారు. నిందితులపై కఠిన చర్యలు చేపట్టడం, వేగంగా దర్యాప్తు నిర్వహణతో పాటు నిందితులను మూడు నుంచి ఆరునెలల్లోనే శిక్షించేలా చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు. ఇక నీట్ యూజీ పేపర్ లీక్ కేసుకు సంబంధించి సిబిఐ గురువారం బీహార్‌లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసింది. పాట్నా నుంచి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుంది. అరెస్టయిన నిందితులను మనీష్ ప్రకాష్, అశుతోష్‌గా గుర్తించారు.

# బీహార్‌లో కూలిన మరో బ్రిడ్జి

- వారం వ్యవధిలో నాలుగో ఘటన..
- వంతెనల పటిష్టతపై సర్వత్రా అనుమానాలు



**పాట్నా, జూన్ 27:** బిజెపి, జెడియూ కూటమి పాలనలోని బీహార్ రాష్ట్రంలో వరుసగా వంతెనలు కూలిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే మూడు బ్రిడ్జిలు కుప్పకూలగా తాజాగా మరో వంతెన కూలిపోయింది. ఈ వంతెన బహదూర్‌గంజ్, దిఘల్‌బ్యాంక్ బ్లాక్‌లను కలుపుతుంది. ప్రస్తుతం ఈ వంతెన కూలిపోవడంతో రెండు పట్టణాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ప్రస్తుతం కంకై నదిలో నీటిమట్టం పెరిగినట్లు పేర్కొన్నారు. నీటి ప్రవాహం ఉధృతి కారణంగా వంతెన మధ్యలో ఉన్న పలు స్తంభాలు సుమారు ఒకటిన్నర అడుగుల మేర మునిగిపోయాయని వివరించారు. కాగా, వారం వ్యవధిలోనే బీహార్ రాష్ట్రంలో వంతెనలు కూలిపోవడం వరుసగా ఇది నాలుగో ఘటన. అరారియా జిల్లాలోని పరారియా గ్రామంలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయిన విషయం తెలిసిందే. రూ.12 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఈ వంతెనలో అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని ఇంకా చేపట్టలేదు. దీంతో ఈ వంతెనపై ప్రజా రవాణాకు ఇంకా అనుమతి ఇవ్వలేదు. బక్రా నదిపై కుర్సా కంటా, స్కిటీ ప్రాంతాలను కలుపుతూ ఈ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జి కూలడానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఆ తర్వాత సివాన్ జిల్లాలో చిన్నపాటి వంతెన ఒకటి కుప్పకూలింది. దారౌందా, మహారాజా గంజ్ బ్లాక్స్‌లోని రెండు గ్రామాలను కలుపుతూ కెనాల్‌పై కట్టిన ఈ బ్రిడ్జ్ చాలా ఏళ్ల క్రితం నాటిదని, కెనాల్‌లోని నీటి ప్రవాహధాటికి పిల్లర్లు దెబ్బతిని వంతెన కూలిందని జిల్లా కలెక్టర్ ముకుల్ కుమార్ గుప్తా తెలిపారు.

ఆతర్వాతిరోజు తూర్పు చంపారన్‌లో నిర్మాణంలో ఉన్న 16 మీటర్ల వంతెన కుప్పకూలింది. మోతిహారి బ్లాక్‌లో ఘోరసహన్‌లో జరిగిన ఈ ఘటనలో ఎలాంటి ముప్పు వాటిల్లలేదని జిల్లా అధికారులు వెల్లడించారు. అమ్వా అనే గ్రామానికి ఇతర ప్రాంతాలకు కలుపుతూ కెనాల్‌పై ఈ బ్రిడ్జిని రూరల్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నది. మోతీహరిలో రూ.1.5 కోట్లతో 40 అడుగుల విస్తీర్ణంలో వంతెన నిర్మిస్తున్నారు. ఇది అర్ధరాత్రి ఒక్కసారిగా కూలిపోయింది. సిమెంటు, ఇసుక తగిన పాళ్లలో సరిపోకపోవడం, కాస్టింగ్ కోసం ఏర్పాటు చేసిన సెంట్రింగ్ పైపు బలహీనంగా ఉండటంతో బ్రిడ్జి కూలిపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వరుసగా వంతెనలు కూలిపోతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నదులు, కాలువలపై నిర్మించిన వంతెలన పటిష్టతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పబ్లిక్ వర్క్సులో నాణ్యతా లోపాలు, అక్రమాల వల్లే ఈ ఘటనలు జరుగుతున్నాయని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. వరుస ప్రమాదాలతో అధికారులు కూడా ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ప్రమాదవశాత్తు కూలిపోయాయా? లేక ఎవరైనా కావాలనే కూల్చివేస్తున్నారా? అనే కోణంలో దర్యాప్తు చేపడుతున్నారు.

# కస్టడీలో.. మేకప్ వేసుకొన్న పవిత్రాగౌడ



**న్యూఢిల్లీ, జూన్ 27 :** హత్యకేసులో అరెస్టయిన కన్నడ నటి పవిత్రా గౌడ పోలీసు కస్టడీలో మేకప్ వేసుకోవడం వివాదానికి దారి తీసింది. దీంతో పోలీసులకు నోటీసులు జారీ అయ్యాయి. కన్నడ నటుడు దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో అరెస్టయిన నటి పవిత్రా గౌడ ప్రవర్తన నివ్వెరపరుస్తోంది. పోలీసు కస్టడీలో ఆమె మేకప్ వేసుకుని, లిప్‌స్టిక్ రాసుకుని కన్పించిన దృశ్యాలు దుమారం రేపాయి. దీంతో పోలీసులు చర్యలు చేపట్టారు. రేణుకాస్వామి హత్యకేసులో విచారణ నిమిత్తం జూన్ 15న పవిత్రా గౌడను పోలీసులు బెంగళూరులోని ఆమె నివాసానికి తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆమె ముఖానికి మేకప్ వేసుకుని, లిప్‌స్టిక్ రాసుకుంది. లోపలికి మామూలుగా వెళ్లిన ఆమె .. ఆతర్వాత పోలీసు సిబ్బందితో కలిసి ఇంటి నుంచి వస్తుండగా మేకప్‌తో నవ్వుతూ కన్పించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ హత్యపై ఆమె ముఖంలో ఎలాంటి పశ్చాత్తాపం కన్పించకపోవడంతో పవిత్రపై నెట్టింట ఆగ్రహం వ్యక్తం మైంది. పోలీసులతీరును కూడా కొందరు నెటిజన్లు తప్పు పట్టారు.ఈ క్రమంలోనే చర్యలు చేపట్టిన డిసిపి మహిళా ఎస్సైకి నోటీసులు జారీ చేశారు. 'పవిత్రా గౌడతో పాటు వెళ్లిన మహిళా ఎస్సై నటి ప్రవర్తనను గమనించి అడ్డుకోవాల్సింది నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గానూ ఆ పోలీసు అధికారిణికి నోటీసులు జారీ చేసి వివరణ అడిగాం' అనిడిసిపి వెల్లడించారు. మరోవైపు జైల్లో పవిత్రను ఆమె తల్లి, కుమార్తెను కలిశారు. ఆ సమయంలో నటి కన్నీళ్లు పెట్టుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. తన అభిమాన నటుడు దర్శన్ వ్యక్తిగత జీవితంలో పవిత్ర గౌడ్ చిచ్చుపెడుతోందంటూ ఆయన అభిమాని రేణుకాస్వామి సోషల్ మీడియా అసభ్యకర పోస్టు పెట్టాడు. ఈ క్రమంలోనే అతడు హత్యకు గురికావడం సంచలనం రేపింది.

ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం 17 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో పవిత్రాగౌడను ఏ1, దర్శన్‌ను ఏ2గా పేర్కొన్నారు. వీరిపై త్వరలో ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నారు. హత్యకు ముందు అతడిని చిత్రహింసలకు గురిచేసినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. మరోవైపు, హత్య అనంతరం మృతదేహాన్ని ఎవరికంటా పడకుండా మాయం చేసేందుకు దర్శన్ మరో నిందితుడికి రూ. 30 లక్షలు ముట్టజెప్పినట్లు దర్శన్ విచారణలో అంగీకరించినట్లు సమాచారం.



## ప్రజా ఉద్యమంతో దిగివచ్చిన కెన్యా అధ్యక్షుడు

**నైరోబి, జూన్ 27:** సంస్కరణల పేరుతో పన్నుల భారం మోపడంపై ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలపడంతో కెన్యా అధ్యక్షుడు విలియం రూటో ఒక మెట్టు దిగి వచ్చారు. ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైన ద్రవ్య బిల్లుపై సంతకం చేయబోనని ప్రకటించారు. ఉద్యమకారులతో చర్చలకు సిద్ధమని తెలిపారు. దేశ రాజధాని నైరోబిలో నిరసన కారులు చేపట్టిన ప్రదర్శన హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. పార్లమెంటు ప్రాంగణంలోకి ఉద్యమకారులు దూసుకెళ్లి విధ్వంసం సృష్టించారు. ఓ భవనానికి నిప్పంటించారు. ఈ సందర్భంగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన వారి సంఖ్య 23కు పెరిగినట్లు మానవ హక్కు కమిషన్ తెలిపింది. పాత్రికేయులు సహా 300 మంది వరకు గాయపడ్డారని, 50 మంది అరెస్టు అయ్యారని వెల్లడించింది. రెండో రోజు కూడా ప్రజలు ఆందోళనలకు దిగవచ్చనే అంచనాతో అధికారులు నైరోబి వీధుల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శునకం కోసం సాయం చేయాలన్న రతన్ టాటా



**ముంబయి, జూన్ 27:** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచ బిలియనీర్లలో ఆయ నొకరు. గొప్ప మనసున్న టాటా ఎంతో మందికి సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన ముంబయి వాసులను సాయం చేయమని కోరారు. జంతువుల కోసం నిర్మించిన ఆసుపత్రిలో ఆనారోగ్యంతో బాధపడుతున్న ఓ శునకాన్ని కాపాడమంటూ ఆయన తాజాగా సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. .రతన్ టాటాకు జంతువులంటే ఎంత ప్రేమో మనకందరికీ సుపరిచితమే. జంతువుల కోసం ఓ ఆస్పత్రిని కూడా నిర్మించారు.

అయితే ఆనారోగ్యంతో బాధపడుతున్న ఏడు నెలల వీది శునకానికి సిబ్బంది ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. అయినా దాని ఆరోగ్యం మెరుగు పడుతున్నట్లు తేలింది. ఆ మూగజీవి పరిస్థితిపై టాటా ఆందోళన వ్యక్తం చేశారు. దాన్ని కాపాడేందుకు సాయం చేయాలని ఇన్‌స్ట్రాగ్రామ్ వేదికగా ముంబయివాసులను కోరారు. 'ఏడు నెలల శునకం మా ఆస్పత్రిలో చేరింది. అది ఎనిమియాతో బాధ పడుతోంది. ఆ మూగజీవాన్ని కాపాడేందుకు మా సిబ్బంది ఎంతో శ్రమిస్తోంది. కానీ చికిత్స కోసం శునకాన్ని దాత రక్తం అవసరమైంది. ముంబయివాసులారా దయచేసి సాయం చేయండి. మీ వద్ద పూర్తి ఆరోగ్యంతో ఉన్న శునకం నుంచి రక్తాన్ని దానం చేయండి. మీరు సాయం చేస్తారని ఆశిస్తున్నా' అని రతన్ టాటా కోరారు.

బాధిత శునకం ఫొటోను షేర్ చేసిన ఆయన దాతకు ఉండాల్సిన అర్హతలను తెలిపారు. ఆయన పెట్టిన పోస్టుపై నెటిజన్లు స్పందిస్తూ 'నిత్యం బిజీగా ఉండే టాటా ఓ వీధి శునకం కోసం ఇంతలా ఆలోచించడం నిజంగా గొప్ప విషయం' అని ఒకరు. దాన్ని కాపాడేందుకు ముంబయి తప్పకుండా సాయం చేస్తుంది. మీ మంచి మనసుకు నా సెల్యూట్' అని మరొకరు.. 'ఈ రోజు మాకు మంచి పాఠాన్ని నేర్పించారు, మూగ జీవాలను కాపాడేందుకు మీరు చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తినిస్తోంది' అని కామెంట్లు గుప్పించారు.

# మార్కుల గణనపై ఎన్‌టిఎకు సుప్రీం కోర్టు నోటీసులు!

**న్యూఢిల్లీ, జూన్ 27:** నీట్ – యూఐజీ 2024లో అవకతమకలపై దాఖలైన పిటిషన్లకు నేడు సుప్రీం కోర్టు స్పందించింది. ఎన్‌టిఎకు నోటీసులు జారీ చేసింది. జులై 8వ తేదీలోగా దీనికి తగిన సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. నీట్ –యూజీ 2024పై వచ్చిన మిగిలిన పిటిషన్లతో కలిపి అదేరోజు విచారణచేపడతామని పేర్కొంది. నీట్ – యుజీ 2024 మార్కుల గణనలలో ఇష్టారీతిన వ్యహరించా లంటూ పిటిషన్‌ను ఓ లెర్నింగ్ యాప్ దాఖలుచేసింది. మెడికల్ పరీక్షకు హాజరైన చాలా మంది ఓఎంఆర్ షీట్లను పొందలేదని పేర్కొంది. దీనిపై నేడు జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీ బెంచ్ నేడు వాదనలను వినింది. 'ఓఎంఆర్ షీట్లు ఇవ్వడానికి ఏమైనా టైమ్‌లైన్‌ను మీరు పెట్టుకొన్నారేమో తెలియజేయండి. దీనిపై ఎన్‌టిఎను స్పందించనీయండి' అని బెంచ్ పేర్కొంది. సంబంధిత పార్టీలు ఈ అంశంపై జులై 8వ తేదీలోగా వివరణలు పంపాలని ఆదేశించింది. అదే సమయంలో కోచింగ్ సెంటర్లు పిటిషన్లు దాఖలు చేయడాన్ని కూడా న్యాయ స్థానం ప్రశ్నించింది. 'ఇది కోచింగ్ సెంటర్లవైపు నుంచి వచ్చిన 32వ పిటిషన్. ఇందులో మీ ప్రాథమిక హక్కులకు ఏం ఉల్లంఘన జరిగింది? ఈ అంశంలో వారు పోషించడానికి ఏపాత్ర కనిపించడంలేదు. చెప్పిన సేవలు అందించ డంతోనే వారిపాత్ర ముగుస్తుంది. కేంద్రం చేయాల్సిన పనులను వారు చూడాల్సిన అవసరం లేదు' అని పేర్కొంది.

## పాక్ ఎన్నికలపై దర్యాప్తునకు
# అమెరికా ప్రతినిధుల సభ తీర్మానం



**వాషింగ్టన్, జూన్ 27:** పాకిస్థాన్‌లో జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ అమెరికా ప్రతినిధుల సభ తీర్మానం చేసింది. దీన్ని రెండు ప్రధాన పార్టీలు దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించాయి. పాక్‌లో ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలనకు పిలుపునిస్తూ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీవ్ర ఆర్థిక సంక్షోభం, భద్రతా సవాళ్ల మధ్య జీవిస్తున్న పాక్ ప్రజల హక్కుల పరిరక్షణ చాలా కీలకమని తీర్మానం పేర్కొంది. నిష్పక్షపాత ఎన్నికలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో అక్కడి ప్రజలకు అమెరికా అండగా ఉంటుందని తెలిపింది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సామాన్యుల మెరుగైన భవిష్యత్తు కోసం అవినీతిని అరికడుతూ చట్టబద్ధమైన పాలన అందించాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది. పాక్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియల్లో భాగస్వామ్యం కాకుండా ప్రజలను బెదరించడం, హింసకు పాల్పడడం, నిర్బంధించడం, ఇంటర్నెట్‌పై ఆంక్షల వంటి చర్యలను తీర్మానం ద్వారా అమెరికా తీవ్రంగా ఖండించింది.

అమెరికా తీర్మానంపై పాక్ విదేశాంగ శాఖ స్పందించింది. తమ దేశ రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన లేకుండా చేసిన చర్యగా అభివర్ణించింది. ఇరుదేశాల మధ్య సత్సంధాలు కొనసాగుతున్న తరుణంలో ఇలాంటి తీర్మానం రావడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. రాజ్యాంగ విలువలు, మానవ హక్కులు, చట్టబద్ధ పాలనకు పాక్ కట్టుబడి ఉందని చెప్పుకొచ్చింది.

ఈ యేడాది ఫిబ్రవరిలో పాక్ సార్వత్రిక ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగినట్లు అక్కడి ప్రధాన రాజకీయ పార్టీలే ఆరోపించాయి. ఇంటర్నెట్‌పై ఆంక్షలు, రిగ్గింగ్, హింసాత్మక చర్యలు వంటి ఘటనలు నమోదయ్యాయి. నిర్బంధంలో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్, ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్–ఇ–ఇన్సాఫ్.. ఎన్నికల ఫలితాలను వ్యతిరేకించాయి. ఆయన పార్టీ మద్దతుగా నిలిచిన స్వతంత్ర అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందారు. కానీ, నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్–నవాజ్, బిలావల్ భుట్టో జర్దారీ ఆధ్వర్యంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. షెహబాజ్ షరీఫ్ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

## ఆస్ట్రేలియా చేరుకున్న అసాంజె

**కాన్‌బెర్రా, జూన్ 27:** వికిలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజె ఎట్టకేలకు తన సొంత దేశం ఆస్ట్రేలియాకుచేరుకున్నారు. బ్రిటన్ నుంచి అమెరికా అధీనంలోని ఉత్తర మారియానా ద్వీపానికి చేరుకున్న ఆయన అక్కడి ఫెడరల్ కోర్టులో హాజరయ్యారు. అమెరికా సైనిక రహస్యాలను బహిరంగ పరిచిన కేసులో నేరాన్ని అంగీకరించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా సాగుతున్న కేసుకు అనూహ్య ముగింపు లభించింది. దీంతో 52 ఏళ్ల అసాంజెకు ఊరట లభించింది. స్వదేశానికి వెళ్లేందుకు అమెరికా అంగీకరించడంతో ఆయన ఆస్ట్రేలియా చేరుకున్నారు. కాన్‌బెర్రా విమానాశ్రయంలో ఆయనకు తండ్రి జాన్ షిప్టన్ స్వాగతం పలికారు. అసాంజె భార్య ఆయనతోనే బ్రిటన్ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీపై రాష్ట్రపతి మౌనం

## ఎంపి చంద్రశేఖర్ ఆజాద్



**న్యూఢిల్లీ, జూన్ 27:** రాష్ట్రపతి ప్రసంగంలో ఎమర్జెన్సీ గురించిన ప్రస్తావన తీసుకురావడం మంచి దేకానీ దేశంలో ఇవాళ నెలకొన్న అప్రకటిత ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించలేదని ఆజాద్ సమాజ్ పార్టీ ఎంపి చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. మనం ప్రాథమిక అంశాల గురించి మాట్లాడనప్పుడు పురోగతి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నదని, ఉపాధి అవకాశాలు లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

వెనుకబడిన కులాలు, దళితుల అణచివేత వంటి వెన్నో సమస్యలున్నాయని వీటిపై రాష్ట్రపతి మాట్లాడతారని తాము భావించాని వాటి ప్రస్తావన లేదని అన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలన్నింటిపై తాము మాట్లాడతామని, ప్రజల ముందు చర్చిస్తామని చంద్రశేఖర్ ఆజాద్ చెప్పారు.

# సీమాంధ్రలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించండి!

## - రైల్వేకు ప్రయాణికుల వినతి

**గుంతకల్లు రైల్వే, జూన్ 27 ప్రభాతవార్త:** ప్రాణాంతక కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో సీమాంధ్రలో రద్దు చేసిన పాసింజర్ రైలు సర్వీసులను తక్షణం పునరుద్దరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. రాజధానిగా అమరావతినే కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున తమ తమ అవసరాల నిమిత్తం అమరావతికి రాకపోకలు సాగించేందుకు వీలుగా సీమాంధ్ర మధ్య రద్దు చేసిన (కొత్తగా రైలు సర్వీసులను ప్రవేశ పెట్టకపోయినా) కనీసం పాత రైళ్లను పునరుద్దరించానలి ప్రయాణికులు కోరుతున్నారు. కోవిడ్-19కి ముందు సీమాంధ్ర మీదుగా బెంగళూరు కంటోన్‌మెంట్- విజయవాడ- బెంగుళూరు కంటోన్‌మెంట్‌ల మధ్య తిరిగే నెంబర్ 56503/04 డైలీ పాసింజర్ రైలు సర్వీసులతో పాటు, కాకినాడ టౌన్-రాయచూర్-కాకినాడ టౌన్‌ల మధ్య తిరిగిన నెంబర్ 07245/46 ట్రైవీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, కాకినాడ టౌన్-కర్నూలు సిటీ-కాకినాడ టౌన్‌ల మధ్య తిరిగిన నెంబర్ 07237/38 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లు ప్రజలు, ముఖ్యంగా సీమాంధ్రలో అత్యంత వెనుకబడిన ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల ప్రజలు విజయవాడ వెళ్లి వచ్చేందుకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేది. అయితే రైల్వే శాఖ కోవిడ్-19 నేపథ్యంలో జాతీయ స్థాయిలో రైళ్ల అన్నింటిని రద్దు చేయడంతో ఈ రైళ్లు కూడా రద్దు చేశారు. రద్దు చేసిన రైళ్లను దశల వారీగా పునరుద్దరించిన, ప్రజలకు రాజధాని వెళ్లి వచ్చేందుకు అనుకూలంగా ఉండే ఈ రైలు సర్వీసులను పునసరుద్ధరించక పోవడం శోచనీయం దీంతో సామాన్య, మ ధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ అయిదు సంవత్సరాల కాలంలో గుంటూరు-గుంతకల్లు, బెంగుళూరు-గుంతకల్లు మధ్య డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాలు కూడా దాదాపుగా పూర్తి అయ్యాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం, కొత్తగా ఎన్నికైన సీమాంధ్ర ఎంపిలు, ఎమ్మెల్యేలు కొత్త రైళ్ల సాధన కోసం కంటే కూడా, ఇప్పటికే రద్దు చేసిన పాత రైళ్ల పునరుద్దరణపై దృష్టి సారించి ఈ రైలు సర్వీసులను పునరుద్దరించేందుకు కృషి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



రామోజీరావు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి లోకేష్

# తెలుగుభాషకు పట్టాభిషేకం చేసిన రామోజీరావు

## - మంత్రి లోకేష్ నివాళి

**అమరావతి, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** జీవితంలో ఏదైనా సాధించాలని అనుకునే వారికి రామోజీరావు జీవితాన్ని మించిన పాఠ్యాంశం ఏ బిజినెస్ స్కూల్‌లోనూ, ఏ యూనివర్సిటీలోనూ దొరకదని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రమయేవ జయతే అనే పదానికి పర్యాయపదం , ,విశ్వసనీయతకు విశ్వరూపం రామోజీరావు అని అన్నారు. ఎదిగేకొద్ది ఒదిగి ఉండటం అనే పదానికి మానవరూపం కల్పిస్తే అది రామోజీరావు అన్నారు. సంపూర్ణ మానవుడికి ఉండాల్సిన విశిష్ట లక్షణాలు అనేకం రామోజీరావులో ఉన్నాయన్నారు. ఒకపుడు మీడియాలో ఏదైనా వార్త వస్తే నిజం అనుకునే వాళ్లు.. ఇపుడు నిజమా? అనుకుంటునానరని అన్నారు. ఇలాంటి రోజుల్లోకూడా ఒక వార్త వచ్చిందంటే అది నిజమే అని జనం నమ్ముతున్నారంటే అది రామోజీరావుకు ఉన్న క్రెడిబిలిటీ అన్నారు. ఈ ప్రపంచంలో డబ్బుంటే దేనినైనా కొనుక్కోవచ్చని, ఒక్క క్రెడిబిలిటీని తప్ప అని అన్నారు. అది అమెజాన్‌లోన ఆర్డర్ ఇస్తే దొరికే వస్తువు కాదన్నారు. విశ్వసనీయత అనేది ఒక్కో ఇటుక పేర్చినిర్మించుకునే సౌధం లాంటిదని, కాలం దానికి ప్రతి రోజు అనేక పరీక్షలు పెడుతుందన్నారు. వాటిని తట్టుకుని క్రెడిబిలిటీని కాపాడుకోవటం ఒక పెద్ద ఛాలెంజ్ అని అన్నారు. రామోజీరావు తన 62 ఏళ్ల వ్యాపార సామ్రాజ్యంలో వెనకేసుకుంది ఏదైనా ఉంది అంటే అది విశ్వసనీయతే అని, దానిని మించిన సంపద లేదన్నారు.

# మున్సిపల్ కార్మికులను సొంత పనులకు వాడుకుంటున్న నేతలు

## - ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ చైర్మన్ల ఇండ్ల వద్ద పనిచేస్తున్న కార్మికులు

## -22 మంది కార్మికులను తక్షణమే కాల్‌ఫర్ చేయాలని మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ఆదేశం

**జగ్గయ్యపేట, జూన్ 27, ప్రభాతవార్త :** ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో జీతాలు పొందుతూ విధులు నిర్వర్తించే అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడులతో మున్సిపల్ కార్మికులను నేతల ఇండ్ల వద్ద వారి సొంత పనులు చేసుకునేందుకు వినియోగిస్తున్నారని వారి వివరాలు వెల్లడించాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గరం గరంగా చర్చ జరిగింది. దీంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండూరి దుర్గాప్రసాద్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆదేశంతో 22 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎవరి వద్ద పనులు చేస్తున్నారో తెలియజేస్తూ వారి జాబితాను కౌన్సిల్‌లో ప్రకటించటంతో ప్రకంపనలు పుట్టాయి. వివరాల్లోకి వెళితే ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గురువారం ఏర్పాటుచేసిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశానికి చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. మూడో దఫా ఎంఎల్‌ఏగా గెలుపొందిన టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మున్సిపల్ కౌన్సిల్ ఎక్స్-అఫీషియో సభ్యునిగా బాధ్యతలు స్వీకరిస్తూ రికార్డుల్లో సంతకాలుచేశారు. అనంతరం కొద్ది సేపటికే ఆయన విజయవాడ వెళ్ళిపోయారు. తదనంతరం కొనసాగిన కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల ఆరోపణల పర్వం పతాకస్థాయికి చేరుకుంది. పట్టణంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో లోపాలు ఉన్నాయని, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా శానిటరీ అధికారి కొండూరి దుర్గాప్రసాద్ సరిగా స్పందించటంలేదని వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కొలగాని రాము, గింజుపల్లి వెంకట్రామయ్య, కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, వెంకట్, వట్టెం మనోహర్, కంచేటి గీత, పి రోశయ్య ధ్వజమెత్తారు. అలాగే ఇంజనీరింగ్‌శాఖ అధికారులు కూడా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండి పడ్డారు. ఈక్రమంలో ఇటీవల టిడిపిలో చేరిన కౌన్సిలర్ నూకల సాంబశివరావు (సాంబ) మున్సిపల్ కార్మికులు నాయకుల ఇండ్లవద్ద చాకిరీ చేయటం దారుణమని వారి వివరాలు వెల్లడించాలని పట్టుబట్టారు. రెండు పార్టీల కౌన్సిలర్లు కూడా ఇందుకు మద్దతు తెలిపారు. అప్పటికే ప్రతి సమావేశంలో తమపై కౌన్సిలర్లు మండిపడుతున్నారని వాపోతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల ఒత్తిడి, పైరవీలు లేకుంటే తాము పనులను నిర్భయంగా చేయగలమని అన్నారు. సరిగా పనిచేయని వారిని మందలించినా, చర్య తీసుకుందామన్నా వారు వెంటనే నేతలతో ఫోన్లు చేయిస్తున్నారని ఈపద్ధతి మారితే బాగుంటుందని అన్నారు. అలాగే 22 మంది కార్మికులు మస్తర్ లో (హాజరుపట్టీ)లో సంతకాలు చేసి నేతల ఇండ్ల వద్దకు వెళ్ళి వారి సొంత పనులు చేస్తు న్నారంటూ వారి జాబితాను చైర్మన్ రాఘ వేంద్రకు సమ ర్పించారు. చైర్మన్ ఈ వివరాలను వారి పేర్లతో ఎక్కడెక్కడ పనులు చేస్తున్నారో వెల్లడించాలని దుర్గాప్రసాద్‌ను ఆదేశించారు.

దీంతో మాజీ ఎంఎల్ఏ వద్ద దాదాపు 12 మంది, ప్రస్తుత ఎంఎల్ఏ వద్ద 6గురు, మాజీ మున్సిపల్ చైర్మన్ల వద్ద, ప్రస్తుత ఒక వైస్‌చైర్మన్ వద్ద ఎవరెవరు పనులు చేస్తున్నారో పేర్లతో సహా ప్రకటించారు.

టిడిపి, వైఎస్ఆర్‌సిపి ఇరుపక్షాల నేతలు అధికార దుర్వినియోగాన్ని కొనసాగిస్తున్న వైనంపై కౌన్సిలర్లు మింగలేని, కక్కలేని పరిస్థితితో నీళ్ళు నమిలారు.



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సిబ్బంది బాధ్యతారాహిత్యంపై పాలక, ప్రతిపక్ష సభ్యులు, చైర్మన్ రంగాపురం రాఘవేంద్రల వాగ్వాదం

# డాక్టర్ నీలం విజయ్‌కుమార్ మృతికి సంతాపం

## - సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**అనంతపురం, జూన్ 27 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంలో నేత్ర వైద్యులు డాక్టర్ నీలం విజయ్‌కుమార్ మృతిపట్ల సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు కె.రామకృష్ణ నేడొక ప్రకటన విడుదల చేశారు. కమ్యునిస్టు పార్టీ అగ్రనాయకులు నీలం రాజశేఖర్‌రెడ్డి పెద్దకుమారుడైన డాక్టర్ నీలం విజయ్‌కుమార్ మరణం బాధాకరం. అనంతపురంలో నేత్రవైద్యులుగా ఉంటూ సిపిఐ పార్టీకి ఎంతో సహకరించారు. సామాన్య ప్రజలకు ఎన్నో సేవలందించారు. డాక్టర్ విజయ్‌కుమార్ హైదరాబాద్‌లో నీనలం రాజశేఖర్‌రెడ్డి రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు సహాయ సహకారాలందించడమేకాక, రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. పలు మార్లు క మ్యునిస్టు పార్టీ నిర్వహించిన వైద్య శిభిరంలో డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొని వైద్య సేవలందించారు. గత వారం రోజుల క్రితం ఆయనకు యాక్సిడెంట్‌కాగా, ఆసుపత్రిలో చికిత్స పొందారు. డాక్టర్ విజయ్‌కుమార్ నేడు అనంతపురంలో మరణించారు. డాక్టర్ నీలం విజయ్‌కుమార్ మరణం పట్ల భారత కమ్యునిస్టు పార్టీ తరపున ప్రగాఢ సంతాపాన్ని ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.



డాక్టర్ నీలం విజయ్‌కుమార్ (ఫైల్‌ఫోటో)



# వేదోక్తంగా దక్షిణామూర్తికి పూజలు

## - దుర్గమ్మ సేవలో నూతన కలెక్టర్

**ఇంద్రకీలాద్రి, జూన్ 27, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో కొలువైయున్న శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల ఆలయంలో వేంచేసియున్న శ్రీ దక్షిణా మూర్తి స్వామివార్లకు గురువారం సందర్భంగా వేదోక్తంగా పూజాదికాలను అర్చకులు నిర్వహించారు. శ్రీసూక్తం, పురుషసూక్తం, నమకం, చమకం, రుద్రం తదితర మంత్ర పఠనం చేసి, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

## కర్ణాటక మాజీ సిఎం యెడియూరప్పపై సిఐడి ఛార్జిషీట్

**బెంగళూరు, జూన్ 27:** పోక్సో కేసులో కర్ణాటక మాజీ సీఎం యెడియూరప్ప మరో ముగ్గురిపై సిఐడి ఛార్జిషీటు దాఖలుచేసింది. 17 ఏళ్ల యువతిపట్ల మాజీ సీఎం బిజెపి నాయకుడు అనుచితంగా ప్రవర్తించారన్న ఫిర్యాదులు ఆయనపై నమోదయ్యాయి. బాలిక తల్లి ఆయన ఇంటికి వెళ్లి మాజీ సీఎం సహాయం కోరేందుకు వెళ్లినసమయంలోనే ఆమె కుమార్తె అయిన 17 ఏళ్ల బాలికపట్ల అనుచితంగా ప్రవర్తించారన్న ఫిర్యాదు నమోదయింది. 2015లో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి ఆనాడే ఆమె తల్లి ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసారు.

# ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ పదవి కాలం మరో ఆరునెలల పొడిగింపు

## - కేంద్ర కేబినేట్ సెక్రటరీ రాజీవ్ గౌబ వర్చువల్‌గా నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న నీరబ్

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్‌కుమార్ ప్రసాద్ సర్వీసు(పదవికాలం) మరో ఆరునెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.నూతనంగా కూటమి ప్రభుత్వం కొలువైన నేపథ్యంలో అప్పటికి సీఎస్‌గా ఉన్న జవహర్‌రెడ్డి శెలవుపై వెళ్ళడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను నియమించింది. నీరబ్‌కుమార్ ప్రసాద్ పదవి కాలం వాస్తవానికి ఈ నెలాఖరుకు ముగుస్తుంది.ఈ క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు నీరబ్ పదవి కాలాన్ని పెంచాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాసారు.ఇందుకు కేంద్రం అనుమతించింది,దీంతో నీరబ్‌కుమార్ సర్వీసును జూలై1 నుంచి డిసెంబర్31వరకు పొడిగిస్తూ డీఓపీటీ ఉత్తర్వులు జారీ చేసింది.దాంతో ఆయననే ఈ నెలాఖరు తరువాత సీఎస్‌గా కొనసాగుతారు.సీఎస్‌గా నీరబ్ బాధ్యతలు స్వీకరించిన తరువాత పాలనా యంత్రాంగంలో పలు మార్పులు జరిగాయి.వివిధ శాఖ అధికారుల బదిలీ,సాధారణ పరిపాలనా విభాగం(జీఏడీ) అప్పగింత వంటి కార్యక్రమాలు జరిగాయి.పలు అంశాలపై కీలక సమీక్షలు నిర్వహించారు.గతంలో నీరబ్‌కుమార్ ప్రభుత్వంలోని పలుశాఖల్లో వివిధ హోదాలో బాధ్యతలను నిర్వహించారు.ఇక గురువారం కేంద్ర కేబినేట్ సెక్రటరీ రాజీవ్ గౌబ వర్చువల్‌గా నిర్వహించిన సమీక్షా సమావేశంలో నీరబ్‌కుమార్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాజీవ్ గౌబ జల్‌శక్తి అభియాన్ పథకం అమలు తీరును సమీక్షించారు." నారీ సే జల్‌శక్తి" థీమ్‌తో అమలు పరుస్తున్న క్రమంలో స్వయం సహాయక బృందాల మహిళలకు నీటి వనరుల సంరక్షణ, నిల్వ,వాటిని వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వర్షపు నీటి నిల్వలను పెంపొందించుకోవడం, అందుబాటులో జలవనరులను సమర్దవంతంగా పరిరక్షించడం ద్వారా జలవనరులను పెంపొందించు కోవాలన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న జలవనరులు,నిల్వలు తదితరంశాలను నీరబ్ కేంద్రకేబినేట్ సెక్రటరీకి వివరించారు.రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ది శాఖ స్పెషల్ సీఎస్ అనిల్‌కుమార్ సింఘాల్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ది శాఖా మంత్రిశాఖ కమీషనర్ బాబు.ఏ తదితరులు పాల్గొన్నారు.

# ద్రోణి ప్రభావంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

## - రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాధ్

**అమరావతి, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ద్రోణి ప్రభావంతో శుక్రవారం రాష్ట్రంలోని పలుజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ కారణంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ పట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. కాగా శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు, కాకినాడ,కోనసమీ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉరుములతో కూడిన వర్షం పడేటపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయకూలీలు, పశు-గొర్రెల కాపరులు, చెట్లు, స్తంభాలు,

టవర్స్ క్రింద బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. గురువారం రాత్రి 8 గంటలకు శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో 79 మిమీ, విజయనగరం జిల్లా పూసపాటిరేగలో 77.7 మిమీ, శ్రీకాకుళం జిల్లా నందిగంలో 65 మి.మీ, అల్లూరి జిల్లా అరకులో 55 మిమీ , విజయనగరం నెల్లిమర్లలో 51 మి.మీ చొప్పున వర్షపాతం నమోదైందని తెలిపారు. దాదాపు 88 ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడినట్టు వివరించారు.

# ఆప్రాన్ దాటి నీళ్లు పడకుండా ప్రవాహవేగ నియంత్రణ

## రూర్కీలో మోడల్ స్టడీస్‌కు వెళ్లిన నీటిపారుదల అధికారులు, ప్రొఫెసర్లు

## కాళేశ్వరం పునరుద్ధరణ కోసం 14 మంది బృందం స్టడీ టూర్

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** ఆప్రాన్ దాటి నీళ్లు పడకుండా ప్రవాహవేగం నియంత్రణ చేసుకొంటేనే మేడిగడ్డ అన్నారం బ్యారేజి అస్తిత్వానికి ప్రమాదం వాటిల్లదని రూర్కీ ఐఐటి మోడిగడ్డ మోడల్ స్టడీస్ అభిప్రాయపడింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణ కోసం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, ఐఐటి ప్రొఫెసర్లతో కూడిన 14 మంది బృందం గురువారం రూర్కీలో మోడల్ స్టడీస్ చేశారు. తెలంగాణ నీటి పారుదల ఇంజి నీర్ ఇన్ చీఫ్ జి అనిల్‌కుమార్, ఆపరేషన్ అండ్ మేంటనెన్స్ బి.నాగేందర్ రావు నాయకత్వంలో సివిల్ ఇంజనీర్ ప్రొఫెస్లు జులిఫకర్ అహ్మద్, ప్రొ. పి కేశర్మ, రిటైర్డు రిసెర్చ్ ఆఫీసర్ ఎసి పాండే,ఎం, అజయ్ (ఎ ట్ ద . ా న ్ , ఎకెనింగ్‌లతోపాటు కాళేశ్వరం సిఇ కె.సుధాకర్‌రెడ్డి, సిడివో మోహన్ కుమార్, రామరాజు, సిఆర్ పూనంచంద్ సంజయ్ సుమన్, కృష్ణవంశీలు వెళ్లారు. మేడిగడ్డ అన్నారం ప్రాజెక్టుల డిజైన్ రూర్కీ ఐఐటికి అందించారు. మేడిగడ్డ కుంగిపియర్స్ అన్నారం సిపేజిపై ఇన్వెస్టిగేషన్ డిజైన్ పునరుద్దరణపై అవసరమైన చేపట్టాల్సిన చర్యలు రక్షణ కోసం తీసుకోవాల్సిన డిజైన్లు వీరికి మోడల్‌సడ్డీస్‌లో నిపుణులు తొలిరోజు వివరించారు. నిర్వహణ సమయంలో మోడలన స్టడీస్‌కు తర్వాత బ్యారేజి నిర్వహణకు సమన్వయం లేకపోవడంతోనే సమస్యలు ఉత్పన్నమైనాయని బ్యారేజి నిర్వహణ వరద పూర్తిస్థాయివచ్చినపునడు గేట్లు ఎత్తగా నీటి త్వరణం అధికంగా ఉండి ఆప్రానన దాటినీళ్ళు పడుతు న్నాయని దీనిని నియంత్రణచేయకపోతే సమస్యలు వస్తాయని ఉన్నతస్థాయి ఇంజనీర్లకు రూర్కీలోని నిపుణులు వివరించినట్లు స్టడీటూర్‌లో పాల్గొన్న ఇంజనీర్లు తెలిపారు.మోడల్ స్టడీస్ ఫలితాలు రాకుండానే డిజైన్ తయారు చేయడం గోదావరి పై నిర్మించిన ఇలాంటి బ్యారేజిలకు మోడల్ స్టడీస్‌కు సం బంధించిన పూర్తి ఫలితాలు పరిశీలించక పోవడంతో ఎనర్జీ డిస్‌పేషన్ అరెంజ్ మెంట్స్ లోపభూయిష్టంగా ఉందని పేర్కొన్నట్లు స్టడీటూర్‌లో ఉన్న వారు తెలిపారు. నీటి మట్టంఎక్కువగా ఉన్నప్పుడు వేగాన్ని తగ్గించడానికి బ్యారేజి దిగువన సిల్లింగ్‌బేసిన్ పొడవు, వెడల్పు మోడల్ స్టడీస్ ద్వారా డిజైన్ చేయాల్సిన ఉంటుదని ఇంజనీరింగ్ వర్గాలుతెలిపాయి. మోడల్ స్టడీస్ త్రీడి మోడల్ స్టడీస్ చేసినప్పుడు అత్యధికంగా ఉందని రూర్కీ నిపుణులుతెఇపారు. బ్యారేజిలో గరిష్ఠ వేగనం 3.6మీటర్/ సెకను నమోదైందని త్రిడి మోడల్‌లో స్టడీచేస్తే రెండితలు ఉందని డ్యాంసేఫ్టీకి ఇది అంత మంచిది కాదనే అభిప్రాయపడ్డట్లు స్టడీటూర్‌లోని ఇంజనీరు తెలిపారు.



రూర్కీ ఐఐటిలో మేడిగడ్డ బ్యారేజి మోడల్ స్టడీస్‌ను పరిశీలిస్తున్న నీటిపారుదల అధికారులు జి.అనీల్‌కుమార్, సిఇ సుధాకర్‌రెడ్డి ప్రొఫెసర్లు, ఇతర అధికారులు

# వరద ముప్పు నివారణకు కార్యాచరణ ప్రణాళికే కీలకం

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 27, ప్రభాతవార్త:** వరద ముప్పుతో భయం లేదనే భరోసాను ప్రజల్లో కల్పించేలా యాక్షన్‌ప్లాన్‌తో జిల్లా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గోదావరి వరదలపై సంసిద్దత - సహాయక చర్యలపై గురువారం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, రహదారులు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్ పాల్గొన్నారు. సమావేశంలో డిప్యూటి సీఎం మాట్లాడుతు జిల్లాకు యువ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఉన్న అధికారులు ఉన్నారని, వీరంతా సమన్వయంతో పనిచేస్తే వరదల ముప్పును దీటుగా ఎదుర్కోవచ్చున్నారు. వరదల ముంపుతో ప్రజలు ఇబ్బంది పడకుండా సరైన యాక్షన్ ప్లాన్‌తో సన్నద్ధమవ్వాలని, ప్లానింగ్ లేక గతంలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కావొద్దన్నారు. అవసరమైన ఆధునిక యంత్రపరికరాలను సమకూర్చు కోవాలన్నారు. వరదలను ఎదుర్కోడానికి అవసరమైన నిధులను అందుబాటులో ఉంచుతామన్నారు. అధికారుల నుంచి పారదర్శకత, ప్రజల పట్ల జవాబుదారి తనాన్ని ఆశిస్తున్నామన్నారు. ఏకపక్షంగా వ్యవహరించకుండా అధికారుల సూచనలను వినడంలో తమకు ఎటువంటి బేషజాలు లేవన్నారు. సమస్యలపై చూపే శ్రద్ధ ఫలితాల్లో కనిపిస్తుందని, ప్రజా సమస్యలపై అధికారులు కమిట్‌మెంట్‌తో వ్యవహరించాల న్నారు. వరదల్లో ప్రాణనష్టం జరుగకుండా అధికారులు సీరియస్‌గా వ్యవహరించాల న్నారు. వరదల నిర్వహణ చర్యలు ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించేలా ఉండాలన్నారు. ఫామాయిల్ సాగు విస్తీర్ణం పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతు కమ్యూనికేషన్ వ్యవస్థ విస్తరించని కాలంలోనే వరద ముంపు ప్రాంతాల్లో పనిచేసిన అనుభవమున్న అధికారులు జిల్లాలో ఉన్నారని, వరద ముంపు ప్రాంతాలు ఆంధ్రాకు వెళ్లాయని అయినా అప్రమత్తంగా ఉండాలన్నారు. గోదావరి ముంపును నివారించడంలో షట్టర్ల కీలకమని వాటిని మెరుగుపరచుకొని, కెపాసిటి ఉన్న మోటార్లను సమకూర్చుకుంటే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చునన్నారు. ఎగువ ప్రాంతాల్లో వరదల రాకను దృష్టిలో ఉంచుకొని పరిస్థితులకు అనుగుణంగా తక్షణ నిర్ణయాలకు సన్నద్దంగా ఉండాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు వరదల్లో ప్రాణనష్టం, ఆస్తి నష్టం చోటు చేసుకోకుండా అధికారులు సమర్థవంతంగా వ్యవహరించాలన్నారు. విపత్తులను ఎదుర్కోవడంలో సామర్థ్యం కనిపిస్తుందన్నారు. రోడ్ల మధ్య గ్యాప్‌లనుగుర్తించాలన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతు వరదల సమయంలో అధికారులు సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రోడ్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అవసరమైతే ఎస్‌జీఎఫ్ నిధులను వినియోగించుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచుల పదవీ కాలం ముగిసినందున ప్రత్యేకాధికారులు చైతన్యవంతంగా వ్యవహరిస్తు, అందుబాటులో ఉండాలన్నారు. వైద్యసిబ్బంది పరిస్థితులకు సన్నద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్‌లు పాల్గొన్నారు.





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

7 | 28 జూన్ 2024 | శుక్రవారం


# కౌలు కార్డు ఆవశ్యకతను రైతులకు వివరించాలి



**రౌతులపూడి,జూన్ 27( ప్రభాతవార్త):** పంట భూమిని కౌలు చేసే ప్రతి రైతుకు కౌలు కార్డు ఆవశ్యకతను వివరించాలని వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు అన్నారు. గురువారం తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ సిహెచ్ విద్యా పతి అధ్యక్షతన కౌలు కార్డు జారీపై వీఆర్వోలు, గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ విద్యాపతి మాట్లాడుతూ కౌలు కార్డు యొక్క ఉపయోగాలు, ఆవశ్యకతపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఏవో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పొందే భూ యజమానికి రెండున్నర ఎకరాలు తగ్గకుండా ఉండి వాటిలో ఎకరం కౌలు రైతు సాగు చేస్తే ఈ పథకానికి అర్హులన్నారు. అంతే కాకుండా కరువు, తుఫాను పరిస్థితిలో పంట నష్టం లబ్ధి చేకూరాలన్నా, ఇతర ప్రభుత్వ రాయితీలు లబ్ధి పొందాలంటే రైతులు తప్పకుండా కౌలు కార్డులు చేయించుకోవాలన్నారు. ఈ సమాచారాన్ని గ్రామాల్లో రైతులకు తెలియజేయాలని తాసిల్దారు, ఏవో సంయుక్తంగా సిబ్బందికివివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ పి వి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ బీచ్ సమీపంలో
## రూ 1.66 లక్షల మద్యం ధ్వంసం

**కాకినాడ రూరల్,జూన్ 27(ప్రభాతవార్త):** రూరల్ మండలం సూర్యారావుపేట బీచ్ సమీపంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా సుమారు కోటి 66 లక్షల విలువ చేసే మద్యం సీసాలను కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,సెబ్ ఏ ఎస్పి శ్రీ లక్ష్మి పర్యవేక్షణలో ధ్వంసం చేశారు. కాకినాడ జిల్లాలో 2024 ఎన్నికల సమయంలో స్వాధీన పరుచుకున్న అక్రమ మద్యాన్ని, గత రెండు సంవత్సరాల కాలంలో సెబ్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ లో 1406 కేసులకు సంబంధించిన ఐడిపిఎల్ ,డి పి ఎల్ ,ఎన్డిపిఎల్ స్వాధీనం చేసుకున్న 94737 మద్యం సీసాలు, 12532.45 లీటర్ల నాటు సారాను రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సెబ్ సూపరిండెంట్ జె. రవికుమార్, అసిస్టెంట్ సూపరిండెంట్ ఏ. శ్రీరంగం , కాకినాడ జిల్లాకు చెందిన సెబ్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# జులై 1న ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ

## జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

**కాకినాడ బ్యూరో, జూన్ 27 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జూలై 1న ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీకి పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి.. జిల్లా గ్రామీణ అభివృద్ధి(డీఆర్డీఏ), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధికారులతో సమావేశం నిర్వహించారు. జూలై నెలలో చేపట్టబోయే ఎన్టీఆర్ భరోసా ఫించను పంపిణీ ప్రణాళిక, చంద్రన్న బీమా క్లెయిమ్స్ పరిష్కారం, స్త్రీ నిధి, ఉన్నతి, సున్నా వడ్డీ కింద మంజూరు చేసిన రుణాలు వివరాలు, స్వయం సహాయక సంఘాలు, సభ్యులకు స్వయం ఉపాధి నిమిత్తం కల్పిస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్లను రానున్న జూలై నెల నుంచి ఎన్టీఆర్ భరోసా పేరుతో పంపిణీ చేపట్టనున్నదన్నారు. జూన్ నెలలో సామాజిక భద్రత పింఛన్ల కింద జిల్లాలో 2,79,805 మందికి రూ. 82.90 కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జూలై నెలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్టీఆర్ భరోసా పేరుతో 17 రకాల పింఛన్లు జిల్లాలో 2,79,319 మందికి రూ188.40 కోట్ల పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి మూడు వేలు, నూతనంగా పెంచిన ఫించన్ సొమ్ము నాలుగు వేలుతో కలిపి మొత్తం రూ. 7వేలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జూలై 1న గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో ఫించన్ సొమ్ము సకాలంలో పంపిణీ చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందుకు కిందిస్థాయి సిబ్బందికి స్పష్టమైన సూచనలు తెలియజేసి, సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో 39,532 స్వయం సహాయక సంఘాల్లో 4.08 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని ఆయన తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంజూరు చేసే స్త్రీనిధి, ఉన్నతి, సున్నా వడ్డీ కింద మంజూరు చేసే రుణాలు, రికవరీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు స్వయం ఉపాధి మార్గాలపై స్వయం సహాయక సంఘాల మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీరమణి, పట్టణ ప్రజలకు నిర్మూలన సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ప్రియంవద, డీపీఎంలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమరావతి సీఎస్ కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరాబ్ కుమార్ ప్రసాద్.. జూలై 1న నిర్వహించే ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి హాజరైయ్యారు.



# పట్టణ సమస్యలు పరిష్కారానికి కృషి

## ఎంఎల్ఏ ఆనందరావు

## పవన్ కల్యాణ్ కి పదవి సంతోషం... ఎంఎల్సీ కుడుపూడి

**అమలాపురం,జూన్27,ప్రభాతవార్త**

అమలాపురం పట్టణంలో ట్రాఫిక్, మంచినీటి సమస్యలు పరిష్కారాని కి కృషి చేస్తానని ఇందుకు తగిన చర్యలు వెంటనే తీసుకుంటామని ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర మణి అద్యక్షతన జరిగింది. సాదారణ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం తొలిసారిగా జరిగిన మున్సిపల్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే అనందరావును ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు,మున్సిపల్ చైర్మన్ నాగేంద్ర మణి,తెలుగుదేశం, జనసేన, వైసీపీ కౌన్సిలర్లు,అధికారులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడు తూ పట్టణంలో అబివృద్ధి కార్యక్రమాలు అమలుతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయం పక్కన వున్న షాప్ ను టైమ్ బాండ్ పూర్తి కాకుండా ఖాళీ చేస్తే మున్సిపాలిటీ కి నష్టం అది చేయవద్దని పూర్తి సమాచారం తనకు అందజేయా లని ఎమ్మెల్యే సూచించారు.రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాతృ మూర్తి కౌన్సిలర్ వాసంశెట్టి కృష్ణ కుమారి తొలి సారిగా దేశం,జనసేన కౌన్సిలర్ల సరసన ఆసీనులైయ్యారు. కౌన్సిలర్ గా వైఎస్సార్ సీపీ నుండి గెలిచిన ఆమె ఆపార్టీకి గతంలో రాజీనామా చేసారు.అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఎంఎల్సీ కుడుపూడి సూర్య న్నారాయణ పొగడ్తలతో ముంచెత్తారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి కావడం చాలా శుభ పరిణామం అని ఇది చాలా ఆనందించ దగ్గ అంశంగా ఆయన పేర్కొన్నారు.వైఎస్సార్ సీపీ కి చెందిన ఎంఎల్సీ కుడుపూడి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పట్ల చేసిన వాఖ్యలు ప్రత్యేకతను సంతరించుకుంది.అలాగే రైల్వే కౌంటర్ పై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటని ఎమ్మెల్సీ సూర్య నారాయణ ప్రశ్నించారు.కోనసీమ వాసులకు ఎంతో అత్యవసరమైన రైల్వే కౌంటర్ మళ్ళీ రావాలని, అందుకు ఎమ్మెల్యే అనందరావు సహకారం అందించాలని అన్నారు. మంత్రి గా విశ్వరూప్ పట్టణానికి చాలా చేయాల్సి ఉండగా చేసింది గోరంతని ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను విమర్శించారు. వీధి దీపాలు వెలగడం లేదని కాటన్ పార్క్ అడవి గా మారి పోయిందని మున్సిపల్ అదికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ బొర్రా చిట్టిబాబు కోరారు.అవుట్ సోర్సింగ్లో 76 మంది ఉద్యోగుల రెన్యూవల్ విషయం పై కౌన్సిల్ లో చర్చించకుండా ఆమోదించడం ఎంత వరకు సమంజసం అని ప్రతిపక్ష టిడిపి,జనసేన కౌన్సిలర్లు నిలదీశారు.కమీషనర్ మనోహర్ అబివృద్ధి కా?ర్యక్రమాలను సమావేశంలో మాట్లాడారు.



# ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

## -జనసేనపార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్



**గండేపల్లి జూన్ 27 (ప్రభాతవార్త):** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ స్వగృహంలో కిర్లంపూడి మండల ఎంపిడిఓ రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ ఎంపీడీవో తో మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.

# దేశ సమగ్రాభివృద్ధి విద్యతోనే సాధ్యం..

## జిల్లా విద్యాశాఖాధికారిణి కమలకుమారి..

## అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో 'నేను బడికి పోతా', 'విద్యాప్రవేశ' కార్యక్రమాలు..



**అంబాజీపేట,జూన్ 27, ప్రభాతవార్త..**

దేశ సమగ్రాభివృద్ధి విద్యతోనే సాధ్యమని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాయని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారిణి ఎం.కమలకుమారి అన్నారు.అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏంఈఓ-1 కె. వెంకటేశ్వరరావు అధ్యక్షతన నేను బడికి పోతా,విద్యాప్రవేశ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ కమలకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలకు వచ్చే కోరికను కల్పించాల్సిన భాద్యత ఉపాధ్యాయులదేనని, దానికి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ నెల 6 నుండి జూలై 12 వరకు నెలరోజుల పాటు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి బయట తిరుగుతున్న 6 నుండి 14 ఏళ్ళ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి చైర్మన్ గా ఆయా గ్రామాల పరిధిలోని పంచాయితీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్స్, సోషల్ వెల్ఫేర్ కమిటీ, పేరెంట్స్ కమిటీ, ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు టీంగా ఏర్పడి బయట తిరుగుతున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రుల సహకారంతో బడిలో చేర్పించాలన్నారు. బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించి బడి బయట పిల్లలు లేని గ్రామాలుగా ప్రకటించుకోవాలన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్టూడెంట్ కిట్స్ తో పాటు విద్యా ప్రోత్సాహాల గురించి పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. కమిటీలు బాధ్యతగా వ్యవహరించి, ప్రతీ గృహాన్ని సందర్శించాలని డీఈఓ కమలకుమారి తెలిపారు. నేను బడికి పోతా కార్యక్రమంతో పాటు విద్యా ప్రవేశ కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ బడులను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అనంతరం నేను బడికి పోతా అవగాహనా ర్యాలీని చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీఎంఓ బి.వి.వి. సుబ్రహ్మణ్యం, ఏపీసీ మధుసూదనరావు, డివైఈఓ కె. సూర్యప్రకాశరావు, ఏపీఓ ఎంఏకె. భీమారావు, ఏఎల్ఎస్ కో- ఆర్డినేటర్ జి.రమేష్, ఎంపీడీఓ జి.సరోవర్, తహశీల్దారు జె. విమలకుమారి, ఎంఈఓ - 2 మోకా ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు కె. సాయిరామ్, పి.వి.కేశవాచార్యులు, పంచాయితీ కార్యదర్శులు జి.జి.వి.కె. కుమార్, వి.లక్ష్మీపతి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పార్ట్ టైం ఇన్స్ట్రక్చర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 216 కోట్ల అప్పుల్లో నియోజకవర్గం

## గ్రాఫిక్స్ లోనే అభివృద్ధి, రామరాజ్యంగా తీర్చిదిద్దుతాం : ఏమ్మెల్యే బత్తుల

**సీతానగరం జూన్ 27 ప్రభాతవార్త.**

రాజానగరం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అప్పులు పెరిగిపోయి ఉన్నాయని బకాయిలుగా చెల్లించాల్సిన మొత్తం 216 కోట్ల రూపాయలకు పైగా ఉన్నదని ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చకుండా గ్రాఫిక్స్ లో అన్ని చూపించి ప్రజలను మభ్య పెట్టారని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు. కోరుకొండ పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ అప్పులు కుప్పలుగా పేరుకుపోయాయని గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా ప్రజలకు గ్రాఫిక్స్ లో అన్ని పూర్తి చేశామని చూపించారు తప్ప ఎక్కడ పనులు చేయలేదని కాంట్రాక్టర్లకు నగదు చెల్లించే సందర్భంలో వారిని మభ్యపెట్టి పనులు చేయండి అంటూ ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. సీతానగరం రోడ్డు పూర్తి చేయలేకపోయారని, కోరుకొండ కూనవరం రోడ్డు, ములకల్లంక వంతెన పూర్తి చేయలేకపోయారని, పంచాయతీల్లో రోడ్ల నిర్మాణం చేపట్టలేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్రాఫిక్స్ లో చూపించారని, కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి రాజగోపురానికి కనీస అనుమతులు లేకుండానే హడావిడి చేశారని, ఇరిగేషన్ ప్రాజెక్టుల పంపులను కనీసం మరమ్మత్తులు కూడా చేపట్టలేకపోయారని, కోరుకొండ ఫైర్ స్టేషన్ ఎక్కడుందో ఇప్పటికీ తెలియని పరిస్థితని, పంచాయతీలలో పారిశుధ్యం వీధిలైట్లు అవసరాలకోసం నిధులు లేని పరిస్థితి కల్పించారని అన్నారు. నియోజకవర్గంలో ఏ విభాగంలో చూసినా పరిస్థితులు దారుణంగా అధ్వానంగా ఉన్నాయని వీటన్నింటినీ సరిదిద్దేందుకు ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని త్రాగునీరు, పారిశుధ్యం డ్రైయిన్లు నిర్మాణం కొరకు వందల కోట్ల రూపాయలు అవసరం ఉన్నదని అన్ని విభాగాలను పరిశీలించిన అనంతరం నివేదికను ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి అందజేసి నియోజకవర్గం వర్గానికి అవసరమైన నిధులను తీసుకొస్తానని అన్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలోను గత ప్రభుత్వం వల్ల అనేక ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయని కావున ఎవరు అధైర్య పడవద్దు అని కేవలం 6 నెలల కాలంలో అన్నింటిని కూడా ఒక సక్రమమైన మార్గంలో పెట్టి సుపరిపాలన అందిస్తామని వారు తెలిపారని అన్నారు. నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాల చర్యలను పూర్తిస్థాయిలో అదుపు చేసి, జరిగిన అవినీతి అక్రమాలను బయటపెట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఉద్యోగులను ఇబ్బందిపెట్టకుండా వారిచేత పనిచేయించుకుంటామని అందరి సహకారంతో ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన మాటల ప్రకారం పని చేస్తామని పాలించేవాడుగా కాకుండా సేవకుడిగా గుర్తింపు తెచ్చుకుని రాజానగరం నియోజకవర్గాన్ని రామరాజ్యంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు.




## సురక్షితమైన త్రాగునీరు అందించడంలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలి గిడ్డి...




**పి. గన్నవరం జూన్ 27 (ప్రభాతవార్త)** మండలంలోని ప్రజలందరికీ సురక్షితమైన త్రాగునీరు అందించడంలో ఏ విధమైన లోటుపాట్లు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చూసుకోవాలని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సూచించారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి అధ్యక్షతన ఆర్డబ్ల్యూఎస్, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టవలసిన చర్యలు, ప్రజలకు సురక్షిత త్రాగునీరు పంపిణీ, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి గ్రామంలో ఏ సమస్య ఉన్న తను దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాలలో సురక్షిత త్రాగునీరు కాలుష్యానికి గురికాకుండా చూడాలని, అదేవిధంగా ఎవరైనా సీజనల్ వ్యాధుల బారిన పడితే వారికి వెంటనే వైద్య సదుపాయాలు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఏఎన్ఎంలు గ్రామాలలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించడం ద్వారా సీజనల్ వ్యాధులను తొలి దశలోనే గుర్తించవచ్చు అన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా గ్రామపంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం మండల తహసిల్దార్ హుస్సేన్, ఎంపీడీవో త్రిశూలపాణి, వైస్ ఎంపీపీ చెల్లుబోయిన గంగా దేవి, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ఆదిమూలం సూర్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పద్మనాభం, జే.ఈ కళ్యాణ చక్రవర్తి, వైద్యరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పైప్ లైన్ దుర్ఘటన బాధితులకు అండగా నిలుస్తా : గిడ్డి





**మామిడికుదురు.జూన్27 ప్రభాతవార్త.**
మామిడికుదురు మండలం నగరం గ్రామంలో గ్యాస్ పైప్ లైన్ విస్ఫోటనం చెంది ఈరోజు నాటికి పదేళ్లు పూర్తయినా నాటి భయానక వాతావరణం నగరం దీవి వాసులకు మరిచిపోలేని సంఘటనగా మిగిలింది. 2014 జూన్ 27 వ.తేదీన గ్యాస్ పైప్ లైన్ పేలుడు జరిగి 22 మంది మృత్యు వాత పడగా 18మంది తీవ్రంగా గాయపడ్డారు.పలు గృహాలు అగ్నికి ఆహుతి కాగా కోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరిగిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ గురువారం నగరం గ్రామంలో మృత్యువాత పడ్డ వారి చిత్రపటాల వద్ద పూలను వేసి నివాళులర్పించారు.అనంతరం టీడీపీ నాయకుడు జాలెం సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘటనలో మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తునన్నారు.అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి తో కలిసి గెయిల్ వారితో సంప్రదిస్తానని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి గెయిల్ సంస్థ వారు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నామన రాంబాబు, అడబాల తాతకాపు,జాలెం శ్రీనివాస రాజా,నగరం సర్పంచ్ జాలెం రమణ కుమారి,ఉప సర్పంచ్ అన్వర్ తాహెర్ హుస్సేన్, ఎంపీటీసీ జాలెం అనూష,ముకరం హుస్సేన్,మృతుల కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.తొలుత నగరం గ్రామంలో ఉన్న హజ్రత్ అలీ పన్జేషా ను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దర్శించుకుని ప్రార్థనలు చేశారు.తన మిత్రుడు అక్రం అలీ (అబ్బు) సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

## కిరణ్ కంటి ఆసుపత్రి మెగా కంటి వైద్య శిబిరం



**గండేపల్లి జూన్ 27 (ప్రభాతవార్త):**
పెదబ్రహ్మదేవం శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రిచే నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసినట్లు సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ తెలిపారు. పెదబ్రహ్మదేవంలో గల ప్రజలే కాకుండా పరిసర గ్రామ ప్రాంతాలైన ఇల్లపల్లి,రంగాపురం,మేడపాడు,మర్రిపూడి,తుమ్మలపల్లి గ్రామాలలో ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేసుకున్నారు.కిరణ్ కంటి ఆసుపత్రి నుంచి 15మంది వైద్య సిబ్బంది పాల్గొన్న ఈ శిబిరంలో సుమారు 200మందికి బి.పి., షుగరు, కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన 40మందిని సోమవారం బస్ లో ఆస్పత్రికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. సమితి సభ్యుడు తన సోదరుడు టి వి వి సత్యనారాయణ 50 వ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక శిబిరాన్ని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కిరణ్ కంటి వైద్య శిబిరం క్యాంప్ ఇన్చార్జి సత్యనారాయణగారు నేతృత్వంలో డా .శ్రీవల్లి15 మంది సిబ్బంది పాల్గొనగా కార్తికేయ స్కూల్ విద్యార్థులు రోగులకు సహాయం అందించారు.గ్రామ పంచాయితీ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ, సోసైటీ అధ్యక్షుడు మలకల వరాలబాబు,టి.డి.పి మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్, గ్రామ పెద్దలు చండువోలు వీరవెంకట సత్యనారాయణ (సత్తిపండు),పంచాయితీ సభ్యురాలు తోటకూర దుర్గా లక్ష్మీ,సేవా సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాధం,సభ్యులు టి.వి.వి.సత్యనారాయణ, నువ్వుల వెంకట్రాజు,తోట వెంకట రమణ, సూర్యచంద్రరావు,బాబ్జి, తదితరులు పాల్గొన్నారు. టి వి వి కి సమితి సభ్యులు, బంధువులు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వం విధి విధానాలను క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందించాల్సిన బాధ్యత ఉద్యోగులదే..

## మంత్రి కందుల దుర్గేష్




**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జూన్ 27 ప్రభాతవార్త**
ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలోని అర్హులైన లబ్ధిదారులందరికీ చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమల తీరుపై మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరిచే విధాన నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందించవలసిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచి పేరును తెచ్చే బాధ్యత మనపై ఉందన్నారు. జులై మాసం నుండి అర్హులైన వృద్ధాప్య వితంతు వికలాంగు పెన్షనర్లు అందరికీ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు జులై మాసం నుంచి రు. 4 వేల రూపాయలు, గత ఏప్రిల్ నుండి మూడు మాసములకు ఒక్కొక్క వెయ్యి చొప్పున మొత్తం రు. 7 వేల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు, మున్సిపల్ కమిషనర్, టి. రాం భూపాల్ రెడ్డి, టి.ట్కో ఎస్. ఈ, బి. శ్రీనివాసరావు, తాహిసిల్దా ర్, వి.నాగభూషణం, ఎంపీడీవో జే ఏ. ఝాన్సీ, గృహ నిర్మాణ శాఖ ఈ. ఈ, పరుశురాం వివి ధ శాఖల అధికారులు పాల్గొ న్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ జిల్లా పరిషత్ హై స్కూల్ తనిఖీ



**శంఖవరం జూన్ 27 ప్రభాతవార్త**
తరగతుల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి అదనపు తరగతులు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు మండల కేంద్రమైన శంకవరంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి గురువారం సందర్శించారు .ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థిని విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించి ఇంగ్లీష్ పై పలు ప్రశ్నలు వేశారు పలువురు విద్యార్థులు స్పష్టంగా చదవకపోవడం పై ఇంగ్లీష్ టీచర్ ని ప్రశ్నించారు. అనంతరం గణితంలో పిల్లల సామర్థ్యాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతులలో వెనుకబడిన పిల్లలకు 40 రోజులు వ్యాధిలో స్లో లీడర్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు 10వ తరగతి విద్యార్థులతో చర్చించారు స్కూల్లో నాడు నేడు పనులు భాగంగా నిర్మిస్తున్న తరగతిగలను పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి కార్పొరేట్ పాఠశాల దీటుగా విద్యను అందించాలని ఆదేశించారు ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ ప్రధానోపాధ్యాయురాలు టీబీ లక్ష్మి ఉన్నారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి..

### మంత్రి దుర్గేష్ కు వినతిపత్రం అందించిన సంఘాల సమాఖ్య చైర్మన్ బలరామమూర్తి..

**అంబాజీపేట,జూన్ 27, ప్రభాతవార్త..**
వినియోగదారులకు ఎదురయ్యే ముఖ్య సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కందుల దుర్గేష్ ను కోనసీమ వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ అరిగెల బలరామమూర్తి కోరారు. సంఘాల సమైక్య కార్యదర్శి ఆదిత్య ఆధ్వర్యంలో నిడదవోలులోని మంత్రి కార్యాలయంలో కలిసి వినతి పత్రంను అందజేశారు. సమాఖ్య వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి దుర్గేష్ చెప్పారని బలరామమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకులు దొరబాబు, సుతాపల్లి భీమేశ్వరరావు, రామారావు, శ్రీనివాస్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## గోకవరంలో సూర్యదేవుని గ్రామోత్సవం



**గోకవరం జూన్ 27 ప్రభాత వార్త**
గోకవరం గ్రామంలో స్థానిక వెలమపేట ప్రాంతంలో సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో ఉషాపద్మిని ఛాయా సమేత శ్రీ సూర్యదేవుని గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. అనేకమంది మహిళా భక్తులు పాల్గొని కార్యక్రమం ఆధ్యాంతము భగవాన్ నామ సంకీర్తనతో గ్రామ వీధులను భక్తిమయం చేశారు.ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా ఉపాధ్యక్షులు అక్షింతల రాజా ప్రధాన కార్యదర్శి దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి దేవాలయము సామాజిక సంస్కార కేంద్రంగా పనిచేయాలని అందులో భాగంగానే సూర్య తత్వాన్ని సూర్య ఉపాసన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మద్దాల లక్ష్మణరావు, పిల్లంగోరు పాపారావు, గునిపల్లి లక్ష్మి,గునిపల్లి రాఘవ, గుడివాడ వెంకటలక్ష్మి,చింతల సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మెరిటోరియస్ ఎంప్లాయిస్ అవార్డు అందుకున్న కొండయ్య..



**అంబాజీపేట,జూన్ 27, ప్రభాతవార్త..**
అబ్బాజీపేట డా.వై.ఎస్.ఆర్ ఉద్యాన పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న పెనుగొండ మాల కొండయ్యకు మెరిటోరియస్ ఎంప్లాయిస్ అవార్డును ఉద్యాన విశ్వవిద్యాలయ ఉప కులపతి డా.తోలేటి జానకీరామ్ అందచేశారు. ఈ మేరకు తాడేపల్లి గూడెం సమీపంలో ఉన్న వెంకటరామన్న గూడెంలోని ఉద్యాన విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కొండయ్యకు అవార్డును బహుకరించారని స్థానిక కొబ్బరి పరిశోధనా కేంద్ర ఇంచార్జి అధిపతి డా.వి.గోవర్ధన్ రావు తెలిపారు.కొబ్బరి పరిశోధనా కేంద్రం విస్తరణాధికారిగా కొండయ్య చేసిన సేవలకు ప్రతి ఫలంగా ఈ అవార్డు కింద రూ.2,500 నగదు,ప్రశంసా పత్రం బహుకరించారని గోవర్ధన్ రావు తెలిపారు.కొండయ్యకు అవార్డు లభించిడం పట్ల ఇంచార్జి అధిపతి డా.గోవర్ధన్ రావు,శాస్త్ర వేత్తలు బి.నీరజ,డా.వి.అనూష,ఎ. కిరీటి తదితరులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గండేపల్లి జూన్ 27 (ప్రభాతవార్త):**
ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన చంద్రపాటి లావరాజు(44) గత మూడు సంవత్సరాల నుండి మల్లేపల్లి గ్రామంలోని తన అత్తగారి ఇంటి వద్ద ఉంటూ పామాయిల్ గెలలు కూలిపనికి వెళుతున్నాడు.గురువారం ఉదయం తన మోటార్ సైకిల్ పై తన స్వగ్రామం లింగంపర్తి వెళ్లి తిరిగి రాజమండ్రి పోవు హైవే గుండా మల్లేపల్లి సాయంత్రం వస్తుండగా నీలాద్రి రావు పేట వాటర్ ట్యాంక్ సెంటర్ వద్దకు వచ్చేసరికి అతని వెనుక వస్తున్న లారీ డ్రైవరు లారీని అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి చంద్రపాటి లావరాజుని గుద్దగా అక్కడికక్కడే చనిపోయినట్లు గండేపల్లి ఎస్ఐ బి చంద్రశేఖర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఏరియా ఆసుపత్రిలో మంత్రి వాసంశెట్టి ఆకస్మిక తనిఖీ

## విదుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

**కె.గంగవరం జూన్27(ప్రభాతవార్త):** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రిలో పలు రికార్డులను తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న అన్యాయాల గురించి ఆరా తీశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అల్ట్రా స్కానింగ్ పరీక్షలు చేయకుండా ప్రభుత్వ సిబ్బంది ప్రైవేట్ ల్యాబ్ లో చేయించడంపై సుభాష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి లో జరుగుతున్న దోపిడీ గురించి గట్టిగా నిలదీశారు. కాసులకు, కక్కుర్తి పడి రోగులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.కమీషన్ల కోసం ఆసుపత్రిలో వున్న సేవలను నిర్లక్ష్యం చేయడం సరికాదని హితవు పలికారు. తమ ప్రభుత్వ హయాంలో ఇటువంటి దోపిడీని



ప్రోత్సహించబోమని మంత్రి సుభాష్ గట్టిగా చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ విభాగంలో ఆసుపత్రికి సంబంధించి సెక్యూరిటీ సిబ్బందినీ నియమించుకోవడం వారు సరిగ్గా విధులకు హాజరు కాకపోగా,వారి విధులు సక్రమంగా నిర్వహించడం లేదంటూ ఆసుపత్రి సూపర్డెంట్ ప్రవీణ్ కుమార్ ని ప్రశ్నించారు. అలానే జనరిక్ మెడిసిన్ అత్యధిక రేట్లు అమ్మడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది విదుల నిర్వాహణలో నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ద్రుష్టి కి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సేవలకు ప్రతిరూపం గా వైద్యసేవలు అందజేయాలని, ఏవిధమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై కటినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.ఆకస్మిక తనిఖీలో భాగంగా లెప్రసీ క్లినిక్ ను సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలు ప్రభుత్వ సహాయ కార్యక్రమాలను మంత్రికి డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు వివరించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# కలువలతో లాభసాటి వ్యాపారం..

చాలామంది గృహిణులకు ఒక్కోసారి ఖాళీ సమయాన్ని వృథాచేస్తున్నామనే బాధ ఉంటుంది. అయితే కేరళకు చెందిన విజీ అభి ఖాళీ సమయంలో తన మనసుకు నచ్చిన తోట పని చేస్తోంది. వందల రకాల లిలీలను పెంచుతూ నెలకు రూ.లక్షకు పైగా ఆదాయాన్నీ అందుకుంటుందీ. ఎలానో తెలుసుకుందాం...


విజీ అభి

ఇంట్లో పని అవ్వగానే ఎప్పుడెవప్పుడు గార్డెన్‌లోకి వెళ్దామా అని ఎదురు చూస్తుంటుంది విజీ. తన గార్డెన్‌లోకి అడుగుపెట్టగానే రకరకాల రంగుల లిలీలు స్వాగతమిస్తాయి. ఫుల్‌టైం గార్డెనర్ కాకుముందు ఆమె అకౌంటెంట్‌గా పనిచేసేదట. అయితే పిల్లల ఆలనాపాలన చూసుకోవటం కోసం తన ఉద్యోగాన్ని వదిలేసింది. అయితే సొంతగా ఏదో ఒకటి చేయాలనే తపన తనలో ఉండేది. దాంతో ఎంతో ఇష్టమైన గార్డెనింగ్‌ను



ఎంచుకుంది. అందులో బొగైన్ విలియాలూ, ఆర్చిడ్లూ, గులాబీలనూ పెంచేది. అప్పుడు సామాజిక మాధ్యమాల్లో.. ఎంతోమందికి రకరకాల మొక్కలు కొనాలనే ఆసక్తి ఉందని గమనించి, వాటర్ ప్లాంట్స్‌ను పెంచుదామనుకుంది. ఇంటర్‌నెట్‌లో గార్డెనర్స్, ప్లాంటర్స్ సోషల్ మీడియా గ్రూపుల్లో చేరి మొక్కల పెంపకానికి సంబంధించిన మెలకువలు నేర్చుకుంది. అలా ఇంటర్నేషనల్ వాటర్ లిల్లీ అండ్ వాటర్ గార్డెనింగ్ సొసైటీలో చేరి, విదేశాల్లో ఉన్న గార్డెనర్ల సూచనలూ తీసుకునేది. ప్రస్తుతం వంద రకాలకు పైగా వాటర్ లిలీలను తన గార్డెన్‌లో పెంచడమే కాకుండా సొంతగా 'నింఫేయాశ్రీ' అనే కొత్త హైబ్రిడ్ రకాన్నీ ప్రపంచానికి పరిచయం చేసింది. మార్కెట్లో వాటర్ లిలీలకు ఉన్న డిమాండ్‌ను తెలుసుకున్న విజీ, వాటిని ఫేస్‌బుక్ ద్వారా విదేశాలకూ సరఫరా చేసేది. సీజన్లో అయితే నెలకు రూ.లక్షకు పైనే ఆదాయం వస్తోంది. 'ఇంట్లో కూర్చొని, నాకు నచ్చిన పనిచేసుకుంటూ ఆదాయాన్నీ పొందుతున్నా. అంతకంటే కావాల్సిందేముంది' అంటారు విజీ.

# ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ..

భార్యాభర్తలిద్దరి అభిరుచులు కలవడం చాలా అరుదు. అందులోనూ ఇద్దరి కెరీర్ ఒక్కటే అయినా..ఎక్కడో ఒక చోట అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. కానీ అభిరుచులతో పాటు అభిప్రాయాలూ కలిస్తే అదే రాజమౌళి-రమా రాజమౌళి అను బంధం అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో 'ది మోస్ట్ వాంటెడ్ కాస్ట్యూమ్ డిజైనర్‌గా పేరు తెచ్చుకున్న రమ. మిసెస్ రాజమౌళిగానే కాదు. తనకంటూ ప్రత్యేకతను సృషించుకున్నారు. భర్త కలల ప్రాజెక్టుల్లో బాగమవుతూ ఆయన విజయాల్లో భాగం పంచుకుంటూ అసలు సిసలైన అర్ధాంగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఆదర్శ దంపతులు ఇప్పుడు మరో ఘనతనూ కలిసే పంచుకన్నారు. ప్రతిష్టాత్మక ఆస్కార్ అకాడమీలో చేరాలంటూ ఈ ఏటి ఆహ్వానం అందుకున్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ జాబితాలో రమ, దర్శకుల కేటగిరీలో రాజమౌళికి ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ నేపథ్యంలో రాజమౌళి జీవన సహచరిగా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా.. తన అనుభవాల్ని ఇలా నెమరువేస్తున్నారు రమా రాజమౌళి.

**కాస్ట్యూమ్ డిజైనర్ అవ్వాలనుకోలేదు....** కాస్ట్యూమ్ డిజైనింగ్..పెళ్లయ్యాకే ఈ మాట తొలిసారి విన్నా. నేనెప్పుడూ ఫలానా కెరీర్లో సెటిలవ్వాలని అనుకోలేదు. నాకు అంత పెద్ద పెద్ద ఆశలు, ఆశయాలు కూడాలేవు. గృహిణిగా ఉంటే చాలనుకునేదాన్ని. పెళ్లయ్యాక నందితో కలిసి షూటింగ్స్‌కి వెళ్లేదాన్ని. సెట్స్‌లో కూర్చున్నప్పుడు నటీనటుల దుస్తుల విషయంలో చిన్న చిన్న సలహాలి స్తుండేదాన్ని. అవి నందికి బాగా నచ్చేవి. స్టూడెంట్ నం.1 సినిమా కోసం కాస్ట్యూమ్స్ షాపింగ్‌కి నేనూ వెళ్లాను. అందులోని నటీనటుల పాత్రలకు సన్నివేశాల్ని బట్టి అవి సూటవుతాయి. ఇవి బాగుంటాయి అని చెప్పేదాన్ని అలా కాస్ట్యూమ్ ఎంపికపై నాకు తెలియకుండానే ఇష్టం పెరిగింది. ఈ క్రమంలో నంది కూడా నన్ను ప్రోత్సహించేవాడు. కాస్ట్యూమ్ డిజైనింగ్ చాలా ఈజీ అని వెన్నుతట్టేవాడు. ఆపై 'సింహాద్రి' సినిమా కాస్ట్యూమ్స్ విషయంలో మరింత ఎక్కువగా ఇన్వాల్వ్ అయ్యాను అయితే నేను పూర్తి స్థాయి కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేసిన తొలి చిత్రం 'సై' చిన్నప్పట్నుంచి నేను అమర్‌చిత్ర కథ పుస్తకాలు ఎక్కువగా చదివేదాన్ని. అందులోని చిత్రాలు, పాత్రలు ధరించే దుస్తులు నన్నెంతగానో ఆకర్షించేవి. వీటి స్ఫూర్తితోనే 'మగధీర'లో కొన్ని కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. ఇక నేను డిజైన్ చేస్తూ పాత్రలన్నింటిలోకెల్లా నాకు నచ్చింది శివగామి కాస్ట్యూమ్సే!

**చీరే నా కాస్ట్యూమ్!....** సినిమాకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేసేటప్పుడు పాత్ర, పాత్ర చేస్తున్న వ్యక్తి, ఈ నేపథ్యం.. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తుంటా. చేసే పనిని ఎంజాయ్ చేయడం నా కిష్టం. అంతేకానీ ఒత్తిడిగా ఫీలవ్వను. ఆపై ఇతరుల మాటలూ పట్టించుకోను ఇక చాలా మంది నన్నో ప్రశ్న అడుగుతుంటారు. ఇన్ని విభిన్న కాస్ట్యూమ్స్ డిజైన్ చేసే మీకు ఇష్టమైన కాస్ట్యూమ్ ఏంటి? అని! నాకు చీరలంటే చాలా ఇష్టం. ఏ చిన్న సందర్భమైనా చీరకట్టుకే ప్రాధాన్యమిస్తాను.

**బులితెర పైనా! ...** చాలామంది నేను కాస్ట్యూమ్ డిజైనర్‌గానే తెలుసు. కానీ నటనలోనూ నాకు ప్రవేశం ఉందని తెలిసిన వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. నటిగా నాకు ఆ అవకాశం ఇచ్చింది 'అమృతం' సీరియల్ ఇందులో ఒక ఎపిసోడ్‌లో న్యూస్ రీడర్‌గా కనిపిస్తా. మరో ఎపిసోడ్‌లో నాకు ఇష్టమైన గృహిణి పాత్రలో నటించా. భార్య భర్తలంటే మనసులే





కాదు. అభిరుచులు, అభిప్రాయాలూ కలిసినప్పుడు అది అందమైన బంధంగా మారుతుందనేది నా నమ్మకం. చాలమంది మా ఇద్దరి మధ్య ఓ పెద్ద ప్రేమకథ ఉందనుకుంటారు. కానీ అలాంటిదేదీ లేదు. మా లవ్‌స్టోరీ చాలా సింపుల్. కీరవాణి కజిన్ రాజమౌళి. నా సోదరి వల్లితో కీరవాణి పెళ్లి జరిగింది. అప్పుడే రాజమౌళికి, నాకు పరిచయం ఏర్పడింది. మాది తొలి చూపు ప్రేమ కాదు. ఎన్నో ఏళ్లుగా మా మధ్య ఉన్న పరిచయమే మమ్మల్ని ఒక్కటి చేసింది. నేను స్ట్రాంగ్ ఉమన్‌ని! మా అమ్మ సింగిల్ మదర్. నేను, వల్లి చిన్నతనంలో ఉన్నప్పుడే మా నాన్న పోయారు. మమ్మల్ని పెంచడానికి తనెంతో కష్టపడింది. తను జీవితానికి ఎదురీదడం చూసి మేమూ స్ఫూర్తి పొందాం. మమ్మల్నీ ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ఉండేలా పెంచింది. ఇలా అమ్మ ధైర్యం, దృఢత్వమే మా ఇద్దరికీ వచ్చాయి. కాస్ట్యూమ్ డిజైనర్‌గా కెరీర్‌కి ఎంత ప్రాధాన్యమిస్తానో.. ఇల్లాలిగా, భార్యగా, తల్లిగా ఉండడానికీ అంతే ఇష్టపడతా!

# తమలపాకు పండింది..



**అమ్మాయి అరచేయి..** ఎర్రగాపండి కనిపిస్తోంటే ఎంత అందమో కదా! వేడుకలప్పుడు చేతిపై ఆ అందం లేకపోతే బోసిపోయినట్లే అనిపిస్తుంది. కానీ అస్తమానం గోరింటాకేకావాలంటే చాలామందికి కష్టమే. అయితే తమలపాకు తెచ్చేసుకోండి. దానితోనూ అరచేత ఎర్రదనం పండించుకోవచ్చు. ఎలాగంటే తాజా తమలపాకులు ఓ పది తీసుకుని, కాడలు తీసేయండి. వాటికి అరస్పూను చొప్పున పసుపు, సున్నం కలిపి, మెత్తగా మిక్సీ పట్టండి. నీళ్ల కలపొద్దు, నిల్వ ఉన్న ఆకుల్నీ వాడొద్దు. తరవాత రసాన్ని వడకట్టి, బాగా ఎర్రగా ఉన్న కుంకుమ కలుపుకోవాలి. ఆ మిశ్రమంతో చేతిపై నచ్చిన డిజైను వేసు కోండి. ఆరిన తరువాత కడిగేసి చూసుకోండి. అచ్చమైన గోరింటాకు లాగే పండు తుంది. మొత్తం ప్రక్రియకు ఎక్కువ సమయం కూడా పట్టదు. కావాలంటే ప్రయత్నించి చూడండి.



# గోధుమ మిఠాయి

**కావలసినవి :** గోధుమపిండి-ఒకటిన్నర కప్పు, పాలపొడి-కప్పు, నెయ్యి-టేబుల్‌స్పూన్, వేడి పాలు-ముప్పావు కప్పు, బేకింగ్ పౌడర్- అర చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా, పంచదార-2 కప్పులు, యాలకులు-3, జీడిపప్పు, బాదం, పిస్తా పలుకులు-పావు కప్పు.



**తయారీ :** వెడలానపటి గిన్నెలో గోధుమ పిండి, పాలపొడి, బేకింగ్ పౌడర్ వేసి, వేడి పాలతో కలపాలి. బాగా కలిపి, పిండి మెత్తగా అయ్యిందనుకున్నాక మందమైన చపాతీలా ఒత్తుకోవాలి. సీసా మూత సాయంతో చిన్న చిన్న వృత్తాల్లా కట్ చేయాలి. వీటిని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పంచదార, యాలకులు, రెండు కప్పుల నీళ్ల పోసి.. రెండు నిమిషాలు మరిగించి దించాలి. వేగిన సర్కిల్స్‌ను ఈ పాకంలో వేసి, రెండు గంటలు నాననివ్వాలి. వాటి మీద డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లితే సరి రుచికరమైన గోధుమ మిఠాయి రెడీ.

# బర్నవుట్ అవుతున్నారా ?

**ఆఫీసు వర్క్ చేస్తున్నప్పుడు ఆకస్మాత్తుగా మధ్యలో పని ఆపేయాలనిపిస్తుంది. రొటీన్‌గా అనిపించి తీవ్ర ఒత్తిడికి లోనవుతుంది. దీన్నే బర్నవుట్ అంటున్నారు నిపుణులు. ఇందులోంచి బయటపడే మార్గాలను సూచిస్తున్నారు.**

ప్రస్తుతం పనిలో వేగాన్ని పెంచుకోవడం అనివార్యమైంది.



పోటీ కూడా పెరిగింది. అయితే ఈ వేగానికి అతిచేరువలోనే బర్నవుట్ పొంచి ఉంటుంది. ఈ రెండింటి మధ్య సన్నని గీత ఉంటుంది. మొత్తం పనిని వేగంగా పూర్తిచేయాలని ప్రయత్నిస్తూ, తెలియకుండానే మెదడుకు ఒత్తిడి కలిగిస్తాం. పనిలో ఇలా కాస్తంత కూడా విరామం లేకుండా నిరంతరం వేగంగా కొనసాగించుకుంటూ పోతే క్రమేపీ అది అలసట. ఒత్తిడికి దారి తీస్తుంది. దీంతో పనిపై నిర్లిప్తత మొదలవుతుంది. అశ్రద్ధచేస్తే ఈ స్థితి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

**విభజించాలి:** విధుల్లో భాగంగా ఉత్సాదకత పెరిగేలా జాగ్రత్త పడుతూనే ప్రాముఖ్యతను బట్టి పనులను విభజించగలిగే నైపుణ్యాలను పెంచుకోవాలి. ఇతరులు చేయగలిగేవాటిని వారికే అప్పగించాలి. వాటిని పర్యవేక్షిస్తే పనిభారం తగ్గుతుంది. మానసిక ఒత్తిడి దూరమవుతుంది.


**తక్షణం కాకపోతే..** కొన్ని పనులు ముఖ్యమైనవే అయినా.. వెంటనే చేయాల్సిన అవసరం ఉండదు. దీర్ఘకాలిక లక్ష్యాలు కోసం పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులుంటాయి. వీటిని వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్ధంగా చేయాలి. దీనికంటూ రోజూ కొంత సమయాన్ని కేటా యించు కోవాలి. ప్రశాంతంగా పూర్తి చేసే పనుల్లో సత్ఫలితా లుంటాయి.

**ప్రతిరోజూ ..** ఆఫీసుకు రాగానే ఆ రోజు చేయాల్సిన పనులను అత్యవసరం, అవసరం అంటూ విభజించు కోవాలి. వాటిని ప్రణాళికమేరకు పూర్తిచేయగలగాలి. ఆరోగ్యకరమైన జీవనశైలి ధ్యానం, వ్యాయామాలకు చోటివ్వాలి.

# పిల్లలు బొమ్మలు వేస్తున్నారా!

అక్షరాలు రాకపోయినా పిల్లలు బొమ్మలు గీయడం, రంగులు వేయడం వంటివి ఎంచక్కా చేసేస్తారు. ప్రీస్కూల్లోనే వీళ్లకి ఇవి పరిచయం అవుతున్నాయి. అంటే పెన్సిల్ ఎంతముఖ్యమో రంగు పెన్సిళ్లే, క్రేయాన్లూ అంతే అవసరమనేగా! మనమేమో. అరెరే ఎంత చక్కగా బొమ్మలు గీస్తున్నారో, ఎంత ముచ్చటగా రంగులద్దుతున్నారో' అని పెద్ద పెద్ద కలరింగ్ బాక్సులు కొని తెచ్చేస్తాం. వాళ్లేమో అన్నింటినీ కలగాపులగం చేస్తారు. అంతటితో ఆగుతారా? ఎంత ఖర్చు పెట్టి కొన్నవైనా వాళ్లకి కొద్దిరోజుల్లోనే బోర్ కొట్టేస్తాయి. వాటిని విరిచేయడం, పడేయడం సరేసరి. ఇక్కడ రంగు లేకపోయినా మళ్లీ బాక్సు అంతా కొనాల్సిందే ఆ పాత వాటిని వేయడానికి మళ్లీ ఓ డబ్బా వెతకాలి. ఎందు కొచ్చిన శ్రమ ఇదంతా? పైగా డబ్బులూ వృథా వీటన్నింటికీ 'మినీ'సే ఉపాయం. ఏం లేదండీ.. కలర్ పెన్సిళ్లు, క్రేయాన్స్ చిట్టి సైజుల్లో దొరుకుతాయి. వాటిని తెచ్చేయండి. ఇవైతే చక్కగా డబ్బాల్లోనూ వస్తాయి. పనయ్యాక





వాళ్లే దానిలో సర్దుకుంటారు. ఖర్చూ తక్కువే కాబట్టి, పోగొట్టినా, బోర్ కొట్టాయన్నా కొనడానికి మనకీ ఇబ్బంది అనిపించదు ఏమంటారు?

# ఇవి పంచుకుంటున్నారా..

**ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..**

స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగ పడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.




**పౌడర్ రూపంలో ఉంటే...** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.



**లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్:..** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/ లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరివి వారూ ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు.....** ఐ షాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయో గించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్ల కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.



**మూతలు ఉండేవి..** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికారక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.

**మేకప్ బ్రష్‌లు...** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, క్రిములు వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవ డానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.



ఇవి కూడా.. లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్‌పాలిష్, హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

# దానాలు ఫలించాలంటే..

దానం ఓ మహోత్తర కార్యం. నువ్వు ఏ దానం అయినా చేయి కాని కుటుంబ అవసరాలు, నీ జీవితానికి సంబంధించినవి తీర్చుకుని దానం చేయి. అలా కాకుండ కొంత మంది మాకు దానం చేస్తే పుణ్యం వస్తుంది. మేము స్వర్గ సుఖాలు పొందవచ్చని మూఢంగా దానాలు చేస్తుంటారు. కుటుంబంలో కొడుకులు కావొచ్చు. కూతుర్లు కావొచ్చు వాళ్ల అవసరలకు కొంత మంది, వాళ్లు అనారోగ్యంగా ఉన్నా ఖర్చు పెట్టరు. వేలకు, వేలు వివిధ సంస్థలకు డబ్బు దానం చేస్తుంటారు. అది వారి సొంత డబ్బు అయినా ఎంతో కొంత కుటుంబ అవసరాలకు ఉంచుకుని దానం చేస్తే బాగుంటుంది. ఇది కొంత మందికి నచ్చదు. అందుకే హతమార్చడం చేస్తున్నారు. ఉదాహరణకు ఓ ముదుసలికి నెల, నెల ప్రభుత్వ పింఛను వస్తుంది. ఆవిడను కొడుకు,కోడలు తరిమివేశారు. కూతురు ఇంటికి వచ్చినా ఆమె చేసే దానాలకు అంతులేదు కూతురు అనారోగ్యంగా ఉన్నా, ఏమి పట్టనట్లుగా డబ్బు దానం చేస్తుడటం ఆమె మూర్ఖత్వం. అట్టి దానాలు ఎప్పటికి ఫలించవు. వీళ్లేమో మేము దానాలు చేశాం మాకు పుణ్యం వస్తుంది అనుకుంటారు. నిజానికి వారు పాపం మూట గట్టుకుంటారు. మా డబ్బు పేదలకు చేరుతుంది కదా అనుకుంటారు. కానీ నీకు అన్ని సమాకూర్చే నీ వాళ్లకు నీవు ఏమి ఖర్చు పెట్టవు. నేను అంత చేశాను, ఇంత చేశాను అని వాళ్లకు మనసులో ఉండొచ్చు కాని ఏవి నీకు మంచి జరగదు. అవసాన దశలో నీవు నీ కుటుంబ సభ్యులు, వాళ్ళ రోగాలకు డబ్బు ఖర్చు పెడితే అదే నీకు పుణ్యం. నువ్వు చేసేది దానం అయినా, ఆ దానంలో నీ వాళ్లు కూడ ఉన్నారు. నీ వాళ్లకు ఖర్చు పెడితే ఆ పన్నులకు పెట్టినట్లే. ఇప్పటికైనా ఎవరైనా డబ్బు దానం చేయాలిసివస్తే ముందు కుటుంబ అవసరాలు, తర్వాత దానలు చేస్తే అనంత ఫలితం వస్తుంది. భగవంతుడు కూడ వున్న దానిలో కొంచెం నాకు ఇస్తే నీకు పుణ్యం కలుగుతుంది అని మన పురాణ గ్రంధాలలో, వివిధ మత నగ్రంధాలలో కూడ ఉంది. మొత్తానికి వున్న దానిలో దానంచేస్తే కలిగే ప్రయోజనాలు ఎన్నో.



**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# ఆ అపోహ వద్దు !

**అందానికి ప్రాధాన్యం** ఇచ్చేవారిలో అమ్మాయిలే ముందుంటారు కదా! దానికోసం చేయని డైటింగులు, శారీరక వ్యాయామాలుండవు. అంతేకాదు, వారు బరువు పెరగకుండా ఉండేందుకు ఆహారాన్ని చాలవరకు పరిమితం చేసుకుంటారు. ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. దీనివల్ల తరవాత వారికి తినాలని ఆసక్తి కొద్దీ తిన్నా పొట్ట కుంచించుకుపోయి, ఆహారం కాస్త ఎక్కువైనా వాంతులు అవుతుంటాయి. నెమ్మదిగా ఇదే వ్యాధిలా కూడా మారుతుంది.దీనినే అనోరెక్సియా అంటారు. ఈ లక్షణం ఉన్నవారు ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. అయితే ఈ లక్షణాలు, టీనేజీ అమ్మాయిల్లోనూ, ముప్పైల్లోపు స్త్రీలలోనూ ఎక్కువగా కనిపిస్తుంది. దీనివల్ల పోషకాహారలోపానికి గురవ్వడమే కాకుండా, మెదడు, గుండె, మూత్రపిండాలతో సహా శరీరంలో ప్రతి అవయవం దెబ్బతినే ప్రమాదం ఉందట. దీనిని అదుపు చేయాలంటే మాత్రం వైద్యుల్ని సంప్రదించి ఆహార నియమాల్లో మార్పులు తప్పనిసరి అంటున్నారు నిపుణులు. కాబట్టి అమ్మాయిలు ముందు మనం ఆరోగ్యంగా ఉంటేనే ఎన్ని జాగ్రత్తలు అయినా పాటించవచ్చు.



# బిగ్‌బాస్ అమర్‌దీప్‌కు సన్మానం

ఎమ్3 మీడియా, మహా మూవీస్ పతాకంపై మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో బిగ్‌బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి, సుప్రియ సురేఖా వాణి హీరో హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రానికి మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే స్టార్ మాలో నిర్వహించిన నీతోనే డ్యాన్స్ షోలో అమర్ దీప్ చైదరి, తన భార్య తేజు విజేతగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ మధ్యలో కేక్‌ని కట్‌చేసి హీరో అమర్‌డీప్‌ని సన్మానించారు. ఈ సందర్భంగా అమర్‌దీప్ చౌదరి మాట్లాడుతూ 'నేను స్టార్ మాలో నిర్వహించిన నీతోనే డాన్స్ షోలో నేను నా భార్య విజేతగా నిలవడం చాలా సంతోషంగా ఉంది. నన్ను గెలిపించిన తెలుగు ప్రేక్షకులకి, స్టార్ మాకి నా కృతజ్ఞతలు. మా సినిమా షూటింగ్ జరుగుతుంది. త్వరలో మరిన్ని విషయాలతో మీ ముందుకు వస్తాను' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల, డైరెక్టర్ మాల్యాద్రి రెడ్డి, హీరోయిన్ సుప్రీత తదితరులు పాల్గొన్నారు.



# జెట్ స్పీడ్‌తో రష్మిక మందన్నా కెరీర్ పరుగులు

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కెరీర్ జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతోన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్.. బాలీవుడ్ అంటూ రెండు భాషల్ని దున్నేస్తుంది. ఓవైపు హీరోయిన్‌గా నటిస్తూనే లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు కమిట్ అవుతుంది. తాజాగా అమ్మడు మరో కొత్త సినిమాకి సైన్ చేసినట్లు తెలుస్తోంది. బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానీ హీరోగా ఓ హారర్ థ్రిల్లర్ చిత్రం చేస్తున్నాడు. ఇందులో ఆయుష్మాన్‌కి జోడిగా రష్మిక లాక్ అయినట్లు సమా చారం. ఇందులో అమ్మడి పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని తెలుస్తోంది. 'వాంపైర్స్ ఆఫ్ విజయనగర' టైటిల్ ఈ చిత్రానికి పరిశీలిస్తున్నారు. ఆదిత్య సత్పోదర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'స్త్రీ', 'భేడియా', 'మూంజ్యా' లాంటి చిత్రాలు నిర్మించిన దినేష్ విజన్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ దశలో ఉంది. ప్రాజెక్ట్ . రక్తపిశాచుల చుట్టూ తిరిగే స్టోరీ అని సమాచారం. రక్త పిశాచుల లోకంలోకి అనుకోకుండా వెళ్తే? అక్కడ మానవాళికి ఎలాంటి ముప్పు ఉంటుంది? అన్న పాయింట్‌ని హైలెట్ చేస్తున్నారు. ఈ కథని ఎంతో లోతుగా విశ్లేషించి తయారు చేస్తున్నారు. కొన్ని రకాల నవలల ఆధారంగానూ తీసుకున్నట్లు సమాచారం. యేడాది చివరికల్లా కథ పూర్తవుతుంది. వచ్చే యేడాది ఆరంభంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయుష్మాన్ ఖురానీ హీరోగా కరణ్ జోహార్ నిర్మాణంలో ఓ సినిమా తెరకెక్కుతోంది. అలాగే రష్మిక పలు సినిమాలతో బిజీగా గుడుపుతుంది. ఆమె కూడా ఇప్పటికిప్పుడు డేట్లు ఇచ్చే పరిస్థితి లేదు. యేడాదంతా ఆమె డేట్లు లాక్ అయ్యాయి. రష్మిక కొత్త డేట్లు ఇవ్వాలంటే డిసెంబర్ వరకూ వెయిట్ చేయాల్సిందే.



# కేజీఎఫ్' మూవీతో కన్నడ హీరో యశ్

కేజీఎఫ్' మూవీతో కన్నడ హీరో యశ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేశాడో అందరికీ తెలిసిందే. రాఖీ భాయ్ పాత్రలో తన నటనతో ఆడి యెన్స్‌ను ఆకట్టుకున్నారు ఈ హీరో. ఇక ఆ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన 'కేజీఎఫ్ -2'తో ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపించాడు. ఇప్పుడు 'టాక్సిక్' అనే సినిమాను రెడీ చేస్తున్నాడు యశ్. ఈ సినిమాను పూర్తి యాక్షన్ ఎంటర్టైనర్‌గా చిత్ర యూనిట్ రూపొందిస్తోంది. ఈ సినిమాలో అందాల భామ కియారా అద్వాని హీరోయిన్‌గా నటించనుంది. అయితే, ఇప్పుడు ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా జాయిన్ కానుందట. బాలీ వుడ్‌లో పలు సిని మాల్లో నటించి మెప్పించిన హుమా ఖురేషి, 'టాక్సిక్' మూవీలో ఓ కీలక పాత్రలో నటించనున్నట్లు తెలిసింది.



# 'కమిటీ కుర్రోళ్లు' నుంచి 'ప్రేమ గారడీ' లిరికల్ సాంగ్

'అమ్మాయికి మనసులోని ప్రేమను చెప్పాలంటే, ఆమె ఆ ప్రేమకు వెంటనే ఎస్ చెప్పాలంటే సాధారణ విషయం కాదు. మరీ పుట్టిన పెరిగిన పల్లెటూర్లో అయితే ఎవరెక్కడ చూస్తారోనని అమ్మాయి, అబ్బాయి ప్రేమ ఊసులు చెప్పుకోవటం మరీ కష్టం. అలాంటి కష్టాన్ని హాయిగా అనుభవిస్తోన్న కుర్రాడు మనసులోని 'ప్రేమ గారడీ'ని నచ్చిన అమ్మాయికి ఎలా చెప్పాడనేది తెలుసుకోవాలంటే విడుదలకు సిద్ధమవుతోన్న 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందుతోన్న ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. పక్కా ప్లానింగ్ మేకర్స్ అనుకున్న సమయాని కన్నా ముందే సినిమా షూటింగ్‌ను పూర్తి చేయడం విశేషం. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఈ సినిమా నుంచి 'ప్రేమ గారడీ..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తోన్న 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంలో 'ప్రేమ గారడీ' పాటను కిట్టు విస్సాప్రగడ రాయగా అర్మాన్ మాలిక్ పాడారు. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. త్వరలో విడుదలకు సిద్ధమవుతుంది. రీసెంట్‌గా రిలీజైన 'గొర్రెలా..' అంటూ పాటకు, టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. రాజు ఎదురోలు ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాద్ వర్మ, ప్రసాద్‌బెహరా, మణికంఠ పరసు, లోకేష్‌కుమార్ పరిమి, శ్యామ్‌కళ్యాణ్, రఘువరన్, శివకుమార్ మట్ట, అక్షయ్ శ్రీనివాస్, రాధ్య, తేజస్విరావు, టీనా శ్రావ్య, విషిక, షణ్ముకి నాగు మంత్రి. ముఖ్యపాత్రల్లో సాయి కుమార్, గోపరాజు రమణ, బలగం జయరాం, శ్రీలక్ష్మి, కంచెరపాలెం కిషోర్, కిట్టయ్య, రణభార్గవ్, జబర్దస్త్ సత్తిపండు తదితరులు. సాంకేతిక వర్గం: సమర్పణ – నిహారిక కొణిదెల, బ్యానర్స్ – పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, నిర్మాతలు – పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక, రచన, దర్శకత్వం – యదు వంశీ, సినిమాటోగ్రఫీ – రాజు ఎదురోలు, మ్యూజిక్ డైరెక్టర్ – అనుదీప్ దేవ్, ప్రొడక్షన్ డిజైనర్ – ప్రణయ్‌నైని, ఎడిటర్ – అన్వర్ అలీ, డైలాగ్స్ – వెంకట సుభాష్ చీర్ల, కొండల రావు అడ్డగళ్ల, ఫైట్స్– విజయ్, నృత్యం – జె.డి. మాస్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – మన్యం రమేష్, సౌండ్ డిజైనర్: సాయి మణిందర్ రెడ్డి, పోస్టర్స్: శివ, ఈవెంట్ పార్ట్‌నర్: యువి మీడియా, మార్కెటింగ్: టికెట్ ఫ్యాక్టరీ, పి.ఆర్.ఒ– బియాండ్ మీడియా (నాయుడు సురేంద్ర కుమార్– ఫణి కందుకూరి) తదితరులు.



# స్ట్రీమింగ్‌కు వస్తున్న 'అగ్నిసాక్షి'

డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఫస్ట్ టైమ్ లాంగ్ ఫార్మేట్ షోగా అగ్నిసాక్షి స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. జులై 12వ తేదీ నుంచి అగ్నిసాక్షి స్ట్రీమింగ్ ప్రారంభం కానుంది. ఈ షోలో పాపులర్ టెలివిజన్ జంట అర్జున్ అంబడి, ఐశ్వర్య నటిస్తున్నారు. డ్రామాతో కూడిన ఇంటెన్స్ స్టోరీ లైన్, పవర్ ఫుల్ ఫర్ఫార్మెన్స్‌లతో అగ్నిసాక్షి ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది. డెడికేటెడ్ పోలీసు ఆఫీసర్ శంకర్‌గా అర్జున్ అంబడి, జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోయిన యువతి గౌరి పాత్రలో ఐశ్వర్య కనిపించనున్నారు. ఒక మిస్టీరియస్ మర్డర్ కేసు ఈ జంట జీవి తాన్ని మలుపు తిప్పుతుంది. సస్పెన్స్, ఎమోషన్, ట్విస్టులతో అగ్నిసాక్షి ఆద్యంతం ఆసక్తికరంగా సాగనుంది. అగ్నిసాక్షికి వర్గాల ప్రేక్షకుల మంచి రెస్పాన్స్ వస్తుందని డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఆశిస్తోంది.



# 'గ్యాంగ్‌స్టర్' టీజర్

చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీకాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్‌స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్‌కుమార్, సూర్యనారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహా సమర్పణలో ఈ చిత్రానికి కొరియోగ్రఫీ, ఎడిటింగ్, ఫైట్స్ అందించడమే కాదు నిర్మిస్తూ దర్శకత్వం వహించారు చంద్రశేఖర్ రాథోడ్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న గ్యాంగ్‌స్టర్ సినిమా ఆగస్టులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు అభినవ్ జనక్ మాట్లాడుతూ 'రెండు గ్యాంగ్స్ మధ్య వార్‌ను మా డైరెక్టర్ చంద్రశేఖర్ ఆకట్టుకునేలా డిజైన్ చేశాడు. ప్రతి సీన్ రిచ్‌గా ఉంటుంది. ఈ చిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్‌ప్లే చేశాను. గ్యాంగ్‌స్టర్ మా అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది' అన్నారు. నటుడు అడ్ల సతీష్‌కుమార్ మాట్లాడుతూ 'గ్యాంగ్‌స్టర్ సినిమాతో సక్సెస్ కొట్టబోతున్నాం. ఒక టీచర్‌కు ఉన్నంత పేషెన్స్ మా డైరెక్టర్‌కు ఉంది. మాతో క్యారెక్టర్స్ బాగా చేయించాడు. రచయిత మామిడి హరికృష్ణ మాట్లాడుతూ కలలు కనాలి వాటిని సాకారం చేసుకోవాలి అని అన్నట్లు చంద్రశేఖర్ రాథోడ్ తను హీరో కావాలి. ఫిలిం మేకర్ కావాలనే కలకన్నాడు. గ్యాంగ్‌స్టర్ చిత్రంతో ఆ కలను నిజం చేసుకున్నాడు. మేం ఈ సినిమాను చూశాం చాలా బాగుంది' అన్నారు. నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ 'సినిమాకు ఒక డిపార్ట్‌మెంట్ వర్క్ చేయడమే కష్టం. అలాంటిది నాలుగైదు క్రాఫ్ట్స్ చేస్తూ దర్శకత్వం బాధ్యతలు వహిస్తూ హీరోగా నటించడం మామూలు విషయం కాదు. గ్యాంగ్‌స్టర్ సినిమా సక్సెస్ కావాలని కోరుతున్నా' అన్నారు. హీరోయిన్ కాశ్వీకాంచన్ మాట్లాడుతూ 'గ్యాంగ్‌స్టర్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన దర్శకుడు చంద్రశేఖర్ గారికి థ్యాంక్స్' అన్నారు.



# '14' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్

రాయల్ పిక్చర్స్ పతాకంపై లక్ష్మీ శ్రీనివాస్ దర్శకత్వంలో, సుబ్బారావు రాయన, శివకృష్ణ నిచ్చన మెట్ల, సంయుక్తంగా నిర్మించిన చిత్రం 14. ఈ చిత్రం జులై 5న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను డైరెక్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ డైరెక్టర్ వీరశంకర్ లాచ్ చేశారు. ఈ సందర్భంగా వీరశంకర్ మాట్లాడుతూ అద్భుతమైన టువంటి స్క్రీన్ ప్లే సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అయినటువంటి '14' చిత్రం కచ్చితంగా మంచి హిట్ కొడుతుంది. కొత్త కథతో ఈ సినిమా తెరకెక్కించడం చాలా ఆనందమని కొనియాడారు. రొమంటిక్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో నోయల్, విషాక ధీమాన్ ప్రధాన పాత్రలు పోషించగా, రతన్, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగర్, రూపాలక్ష్మి తదితరులు నటించారు. ఈ చిత్రానికి కళ్యాణ్ నాయక్ పాటలు అందించగా ఆదిత్య భార్గవ్ మాటలు రాశారు.






# 'కల్కి 2898 ఎడి'లో ఇద్దరు లెజెండ్స్

ఇండియన్ సినిమాకి చెందిన

'కల్కి 2898 ఎడి'లో ఇద్దరు లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్‌ను 39 సంవత్సరాల తర్వాత ఒకచోట చేర్చిన మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898ఎడి' హైలీ యాంటిసిపేటెడ్ మాగ్నమ్ ఓపస్ కల్కి 2098ఎడి యూనిక్ స్టోరీ లైన్, థీమ్, బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్‌తో ఇండియన్ సినిమాలో చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమా అన్ని రైట్స్ రీజన్స్‌తో సంచలనం సృష్టిస్తోంది. కల్కి 2898 ఎడి మోస్ట్ ఎక్సయింటింగ్ అంశాలలో ఒకటి ఇండియన్ సినిమాకు చెందిన ఇద్దరు లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ 39 సంవత్సరాల తర్వాత రీయూనియన్ కావడం. వీరిద్దరూ 1985 కల్ట్ క్లాసిక్ గెరాఫ్తార్‌లో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. బ్రదర్స్ కరణ్, కిషన్ పాత్రలను పోషించారు. సెప్టెంబరు 13, 1985న విడుదలైన చిత్రం నేటికీ అందరికీ ఇష్టమైన క్లాసిక్‌గా నిలిచింది. కల్కి 2898 ఎడిలో కమల్ హాసన్ సుప్రీం యాస్కిన్ పాత్రను పోషించారు. ఈ క్యారెక్టర్‌లో కమల్ హాసన్ లుక్, గెటప్ అందరినీ చాలా సర్ప్రైజ్ చేసింది. సుప్రీం యాస్కిన్ క్యారెక్టర్‌లో కమల్ హాసన్ మేకోవర్ అన్ బిలివబుల్ అండ్ స్టన్నింగ్‌గా వుంది. మునుపెన్నడూ చూడని మైండ్ బ్లోయింగ్ అవతార్‌లో అద్భుతంగా అలరించబోతున్నారు కమల్ హాసన్. ఇందులో అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా కనిపించనున్నారు. ఈ లెజెండరీ స్టార్స్‌ని ఒకే ఫ్రేమ్‌లో కలిపి ఈ చిత్రం అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుంది. రెండు పాత్రల గ్లింప్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి, చాలా ఆసక్తిని రేకెత్తించాయి. సినిమా కోసం అంచనాలను పెంచాయి. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ ఎక్సయిట్మెంట్ పెరుగుతూనే ఉంది. కల్కి వినూత్న కథాంశం, స్టార్-స్టడెడ్ లైనప్‌తో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ ఆన్-స్క్రీన్ రీయునియన్ చూసే అవకాశం కోసం అభిమానులు, ప్రేక్షకు లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కల్కి 2898ఎడి ఇండియన్ సినిమాపై గొప్ప ప్రభావాన్ని చూపడానికి సిద్ధంగా ఉంది. ఇది లెజెండరీ ట్యాలెంట్, భారతీయ పురాణాలను డిస్టోపియన్ ఫ్యూచర్‌తో బ్లెండ్ చేసిన గ్రౌండ్ బ్రేకింగ్ స్టోరీ టెల్లింగ్‌ని అందిస్తోంది. విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతి మువీస్, ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కల్కి 2898ఎడి జూన్ 27, 2024న థియేటర్లలోకి రానుంది. ఈ మాగ్నమ్ ఓపస్‌లో బెగ్గెస్ట్ స్టార్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ రోల్స్ పోషిస్తున్నారు.



# 'డబుల్ ఇస్మార్ట్' టైటిల్ సాంగ్ షూటింగ్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ మూవీకి సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్'తో తిరిగి వస్తున్నారు. ఈ కొత్త వెంచర్ గ్రిప్పింగ్ స్టోరీలైన్, హై - ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఎక్సయిట్మెంట్, ఎంటర్టైన్మెంట్‌ని న్యూలెవల్‌కి పెంచుతుందని ప్రామిస్ చేస్తోంది. సంజయ్ దత్ విలన్‌గా చేరడం వలన స్టార్ పవర్ లేయర్‌ని యాడ్ చేస్తూ ఈ ప్రాజెక్ట్ ఇండియా సినిమాస్‌లో మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లో ఒకటిగా నిలిచింది. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. ఇది సినిమా విడుదలకు పెర్ఫెక్ట్ టైం. ఈరోజు 50 రోజుల కౌంట్‌డౌన్‌ను మార్కింగ్ చేస్తూ మేకర్స్ రామ్ పోతినేని స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. తన ఊజ్‌స్వాగ్ అండ్ స్టైల్‌తో శంకర్ పాత్రకు ప్రాణం పోశారు రామ్ పోతినేని. టైటిల్ సాంగ్ షూట్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది, ఇది ప్రేక్షకులకు విజువల్, ఆడిటరీ ట్రీట్ ఉండేలా చూసేందుకు టీమ్ కేర్ తీసుకుంటుంది. పక్కా చార్ట్‌బస్టర్ అయ్యే ఈ పాటలో రామ్ పోతినేని సిగ్నేచర్ ఎనర్జిటిక్ స్టైల్‌లో ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్‌మూవ్‌లు, విజువల్స్ అద్భుతంగా ఉండబోతున్నాయి. మణిశర్మ కంపోజ్ చేసిన ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌కు జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. త్వరలోసాంగ్ రిలీజ్ గురించి ఆఫీషియల్ అనౌన్స్మెంట్ రానుంది. రామ్‌కు జోడిగా కావ్య థాపర్ నటిస్తోంది. ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, ఛార్మికౌర్ నిర్మించారు. సామ్‌కె నాయుడు, జియాని జియోనెలి సినిమాటోగ్రాఫర్‌లు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్ట్ 15న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నటీనటులు : రామ్ పోతినేని, సంజయ్ దత్, కావ్యథాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్.



# మహిళా సంఘాల భాగస్వామ్యంతో నీటివనరుల అభివృద్ధి



గ్రామీణ, పట్టణ నీటిసరఫరా నియంత్రణ, నిర్వహణ విధాన రూపకల్పన చేయండి

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో 75వేల నీటివనరుల నిర్మాణం

కేంద్ర కేబినెట్ సెక్రటరీ డాక్టర్ రాజీవ్‌గౌబా

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** నారిశక్తి సే జలశక్తి అభియాన్ ఇతివృత్తంతో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ నీటివనరుల సంరక్షణ అభివృద్ధి చేయడానికి రాష్ట్రప్రభుత్వాలు కార్యచరణ రూపొందించాలని కేంద్ర కెబినెట్ సెక్రటరీ డాక్టర్ రాజీవ్‌గౌబా అన్నారు. దేశంలోని మహిళా సంఘాలకు నీటివనరుల సంరక్షణ, అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాలను ఇవ్వాలని గురువారం జల శక్తి అభియాన్‌పై దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యకార్యదర్శులు, నీటి పారుదల కార్యదర్శులతో విడియో కాన్ఫరెన్స్ సమావేశం లో ఆయన ఆదేశాలు జారీచేశారు. నీటి వినియోగంపై మహిళలపాత్ర పెంచాలని అప్పుడే వాటి సంరక్షణకు వీలవుతుం దని ఆయన చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో నీటి వనరుల దురాక్రమణలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని అంతే కాకుండా అవి తాగునీటికి యో గ్యం గా ఉండేలా కాలుష్యరహితంగా ఉంచేందుకు చర్యలు కూడా తీసుకోవాలని రాజీవ్‌గౌభా మాం్గనిర్దేశం చేశారు. వర్షపునీటి సంరక్షణ నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలని భూగర్భజలాల నీటి మట్టం పెరుగుదల రీచార్జ్ కోసం ఎక్కడి స్థానిక పరిస్థితులను బట్టి నిపుణుల సహకారంతో విధానాల రూపకల్పన చేయాలని కోరారు. నీటి వనరుల వినియోగం కోసం శాస్త్రీయ ప్రణాళికలను రూపొందించాలని వనరుల వివరాలను జియో ట్యాగింగ్ చేయాలని గౌబా ఆదేశాలు జారీచేశారు. అభివృద్ధి మరమ్మతు చేపట్టాల్సిన నీటివనరులను గుర్తించి వాటి వివరాలు రికార్డుచేసుకొని ఉపాధిహామీ, కాంపా ఫైనాన్స్ కమీషన్ తదితర పథకాల కింద లభించే నిధులను నీటి సంరక్షణ కార్య క్రమాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. గ్రామీణ,పట్టణ నీటి సరఫరా విధానం కోసం నీటివనరుల నియంత్రణ నిర్వహణ విధాన రూపకల్పన చేప ట్టా లని సూచించారు. సరైన క్లోరినేషన్ చేసి తాగునీటి సరఫరా చేయాలని ఆయన కోరారు. నీటివనరుల అభివృద్ధిలో భాగంగా చెరువులు కుంటు పూడికలు తీయాలని భూగర్భ జలాల రీచార్జ్ కోసం బోర్‌వెల్స్ కొత్తవి వేసే విషయంలో కఠినంగా వాల్టా చట్టంను అమలు చేయాలని కోరారు. నీటివనరలు జియో ట్యాగింగ్ చేయాలని అంతే కాకుండా వాటి పరివాహక ప్రాంతంలో మొక్కలు పెం చాలని సూచించారు. నదుల పునర్జీవనం వంటివి జలశక్తి అభియాన్‌లో ముఖ్యమైనవని ఆయన సూచించారు. ఆజాద్‌కీ అమృత్‌సరోవర్ పథకంలో భాగంగా దేశంలోని 735 జిల్లాలో కొత్త నీటివనరుల నిర్మాణం బాగాజరిగిందని ఆయన కొనియాడారు. తెలంగాణలో 34 జిల్లాలో చెరువుల చుట్ట ఔషధమొక్కలు కూడా నాటినారని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతి కుమారిని, పంచా యతీరాజ్ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాను ఇరి గేషన్ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్‌ను కేంద్ర కాబినెట్ సెక్రటరీ రాజీవ్‌గౌబా అభి నందించారు.

# కూతురుపై కన్నేశాడని భర్తను గొడ్డలితో నరికేసింది

## కూతుళ్లతో కలిసి పోలీసులకు సమాచారమిచ్చిన భార్య

**చౌటకూరు, జూన్ 27, ప్రభాతవార్త:** మద్యానికి బానిసై వావివరసలు మరిచిన భర్త కన్న కూతురిపై కన్నేయడంతో తట్టుకోలేని భార్య.. భర్తను గొడ్డలితో నరికి చంపిన సంఘటన బుధవారం అర్ధరాత్రి సుల్తాన్‌పూర్‌లో జరిగింది. జోగిపేట సిఐ అనిల్‌కుమార్ కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం లోని సుల్తాన్‌పూర్‌కు చెందిన మాణయ్య, ఇందిరలకు ఇద్దరు కూతుళ్లు, ఓ కొడుకు. పెద్దకుమార్తె భర్త మృతి చెందడంతో సంగారెడ్డిలో అడ్డకూలీగా పనులు చేసుకుంటూ తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. మద్యానికి బానిసైన తండ్రి కన్న కూతురుతో బుధవారంరాత్రి అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని జీర్ణించుకోలేక భార్య ఇందిర.. భర్తను గొడ్డలితో నరికి చంపేసింది. ఇదిలా ఉండగా.. భర్తను చంపినట్లు భార్య తన కూతుళ్లతో కలిసి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అనిల్‌కుమార్ వివరించారు.

# భూవివాదంతో రైతు దారుణహత్య

## లక్ష్మాపూర్‌లో పొలం గట్టు వివాదం

**రామాయంపేట, జూన్ 27, ప్రభాతవార్త:** పొలం గట్టు వివాదంలో రైతు దారుణ హత్యకు గురైన ఘటన మెదక్ జిల్లాలో సంచలనం సృష్టించింది. పోలీసుల కథనం ప్రకారం.. రామాయంపేట మండలం లక్ష్మాపూర్‌కు చెందిన రైతు రాగుల అశోక్ పొలం వద్ద దారుణహత్యకు గురయ్యారు. గురువారం ఉదయం పొలం పనులకు వెళ్లిన అశోక్‌ను పక్క పొలానికి చెందిన చేకూరి రమేష్ అతని కుటుంబసభ్యులు బండరాయితో కొట్టి హత్య చేశారని పోలీసులు తెలిపారు. కొంత కాలంగా అశోక్, రమేష్ కుటుంబాల మధ్య పొలం గట్టు వివాదం కొనసాగుతున్నది. గురువారం పొలం వద్దకు వెళ్లిన అశోక్‌తో రమేష్ కుటుంబసభ్యులు గొడవపడి పరస్పరం దాడులు చేసుకున్నారు. ఇదే క్రమంలో అశోక్ తలపై బండరాయితో కొట్టి రమేష్ కుటుంబ సభ్యులు హత్య చేశారు. మృత దేహాన్ని రామాయంపేట ప్రభుత్వా సుపత్రికి తరలించారు. నింది తులైన రమేష్ కు టుంబ సభ్యులు పరారీలో ఉన్నారు. ఘట నాస్థలాన్ని తూప్రాన్ డిఎస్పీ వెంకట్‌రెడ్డి, రామా యం పేట సర్కిల్ ఇన్‌స్పె క్టర్ వెంకటరాజాగౌడ్, ఎస్ఐ రంజిత్ పరిశీలించారు.



హత్యకు గురైన రైతు అశోక్ (ఫైల్)

# బిఆర్ఎస్ తెచ్చిన ప్రతి పథకంలో కెసిఆర్ ఎ-1 ముద్దాయి

అసెంబ్లీలో చర్చించేందుకు బిఆర్ఎస్‌కు ఏ అంశమూ దొరకడం లేదు

టిపిసిసి అధికారప్రతినిధి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెచ్చిన ప్రతి పథకంలో ఆపార్టీ అధినేత మాజీ సిఎం కెసిఆర్ ప్రధమ ముద్దాయిగా ఉన్నారని టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. గురువారం సెక్రటరేరియట్‌లోని మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ పవర్ కమీషన్‌పై మేము దొంగతం చేస్తాం కానీ మమ్మల్ని ఎవరు అడగొద్దు అనేలా బిఆర్ఎస్ వాదన ఉందని ఎద్దేవా చేశారు. ఏకమిషన్ వేసినా కమీషన్ ప్రశ్నిచండం ఎదురుదాడి చేయడం అలవాటుగా మారిందని దయాకర్ మండిపడ్డారు. విద్యుత్ కమిషన్ విషయంలో హైకోర్టు ఆదేశాల ప్రకారం నడుచు కుందామని సూచించారు. ఏ కమిషన్ వేసినా దానికిసమాధనం చెబుతామని బిఆర్ఎస్ నేతలు అన్నారని గతం ను దయాకర్ గుర్తుచేశారు. ఎందుకు హైకోర్టు ను ఆశ్రయిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మీ నాయకుడు అసెంబ్లీకి రాడు ఆయన వస్తే ప్రతి విషయం చట్టసభల్లోనే చర్చిస్తామని దయాకర్ తెలిపారు. అసెంబ్లీలో ఏ అంశం ఎత్తుకోవాలో తెలియని పరిస్థితిలో బిఆర్ఎస్ ఉందని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీ రాజశేఖర్‌రెడ్డి తరువాత రేవంత్‌రెడ్డి సర్కార్ మాత్రమే చేసిందని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని కీర్తించారు. ఫ్రీబస్సు విషయంలో ఆటో డ్రైవర్లను ఎగదోశారు దీనితో మహిళల ఆగ్రహంకు బిఆర్ఎస్ నేతలు గురైనారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు రైతుభరోసా, రైతురుణమాఫీ, ఫ్రీబస్సు పథకంలో ఏమైనా లోపాలు ఉంటే సూచనలు ఇవ్వాలని కానీ విమర్శలు చేయవద్దని ఆయన సలహా ఇచ్చారు. ప్రభుత్వం అబాసు పాలు చేసే ట్రాప్‌లో నిరుద్యోగులు పడొద్దని ఆయన హితవు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ఆరుగ్యారెంటీలను అమలు చేస్తున్నా మని దయాకర్ వివరించారు. కమీషన్లను తప్పుపట్టడం విచారణలను తప్పు పట్టడం తగదని ఆయన తెలిపారు.

# నిద్రిస్తున్న వ్యక్తిపై దూసుకెళ్లిన జెసిబి

## బెంగాల్‌కు చెందిన గోపాల్ సర్ధార్ మృతి

**చేర్యాల, జూన్ 27, ప్రభాతవార్త:** నిద్రిస్తున్న వ్యక్తిపై జేసిబీ దూసుకెళ్ళడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పాత దొమ్మాటలో చోటుచేసుకుంది. మృతుని సన్నిహితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చేర్యాల మండల అర్జునపట్ల గ్రామం శివారులో ఉన్న సింప్లిప్రెష్ అనే కంపెనీలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన గోపాల్ సర్ధార్ (50) కూలి పని కోసం సుమారు రెండు నెలల క్రితం వచ్చారని తెలిపారు. రోజు కూలిపని చేసుకుంటున్న క్రమంలో గురువారం తనకు ఒళ్లు నొప్పులుగా ఉన్నాయని పాత దొమ్మాట చెరువు కట్టకు ఒరిగి నిద్రిస్తున్న సమయంలో కట్టమీదు నుండి అతివేగంగా వస్తున్న జేసిబి అదుపుతప్పి గోపాల్‌పై వెళ్ళడంతో తను అక్కడికక్కడే మృతిచెందాడని పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడున్నారు. చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లు కొట్టివేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 27:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం చోటు చేసుకుంది. కేసులో కీలక నిందితులైన తిరుపతన్న, భుజంగరావు, ప్రణీత్‌రావు బెయిల్ పిటీషన్లపై నాంపల్లి కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ మేరకు నిందితులకు బెయిల్ పిటీషన్లను ధర్మాసనం కొట్టివేసింది. కాగా, ఈ కేసులో సమగ్ర సాక్షాలను పోలీసు ఉనతాధికారులు మొత్తం మూడు బాక్సుల్లో కోర్టుకు సమర్పించారు. ఇందులో హార్డ్‌డిస్క్‌లు, సీడీ, పెన్‌డ్రైవల్‌లు ఉన్నాయి. ఈ క్రమంలో తాము 90 రోజుల జ్యూడీషియల్ రిమాండ్‌ను పూర్తి చేసుకున్నామని, దర్యాప్తు అధికారులు చార్జిషీట్‌ను దాఖలు చేయకపోవడంతో తమకు బెయిల్ ఇవ్వాలని కోర్టుకు తిరుపతన్న, భుజంగరావు, ప్రణీత్‌రావు విజ్ఞప్తి చేశారు. అయితే, సరైన దారిలో విచారణ కొనసాగుతోందని, ఇలాంటి టైంలో నిందితులకు బెయిల్ ఇవ్వడం సరికాదని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఒకవేళ నిందితులు బయటకు వస్తే దర్యాప్తునకు ఆటంకం కలిగించే ప్రమాదం ఉందంటూ తన వాదనలు వినిపించారు. ఆయన వాదనను ఏకీభవించిన నాంపల్లి కోర్టు నిందితుల బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# కాజీపేట బైపాస్ లైన్ పనులు, సికిందరాబాద్-కాజీపేట సెక్షన్ తనిఖీ

## ద.మ.రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 27, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ పురోగతిలో ఉన్న కాజీపేట బైపాస్ లైన్ పనులు, కాజీపేట, వరంగల్ స్టేషన్ పునరాభివృద్ధి పనులను గురువారం సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఎం భరతేష్ కుమార్ జైన్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి తనిఖీ చేశారు. జోన్‌లో రైళ్ల రాకపోకలను సులభతరం చేయడానికి ప్లాన్ చేసిన ప్రధాన బైపాస్ లైన్లలో కాజీపేట బైపాస్ లైన్ ఒకటి. దక్షిణ మధ్య రైల్వేలో కాజీపేట ప్రధాన జంక్షన్ స్టేషన్. ఈ జంక్షన్ సికింద్రాబాద్...న్యూఢిల్లి, సికింద్రాబాద్, న్యూఢిల్లీ...చెన్నై, సికింద్రాబాద్...హౌరా మధ్య రైళ్లను కలుపుతుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ క్లిష్టమైన విభాగంలో రైలు కదలికలను మరింత సులభతరం చేయడానికి, రైలు కదలికల సామర్థ్యాన్ని పెంచేందుకు బైపాస్ లైన్ చేపట్టింది. రూ. 125 కోట్లకు పైగా అంచనా వ్యయంతో 21.47 కిలో మీటర్ల నిడివితో బైపాస్ లైన్‌ను నిర్మిస్తున్నారు. ఈ అభివృద్ధి పనులను జీఎం త్వరిత గతిన పూర్తి చేసి ప్రారంభించేందుకు విస్తృతంగా తనిఖీ చేసి అధికారులతో సమీక్షించారు. అంతకు ముందు జీఎం అరుణ్‌కుమార్ జైన్ సికింద్రాబాద్ నుంచి కాజీపేట సెక్షన్ వరకు రైలు మార్గాన్ని లోకో క్యాబిన్‌లో ప్రయాణిస్తూ తనిఖీ చేశారు. ట్రాక్, వంతెన, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వాహణకు సంబంధించిన భద్రతా అంశాలను పరిశీలించారు. అదేవిధంగా జీఎం కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులను పరిశీలించారు. కాజీపేట స్టేషన్‌లోని క్రూ బుకింగ్ లాబీ, రన్నింగ్ రూమ్‌ను జీఎం పరిశీలించారు.



ట్రాక్ పనులను పరిశీలిస్తున్న జీఎం అరుణ్‌కుమార్‌జైన్ ఇతర అధికారులు



# రాహుల్ ప్రతిపక్ష నేతగా ప్రజలకు న్యాయం చేస్తారు

## మాజీ ఎంపి హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ ప్రతిపక్షనేతగా ప్రజలకు న్యాయం చేస్తాడని ఇక నుంచి పాలకపక్షం వివాదాస్పద ప్రజా వ్యతిరేక చట్టాలు చేయకుండా ఆయన నిరంతరం ప్రజారక్షకుడిగా వుంటారని మాజీ పిసిసి అధ్యక్షుడు మాజీ ఎంపి వత్తుపుల్ల హనుమంతరావు ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఎట్టకేలకు రాహుల్ ప్రతిపక్షనేత కావడంతో ప్రజలు ఆనందపడుతున్నారని ఆయన అన్నారు. పార్లమెంట్‌లో బడుగు బలహీన వర్గాల కోసం ఆయన గొంతు విప్పుతారని వి,హెచ్ అన్నారు. రాహుల్‌గాంధీ ప్రతిపక్షలీడర్‌గానే అన్ని విధాలుగా అర్హులని ఆయన భాష్యం చెప్పారు. రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నాయకుడుగా ప్రజసమస్యల పరిష్కారంలో సఫలమవుతారని ఆయనకు నాశుభాకాంక్షలని వత్తుపుల్ల అన్నారు. కులగణన కేంద్రప్రభుత్వంతో చేపట్టడానికి రాహుల్ పూనుకోవానలి ఆయన సూచించారు. రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసి భారత్ జోడోయాత్రను సఫలం చేశారని కులగణన చేపట్టాలని అపుడే విశాల ప్రజారాశులకున్యాయం జరుగుతుందని ఆయన గ్రహించారని విహెచ్ వివరించారు. ద్వేషంకు బదులు ప్రేమను పెంచి పంచాలని రాహుల్ నమ్మకం అని ఆదిశగా ఆయన ప్రతిపక్షనేతగా రాణిస్తారని విహెచ్ అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోట్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆదాయపన్ను పరిమితి పెంచాలి

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌కు

తెలంగాణ ఎంప్లాయిస్ జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆదాయ పన్ను పరిమితిని పెంచాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ నేతలు గురువారం కేంద హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి విజ్ఞప్తి చేశారు. ఎంప్లాయిస్ జేఏసీ నేతలు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏ శ్రీనివాసరావు, టీఎన్‌జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు, టీఎన్‌జీవో, జీటీవో నాయకులు లక్ష్మణ్, సత్యనారాయణగౌడ్, రామారావు, నరహరి తదితరులు కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆదాయపన్ను పరిమితిని పెంచాలని కోరారు. అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని దేశ వ్యాప్తంగా ప్రవేశ పెట్టాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# కడెం ప్రాజెక్టు హరిత టూరిజం హోటల్‌ను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వొద్దు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిపిఐ నేత చాడ వెంకట్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు వద్దనున్న హరిత టూరిజం హోటల్‌ను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకుండా చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం లేఖ రాశారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పర్యాటక ప్రాంతాల్లో ప్రభుత్వం భూమి ఇచ్చి హరిత టూరిజం హోటల్స్‌ను ఏర్పాటు చేసిందని చాడ లేఖలో గుర్తు చేశారు. ఆ హోటల్స్ నడుపుటకు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేశారని అన్నారు. ఆ హోటల్స్ కూడా లాభాల బాటలోనే నడుస్తున్నాయని గుర్తు చేశారు. అందులో నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు వద్దనున్న హరిత టూరిజం హోటల్ కూడా లాభాటలోనే నడుస్తుందని.. ఈ హోటల్‌ను ప్రైవేటు పరం చేయడానికి కొంతమంది అధికారులు, బయటి వ్యక్తులతో కుమ్మక్కై ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఈవిషయంపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని.. ఒకవేళ ప్రభుత్వానికి టూరిజం తరపున నడుస్తున్న హోటల్స్‌ను ప్రైవేటుపరం చేయాలనే ఆలోచన ఉంటే.. అలాంటి ఆలోచనను విరమించుకోవాలని కోరారు. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అప్పుడు ఈ హోటల్‌సను ఏర్పాటు చేయడం జరిగిందని.. అవసరమైతే ఇంకా చాలా పర్యాటక కేంద్రాల వద్ద హోటల్స్ నిర్మాణం చేపట్టాలని చాడ వెంకట్‌రెడ్డి లేఖలో కోరారు. ఈ నేపథ్యంలో కడెం ప్రాజెక్టు వద్ద ఉన్న హరిత టూరిజం హోటల్‌ను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకొని, టూరిజం తరపున నడిచేవిధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో కోరారు.

# జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

## గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టిడబ్ల్యుజెఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో జర్నలిస్టు పిల్లలకి 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సంఘం నేతలు గురువారం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి విజ్ఞప్తి చేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకి మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది.. అలాగే క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులేనని సంఘం నేతలు బుర్రా వెంకటేశం దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర కేంద్రంతోపాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ వేతనాలు ఉండటంతో వారు ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. గురుకులాల్లో జర్నలిస్టు పిల్లలకి ప్రత్యేక కోటాను కేటాయించి.. అడ్మిషన్లను ఇవ్వాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో చదువుకునే జర్నలిస్టు పిల్లలకి ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్ జారీ చేసి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తరపున ప్రత్యేక చొరవ తీసుకొని తమకు సహకారం అందించాలని కోరారు. జర్నలిస్టు సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు బుర్రా వెంకటేశంని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్టు సంఘం నేతలు తెలిపారు.

# కోడలిని కడతేర్చిన అత్త



వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి శ్రీనివాస్

**హైదరాబాద్ (అత్తాపూర్) జూన్ 27, ప్రభాతవార్త:** ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎసిపి శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ వెంకటరామిరెడ్డి వివరాల ప్రకారం.. అత్తాపూర్ పరిధిలోని హసన్ నగర్‌లో ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడంతో మృతురాలి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. అయితే పోలీసుల విచారణలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. సంగారెడ్డికి చెందిన పర్వీనా బేగంతో 10 ఏళ్ల క్రితం అబ్బాస్‌తో పెళ్లి జరిగింది. వీరికి ఇద్దరు బాబులు కూడా ఉన్నారు. గత కొన్ని రోజులుగా కుటుంబంలో కలహాలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కోడల్ని ఛాయ్ పెట్టామని అడగడంతో కోడలు నిరాకరిండంతో మొదటి నుండే కక్షగట్టిన అత్తా అజ్మీరాబేగం క్షణికావేశానికి గురై కోడల్ని చున్నీతో గొంతు బిగించి హత మార్చినట్లు ఒప్పకుంది. దీంతో అత్తతోపాటు ఇంకా ఎవరైన హత్యలో పాల్గొన్నరా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలిసులు వెల్లడించారు.

# రెండు రోజుల్లో ముగియనున్న ఇంటర్ మొదటి విడత అడ్మిషన్లు

## ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో పూర్తయిన ప్రక్రియ

ప్రభుత్వ కాలేజీల్లో ఇప్పటివరకు చేరిన విద్యార్థులు 48వేల మంది

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో మొదటివిడత అడ్మిషన్ల ప్రక్రియ మరో రెండు రోజుల్లో (జూన్ 30తో) ముగియనుంది. రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మే 8న ఇంటర్ బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్‌ను జారీ చేసింది. మే 9 నుంచి జూన్ 30 వరకు మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి ప్రకటించారు. మే 9 నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలోలన అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో మే నెలాఖరు నాటికి అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసుకొని జూనన 1 నుంచే క్లాసులను ప్రారంభించాయి. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మాత్రం ఇప్పటి వరకు కేవలం 48వేల మంది విద్యార్థులు మాత్రమే చేరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసే లెక్చరర్లు ఈ నెల 17 వరకు మూల్యాంకనంతోపాటు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో ఉన్నారు. వారు కాలేజీలకి వచ్చి పాఠాలు బోధించడం ఇప్పుడిప్పుడే ప్రారంభిస్తున్నారు. ఈ నెల 25 వరకు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలకి పాఠ్యపుస్తకాలు చేరాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జులై 1 నుంచి పూర్తిస్థాయిలో క్లాసులు ప్రారంభం కానున్నాయి. అంటే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల కంటే నెల రోజులు ఆలస్యంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో క్లాసులు ప్రారంభం అవుతున్నాయి.

జూన్ 1 నుంచే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులను ప్రారంభించనున్నట్టు షెడ్యూల్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్, కేజీబీవీలు, కంపోజిట్ కాలేజీలు అన్ని కూడా ఈ షెడ్యూల్‌ను అమలు చేయాలని బోర్డు కార్యదర్శి ఉత్తర్వులో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఆయా కాలేజీల్లో ఎన్ని సెక్షన్లకు అనుమతి ఉంది.. ఎన్ని సీట్లకు అనుమతి ఉందనే విషయాన్ని కాలేజీ ఎంట్రన్స్‌లో స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ కూడా ఆయా కాలేజీలు ఏ ఏ కోర్సులో ఎంత మంది చేరారు.. ఇంకా ఎన్ని సీట్లు ఖాళీ ఉన్నాయో తప్పకుండా రాయాలని సూచించారు. కాలేజీలు ప్రతి సెక్షన్‌లో 88 మందికి మించి అడ్మిషన్లు తీసుకోరాదని స్పష్టం చేశారు. అదనపు సెక్షన్లకు అనుమతి తీసుకున్న తరువాతనే అడ్మిషన్లను చేపట్టాలని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించిన కాలేజీలకు పెనాల్టీలను విధించడమే కాకుండా గుర్తింపు రద్దు చేసే అవకాశాలను పరిశీలించనున్నట్టు బోర్డు కార్యదర్శి షెడ్యూల్ జారీలో స్పష్టం చేశారు. అడ్మిషన్ తీసుకునే ప్రతి విద్యార్థి ఆధార్ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎస్సీ-15 శాతం, ఎస్టీ-10 శాతం, బీసీ-29 శాతం, పీహెచ్‌సీ-5 శాతం, ఎన్‌సీసీ, స్పోర్ట్స్-5 శాతం, ఎక్స్‌సర్వీస్ మెన్-3 శాతం, ఈడబ్ల్యూఎస్-10 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని.. 33 శాతం బాలికలకు రిజర్వేషన్లను అమలు చేయాలని పేర్కొన్నారు.



## అఫ్ఘాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌కు మందలింపు

**ఢిల్లీ:** ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి నందుకు గాను ఆఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మందలించింది. ప్రస్తుత ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో బ్యాట్‌ను నేలకేసి కొట్టినందుకు గాను మందలింపుతో పాటు, ఓ డి మెరిట్ పాయింట్‌ను ఫైన్‌గా విధించింది. 24 నెలల వ్యవధిలో రషీద్ చేసిన మొదటి తప్పిదం కావడంతో ఇండియన్ క్రికెట్ కౌన్సిల్ స్వల్ప చర్యలతో సరిపెట్టింది. బ్యాట్‌ను నేలకేసి కొట్టడం ఐసీసీ ప్రవర్తనా నియమావళిలి లోని ఆర్టికల్ 2.9 ఉల్లంఘన కిందికి వస్తుంది. దీన్ని లెవెల్ 1 తప్పిదంగా పరిగణిస్తారు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఫ్గనిస్థాన్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో రషీద్ తన బ్యాట్‌ను కోపంతో నేలకేసి కొట్టాడు. ఆ సందర్భంలో తన బ్యాటింగ్ భాగస్వామి కరీం జనత్ స్ట్రైక్‌ను తరస్కరించినందుకు (రెండో పరుగు) గాను రషీద్ బ్యాట్‌ను నేలకేసి కొట్టాడు. ఆ మ్యాచ్‌లో ఆఫ్గన్ విజయం సాధించి సెమీ ఫైనల్‌కు చేరింది.

# తొలిసారి ఫైనల్స్‌కు దక్షిణాఫ్రికా



### మట్టికరచిన సంచలనాల అఫ్ఘానిస్థాన్

## 8.5 ఓవర్లలో సఫారీల ఘన విజయం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ప్రపంచ కప్-2024, ఎడిషన్ 9లో దక్షిణాఫ్రికా ఫైనల్‌కు దూసుకెళ్లింది. కీలక మ్యాచ్‌లో ఆల్ రౌండర్ ప్రదర్శనతో ఆఫ్గనిస్థాన్ నిర్దేశించిన 56 పరుగులు స్వల్ప లక్ష్యాన్ని 8.5 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 4 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఛేదించింది. ఈ వరల్డ్ కప్‌లో సంచలనాలతో అదరగొడుతూ తిరుగులేని ఆధిక్యతను ప్రదర్శిస్తూ వస్తున్న ఆఫ్గనిస్థాన్ సెమీ ఫైనల్స్‌లో మాత్రం చేతులెత్తేశారు. దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి వార్ వన్‌సైడ్ అన్నట్లుగా సాగింది. సఫరీ బౌలర్లు జాన్సెన్, షంసీ పదునైన బంతులకు కాబూలీలు స్వల్ప పరుగులకే మట్టి కరిచారు. ఫలితంగా ఆఫ్గనిస్థాన్ 11.5 ఓవర్లలో 56 పరుగులకే ఆలౌట్‌తో కుప్పకూలింది. దీంతో టీ 20 ప్రపంచ కప్ చరిత్రల అతి తక్కువ స్కోర్ చేసిన జట్టుగా ఆఫ్గన్ నిలిచింది. దీంతో టీ 20 వరల్డ్ కప్ చరిత్రలోనే తొలిసారిగా దక్షిణాఫ్రికా ఫైనల్స్‌కు చేరింది. ట్రినిడాడ్‌లో గురువారం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న సెమీస్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌ను ఎంచుకున్న ఆఫ్గనిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ నమ్మకన్ని బ్యాటర్లు వమ్ము చేశారు. సఫారీ బౌలర్లు చుక్కలు చూపించడంతో తొలి ఓవర్‌లోని మొదటి వికెట్ కోల్పోయిన కాబూలీలు ఏ దశలోనూ కోలుకోలేకపోయారు. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ వికెట్‌ను పడగొట్టి మార్కో జాన్సెన్ కాబూలీలను దెబ్బతీశాడు. దక్షిణాఫ్రికా బౌలర్లు నిప్పులు చెరిగేలా బంతులు సంధించడంతో ముగ్గురు బ్యాటర్లు కనీసం ఖాతా కూడా తెరువలేదు. తర్వాత వచ్చిన బ్యాటర్లను కుదురుకోనివ్వని దక్షిణాఫ్రికా బౌలర్లు 6 ఓవర్లు ముగిసే సరికి 6 వికెట్లు తీశారు. ఈ స్థితిలో కేవలం 29 పరుగులను మాత్రమే చేయగలిగింది. దీంతో తొలిసారి సెమీస్ ఆడిన ఆఫ్గనిస్థాన్ జట్టు 50 పరుగులు కూడా చేయడం కష్టమైంది. ఆఫ్గన్ బ్యాట్స్‌మెన్లలో అజ్మతుల్లా మినహా ఒక్కరు కూడా రెండంకెల స్కోర్ చేయకపోవడం గమనార్హం. ఓపెనర్లు రహమానుల్లా, మహ్మద్ నబీ, ఖరోటే డకౌట్ అయ్యారు. ఈ పరిస్థితులోన ఇబ్రహీం జర్దాన్ 5 బంతుల్లో 2 పరుగులు, గుల్బద్దీన్ నబీ 8 బంతుల్లో 9 పరుగులు, అజ్మతుల్లా ఒమర్జాయ్ 12 బంతుల్లో 10 పరుగులు, ఖరోటే 7 బంతుల్లో 2 పరుగులు, కరీం జన్నత్ 13 బంతుల్లో 8 పరుగులు నవీన్ హుల్ హక్ 8 బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేయంతో ఆఫ్గన్ స్కోరు 56 పరుగులకే పరిమితమైంది. ఇక సఫారీల బౌలర్లలో మార్కో జాన్సెన్ 3 వికెట్లు తీయగా, రబాడా ఒకే ఓవర్‌లో 2 వికెట్లు పడగొట్టాడు. తదుపరి 57 పరుగుల లక్ష్య ఛేదనరే బరిలోకి దిగిన దక్షిణాఫ్రికాకు శుభారంభం దక్క లేదు. ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. ఓపెనర్ డికాక్ కేవలం 8 బంతుల్లో 5 పరుగులకే వెనుదిరిగాడు. ఆఫ్గన్ బౌలర్ ఫారుఖీ దెబ్బకు డికాక్ వెవీలియన్‌కు చేరాడు. మరోవైపు ఆఫ్గన్ బౌలర్లు కూడా చురకత్తుల్లాంటి బంతులు సంధించారు. దీంతో మరో ఓపెనర్ హెంద్రిక్స్ 25 బంతుల్లో 29 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, వన్ డౌన్‌లో వచ్చిన మార్క్రమ్ 21 బంతుల్లో 23 పరుగులు, 4 ఫోర్లుతో కాస్త ఇబ్బంది పడ్డారు. కానీ ఆతర్వాత క్రీజులో నిలదొక్కుకుని ఆడారు. దీంతో 8.5 ఓవర్లలోనే ఒక వికెట్ నష్టానికి 60 పరుగులతో మ్యాచ్ చాలా సులువుగానే ముగిసింది. ఆఫ్గన్ బౌలర్లలో ఫరూకీ ఒక వికెట్ దక్కించుకున్నాడు.



## పారిస్ ఒలింపిక్స్‌లో హర్మన్ ప్రీత్ సారధ్యంలో భారత్ హాకీ జట్టు

**ఢిల్లీ:** పారిస్ వేదికగా వచ్చే నెల జరగబోయే ఒలింపిక్స్ పోటీల కోసం హర్మన్ ప్రీత్ సారధ్యంలో భారత్ హాకీ జట్టు ఏర్పాటైంది. ఈ మేరకు 16 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన హాకీ జట్టు వివరాలను హాకీ ఇండియా ప్రకటించింది. సీనియర్లు, కొత్త కుర్రాల కలియకతో కూడిన ఆటగాళ్లను ఎంపిక చేసింది. ఈ జట్టుకు హర్మన్ ప్రీత్ సింగ్ సారధిగా వ్యవహరించనున్నాడు. వెటరన్ గోల్‌కీపర్ పీఆర్ శ్రీజేశ్, మిడ్ ఫీల్డర్ మన్‌ప్రీత్ సింగ్ వంటి అనుభవజ్ఞులతో పాటు, జర్మన్ ప్రీత్, సంజయ్, రాజ్ కుమార్, అభిషేక్ వంటి కుర్రాళ్లకూ ఈ జట్టులో స్థానం కల్పించింది. టోక్యో ఒలింపిక్స్‌లో నెగ్గిన భారత్ పారిస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ బెల్జియం, ఆస్ట్రేలియా, అర్జెంటీనా, న్యూజిలాండ్, ఐర్లాండ్‌తో పూల్ బిలో ఉంది. జూలై 27న భారత్- న్యూజిలాండ్‌తో జరగనున్న మ్యాచ్‌తో పతక వేటను ఆరంభించనుంది.

## ఒలింపిక్స్‌కు 14 యేళ్ల భారత్ స్విమ్మర్



**ఢిల్లీ:** వచ్చే నెలలో ప్రారంభమవుతున్న పారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ తరపున అతి పిన్న వయస్సు కలిగిన అమ్మాయి బరిలోకి దిగుతోంది. ఒలింపిక్స్‌లోనే అతి పిన్న వయస్సురాలిగా కర్నాటకకు చెందిన 14 ఏళ్ల స్విమ్మర్ ధినిధి దేసింగు గుర్తింపు పొందనుంది. ధినిధి బాలిక 200 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో పోటీ పడుతోంది. భారత్ నుండి ఎవరూ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత ప్రమాణ సమయాన్ని అందులోలేకపోయారు. దాంతో చివరి అవకాశంగా అందుబాటులో ఉన్న రెండు యూనివర్సాలిటీ బెర్తలను భారత్ స్విమ్మింగ్ సమాఖ్య ఉపయోగించుకుంది. ఇక ధినిధి కాకుండా పురుషుల 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ ఈవెంట్‌లో స్విమ్మర్ శ్రీహరి నటరాజ్ భారత్ తరపున పారిస్ పోటీలో పాల్గొననున్నాడు.

# శ్రీలంకలో టీమిండియా టూర్

## జూలై 27న తొలి మ్యాచ్



**ఢిల్లీ:** శ్రీలంక టూరుకు టీమిండియా సిద్ధమైంది. శ్రీలంకలో వన్డేలు, టీ 20 సిరీస్ మ్యాచ్‌లో ఆడనుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ప్రస్తుతం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ప్రపంచ కప్-2024 టోర్నీ ఆడుతూ టీమిండియా బిజీ బిజీగా ఉంది. ఈ మెగా టోర్నీ తర్వాత వరుసగా జింబాబ్వే, శ్రీలంకలో పర్యటించనుంది. జింబాబ్వే షెడ్యూల్, ఈ పర్యటనలో పాల్గొనే జట్టును కూడా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ సిరీస్ తర్వాత జరగబోయే శ్రీలంక సిరీస్‌కు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా శ్రీలంక పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ టూర్‌లో భారత్ 3 వన్డేలు, 3 టీ 20 మ్యాచ్‌లు ఆడనుంది. మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌తో భారత్, శ్రీలంక పర్యటన ప్రారంభం కానుంది. సిరీస్‌లో మొదట టీ 20 జూలై 27వ తేదీన జరగనుండగా, చివరి రెండు మ్యాచ్‌లు వరుసగా జూలై 28, 30 తేదీల్లో జరగుతాయి. ఈ టీ 20 సిరీస్ అనంతరం అగస్టు 2, 4, 7 తేదీల్లో వరుసగా మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. కాగా ఈ పర్యటనలో సీనియర్లకు రెస్ట్ ఇచ్చేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయించింది. టీ 20 సిరీస్‌లో భాగంగా ఫస్ట్ మ్యాచ్ జూలై 27వ తేదీన, సెకండ్ మ్యాచ్ 28వ తేదీన, థర్డ్ మ్యాచ్ 30వ తేదీన, వన్డే సిరీస్‌లో భాగంగా అగస్టు 2వ తేదీన మొదటి మ్యాచ్, 4వ తేదీన రెండవ మ్యాచ్, 7వ తేదీన మూడో వన్డే మ్యాచ్ జరగనున్నాయి. భారత్ కాలమాన ప్రకారం టీ 20 మ్యాచ్‌లన్నీ సాయంత్రం 7.30 గంటలకు, వన్డే మ్యాచ్‌లు మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ ఆరు మ్యాచ్‌లకు వేదికలను ప్రకటించాల్సి ఉంది. శ్రీలంక జట్టుక వనిందు హసరంగా కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఇక భారత్ జట్టుకు కెప్టెన్‌గా ఎవరిని ఎంపిక చేస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. శ్రీలంకతో తలపడే టీమిండియా జట్టుకు హార్దిక్ పాండ్యా, శుభమాన్ గిల్, రాహుల్ కెప్టెన్సీ రేసులో ఉన్నారు.



## యుఎస్ ఓపెన్ సూపర్ ప్రిక్వార్టర్స్‌కు భారత్ ద్వయం

**ఢిల్లీ:** యూఎస్ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీ తొలి రోజు భారత్ షట్లర్లకు మిశ్రమ ఫలితాలు దక్కాయి. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ ద్వయం కృష్ణ ప్రసాద్-సాయి ప్రతీక్‌లు విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌కు చేరారు. కృష్ణ ప్రసాద్-సాయి ప్రతీక్‌ల ద్వయం 21-14, 21-11తో స్కాట్ గైల్డియ-పాల్ రియాండ్స్‌ను ఓడించి ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీల ర్యాలీ కొనసాగుతోంది. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు తర్వాత పుంజుకుని సరికొత్త రికార్డులను తీరగ రాశాయి. వరుసల కొత్త జీవన కాల గరిష్టాలను నెలకొల్పుతూ వస్తున్న సూచీలు, మరో కీలక మైలురాయిని అధిగమించాయి. సెన్సెక్స్ 79వేలు, నిఫ్టీటన 24వేల పాయింట్ల మార్కును దాటాయి. సరికొత్త రికార్డుల ఎగువనే ముగిశాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు దీనికి కారణం. చివరికి సెన్సెక్స్ 568.93 పాయింట్లు పెరిగి 79,243.18 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 175.70 పాయింట్లు పెరిగి 24,044.50 పాయింట్ల వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎన్‌టిపిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ముఖ్యంగా పెరిగాయి. ఎల్అండ్‌టి, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 85.57 డాలర్లు, బంగారం ఔన్సు 2323 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.45గా ఉంది. భారత సిమెంట్ తయారీ పరిశ్రమలో మరో కీలక ఒప్పందం ఖరారైంది. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌లో 23శాతం వాటాలు కొనుగోలు చేయనున్నట్లు అల్ట్రాటెక్ సిమెంట్స్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో అల్ట్రాటెక్ సిమెంట్ షేరు విలువ గురుంరా రూ.606.75 లాభపడి రూ.11,749 వద్ద ముగిసింది. ఇండియా సిమెంట్స్ షేరు కూ రూ.29.13 లాభంతో రూ.291.75 వద్ద ముగిసింది.



# దేశంలో తగ్గిన గృహ విక్రయాలు

**న్యూఢిల్లీ, జూన్ 27:** దేశంలో గృహ విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 8 శాతం విక్రయాలు క్షీణించాయి. ఇళ్ల విక్రయాల్లో తగ్గుదల నమోదు కావడం రెండేళ్లలో ఇదే తొలిసారి అని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ తెలిపింది. ఈ యేడాది జనవరి-మార్చి త్రైమాసికం మొదటి త్రైమాసికంలో 1,30,370 గృహాలు అమ్ముడవగా, రెండోత్రైమాసికంలో ఆ సంఖ్య 1,20,340కి తగ్గినట్లు పేర్కొంది. 2022లోనూ ఇలానే ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 15శాతం మేర విక్రయాలు క్షీణించాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో 99,550 ఇళ్ల విక్రయాలు జరగ్గా, రెండో త్రైమాసికంలో 84,925 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. అంతకుముందు త్రైమాసికంలో అధిక విక్రయాలు నమోదుకావడం ఈ యేడాది ఏప్రిల్-జూన్‌లో గృహ విక్రయాలు తగ్గుముఖం పట్టడానికి కారనమని కూడా తెలిపింది. దీంతోపాటు గతేడాది



ప్రాపర్టీల ధరలు భారీగా పెరగడమూ మరో కారణమని విశ్లేషించారు. ఈయేడాది జనవరి-మార్చి త్రైమాసికంతో పోలిస్తే రెండో త్రైమాసికం ఇళ్ల ధరలు 7శాతం మేర పెరిగాయని కూడా పేర్కొంది. గతేడాదితో పోల్చినప్పుడు ఈ పెరుగుదల 25శాతంగా ఉందని తెలిపింది. గత త్రైమాసికంతో పోలిస్తే, దేశ రాజధాని ప్రాంతంలో 10శాతం మేర పెరగ్గా, హైదరాబాద్ 9శాతం, బెంగళూరు 8శాతం ఈ పెరుగుదల ఉందని తెలిపింది. ధరలు స్థిరంగా ఉంటే రాబోయే నెల్లో గృహ విక్రయాలపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని పేర్కొంది. ఒక్క ఎన్‌సిఆర్ మినహా ముంబై, బెంగళూరు, పుణె, హైరదాబాద్, చెన్నై, కోల్‌కతా నగరాల్లో గృహ విక్రయాల్లో క్షీణత నమోదైనట్లు నివేదిక పేర్కొంది. గతేడాదితో పోలిస్తే హైదరాబాద్‌లో 11శాతం, ముంబై, బెంగళూరులో 9శాతం చొప్పున పెరుగుదల నమోదు కాగా, చెన్నై 9శాతం, కోల్‌కతా 20శాతం నగరాల్లో గృహ విక్రయాల్లో క్షీణత నమోదైనట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది.

# ఇండియా సిమెంట్స్‌లో అల్ట్రాటెక్ వాటా కొనుగోలు



**న్యూఢిల్లీ, జూన్ 27:** భారత్ సిమెంట్ తయారీ పరిశ్రమలో మరో కీలక ఒప్పందం ఖరారైంది. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌లో 23శాతం వాటాలు కొనుగోలు చేయనున్నట్లు అల్ట్రాటెక్ సిమెంట్ గురువారం ప్రకటించింది. ఈ కొనుగోలు చేసేందుకు డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇండియా సిమెంట్స్ టర్నోవర్ రూ.5,1123 కోట్లు. అల్ట్రాటెక్ సిమెంట్‌కు 152.7 మిలియన్ టన్నుల వార్షిక తయారీ సామర్థ్యం ఉంది. 24 ఇంటిగ్రేటెడ్ తయారీ, 33 గ్రైండిగ్, ఒక క్లింకరైజేషన్, 8 బల్క్ ప్యాకేజింగ్ టెర్మినళ్లు ఉన్నాయి. తాజా పరిణామం నేపథ్యంలో ఇండియా సిమెంట్స్ షేరు విలువ ఎన్ఎస్ఇలో గురువారం ఓ దశలో 14శాతం పెరిగి రూ.298.80 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. అల్ట్రాటెక్ సిమెంట్ షేరు 6.51శాతం పెరిగి రూ.11,875.95 వద్ద యేడాది గరిష్టానికి చేరింది.

# జియో 5జితో పోటీకి ఎయిర్‌టెల్ రెడీ..

**ముంబై, జూన్ 27:** దేశంలోని టెలికం రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా కంపెనీలు తమ 5జి సేవలను విస్తరించే పనిలో ఉన్నాయి. ఈ క్రమంలో తమ అవసరాలకు అనుగుణంగా స్పెక్ట్రమ్ కొనుగోళ్లను చేపట్టాయి. ఈ క్రమంలో టెలికం సంస్థలు మొబైల్‌సేవల కోసం ఉపయోగించే స్పెక్ట్రమ్ వేలం జరిగింది. ఇందులో పాల్గొన్న కంపెనీలు దాదాపు రూ.11వేల కోట్లు విలువైన బిడ్డింగ్స్ చేశాయి. తాజా వేలంలో ప్రభుత్వం 800 ఎంహెచ్‌జెడ్, 900ఎంహెచ్‌జెడ్, 1800ఎంహెచ్‌జెడ్, 2100ఎంహెచ్‌జెడ్, 2300ఎంహెచ్‌జెడ్, 2500ఎంహెచ్‌జెడ్, 3300 ఎంహెచ్‌జెడ్, 26 జిహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్ బ్యాండ్‌లను రూ.96,238 కోట్ల బేస్ ధరతో బిడ్డింగ్ కోసం ఉంచింది. ఈక్రమంలో మొత్తం స్పెక్ట్రమ్ బిడ్డింగ్ రూ.11,340 కోట్లకు ముగిసింది. బిడ్డింగ్ తొలిరోజైన జూన్ 25న స్పెక్ట్రమ్ వేలం స్పందన కూడా తక్కువగానే కనిపించింది. మొత్తం ఐదు రౌండ్లలో జరిగిన వేలంలో రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు పాల్గొన్నాయి. దేశీయ కంపెనీలు హైస్పీడ్ 5జ5 సేవలను అందించేందుకు అవసరమైన స్పెక్ట్రమ్‌ను కొనుగోలుకు ఇందులో ప్రయత్నించాయి. ఈ క్రమంలో స్పెక్ట్రమ్ వేలం కోసం రిలయన్స్ జియో అత్యధికంగా రూ.3వేల కోట్లు, భారతీఎయిర్‌టెల్ రూ.1,050 కోట్లు, వొడాఫోన్ ఐడియా రూ.300 కోట్లను ముందస్తుగా సమీకరించాయి. ఈ వేలంలో భారతీఎయిర్‌టెల్ అతిపెద్ద బిడ్డర్‌గా నిలిచింది. భారతీఎయిర్‌టెల్ స్పెక్ట్రమ్ 6 సర్కిల్‌లలో, వొడాఫోన్ ఐడియా స్పెక్ట్రమ్ 2 సర్కిల్‌లలో స్పెక్ట్రమ్ కొనుగోళ్లు చేపట్టాయి. 2010లో స్పెక్ట్రమ్ విక్రయ ప్రక్రియ ఆన్‌లైన్‌లోకి వచ్చిన తర్వాత ఇది 10వ సారి జరిగిన వేలం. చివరి సారిగా వేలం 2022లో 7 రోజుల పాటు కొనసాగింది. ఆ సమయంలో రికార్డు స్థాయిలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన 5జి టెలికం స్పెక్ట్రమ్ కొనుగోళ్లను టెలికం సంస్థలు జరిపాయి. చివరి సారిగా 2022లో జరిగిన వేలంలో 5జి టెలికం స్పెక్ట్రమ్ విలువ రూ.88,078 కోట్లకు ముఖేష్ అంబానీ బిడ్డింగ్ చేయడంతో రికార్డు స్థాయిలో 1.5 లక్షల కోట్లకుపైగా అమ్మకాలు జరిగాయి. ఆ సమయంలో సునీల్ మిట్టల్‌కు చెందిన భారతీఎయిర్‌టెల్ రూ.43,084 కోట్లకు బిడ్ వేయగా, వొడాఫోన్ ఐడియా రూ.18,799 కోట్లకు స్పెక్ట్రమ్‌ను కొనుగోలుచేసింది. దేశంలో ఇంటర్నెట్ సేవలకు డిమాండ్ పెరుగుతున్నవేళ దీనికి అనుగుణంగా కంపెనీలుతమ స్పెక్ట్రమ్‌కొనుగోళ్లుచేపడుతున్నాయి.

# ఐపిఒకు 'ఎల్‌జి' సన్నాహాలు!

**ముంబై, జూన్ 27:** దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ ఎల్‌జి తమ భారత అనుబంధ సంస్థను పబ్లిక్ ఇష్యూ ద్వారా తెచ్చే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు సన్నాహాలు ప్రారంభించినట్లు ఆ దేశ ప్రముఖ వాణిజ్య పత్రిక ఇన్వెస్ట్ చొసున్ ఇటీవల వెల్లడించింది. భారత్‌లో గృహోపకరణాల విభాగంలో బలమైన అమ్మకాలు నమోదవుతున్న నేపథ్యంలో దాన్ని నిధుల సమీకరణకు ఉపయోగించుకోవాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఐపిఒ నిమిత్తం ఇప్పటికే ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్స్ సహా స్థానిక నియంత్రణ సంస్థలను కంపెనీ వర్గాలు సంప్రదించినట్లు పేర్కొంటూ ఇన్వెస్ట్ చొసున్ తన కథనంలో వెల్లడించింది. జెపి మోర్గాన్, మోర్గాన్ స్టాన్లీ ఈ ఐపిఒ నిర్వహణలో భాగమయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సియోల్ కేంద్రంగా పనిచేస్తున్న ఎల్‌జి, దక్షిణ కొరియాకు చెందిన అతిపెద్ద బహుళ జాతి సంస్థల్లో ఒకటి. టివిలు, కంప్యూటర్లు, ఏసీలు సహా గృహోపకరణాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌లో తనదైన ముద్ర వేసింది. త్వరలో భారత్‌లో ఐపిఒకి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ప్రతినిధిని నియమించనున్నట్లు తెలిసింది.




ఎల్‌జిఇఐఎల్ ఐపిఒ కోసం ఎల్‌జి 2000 సంవత్సరంలోనే ప్రయత్నాలు చేసింది. కానీ అప్పటి మార్కెట్ పరిస్థితులు అనుకూలించక పోవడంతో వెనక్కి తగ్గింది. ఫ్యాక్టరీల స్థాపన, డీలర్‌షిప్‌ల ఏర్పాటుపై దృష్టిసారించింది. ఇప్పుడు చేసే ప్రయత్నాలు గనక కార్యరూపం దాల్చితే ఐపిఒ ద్వారా ఎల్‌జిఇఐఎల్ రూ.4,200 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# వాణిజ్యం

## విన్నీ ఇమ్మిగ్రేషన్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, జూన్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లో విన్నీ ఇమ్మిగ్రేషన్ అండ్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ కంపెనీ గురువారం ఎంట్రీ ఇచ్చింది. ఈ క్రమంలో ఎన్ఎస్ఇ బిఎస్ఇలో ఒక్కో షేరు ధర రూ.240 వద్ద అడుగుపెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును రూ.140కి విక్రయించింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు మార్కెట్లోకి ఇష్యూ ధర కంటే 71.4శాతం ప్రీమియం ధరకు బంపర్ జాబితాను నమోదు చేశాయి. లిస్టింగ్ తర్వాత ఇంట్రాడేలో షేర్ ధర గరిష్టంగా రూ.250 స్థాయికి చేరుకుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం జూన్ 20న ప్రారంభమైన ఐపిఒ జూన్ 24న ముగిసింది. ఈ క్రమంలో ఒక్కో షేరు ధరను రూ.140 వద్ద విక్రయించిన విషయం విదితమే. పెట్టుబడిదారులు పాల్గొనేందుకు లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించగా, ఐపిఒలో పాల్గొనేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1.40 లక్షలు పెట్టుబడిగా పెట్టాల్సి




వచ్చింది. అలాగే కంపెనీ తాజా ఐపిఒ ద్వారా ఏకంగా రూ.9.13 కోట్లను విజయవంతంగా సమీకరించింది. దీని కోసం 6.52 లక్షల తాజా ఈక్విటీ షేర్లను మార్కెట్లో విక్రయించింది. కంపెనీ వ్యాపారాన్ని పరిశీలిస్తే, వీసా గైడెన్స్, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలో సహాయం డాక్యుమెంటేషన్ సేవలను అందిస్తోంది. ఈ క్రమంలో భాషా నైపుణ్య పరీక్ష కోసం శిక్షణ సైతం అందిస్తుంది. కంపెనీకి ప్రస్తుతం దేశంలో 12 వ్యూహాత్మక కార్యాలయాల నెట్‌వర్క్ కలిగి ఉంది. ఐపిఒ ద్వారా సమీకరించిన మొత్తాన్ని కంపెనీ దేశంలో కొత్త కార్యాలయాల ఏర్పాటు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, రుణాల చెల్లింపులు, బ్రాండింగ్ అండ్ అడ్వర్టైజింగ్, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలతో పాటు పబ్లిక్ ఇష్యూ ఖర్చుల కోసం వినియోగించాలని నిర్ణయించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.